RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal





సంపుటి : 11 | సంచిక : 282 | గుంటూరు | మంగళవారం, ఏప్రిల్ 08, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12

## ఏపీకి కేంద్రం భారీ శుభవార్త..




ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రాజధాని అమరావతి నిర్మాణానికి సహకారం అందిస్తామని బడ్జెట్‌లో చెప్పిన కేంద్రం.. ఆ మేరకు నిధులు విడుదల చేసింది. అమరావతి నిర్మాణానికి రూ.4,285 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ నిధుల నుంచి 25 శాతం నిధులను.. వీటికి అదనంగా తన వాటా కింద 750 కోట్ల రూపాయలను కలిపి కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.4,285 విడుదల చేసింది. అమరావతిలో టెండర్ల ప్రక్రియను దాదాపుగా పూర్తి చేసిన ప్రభుత్వం త్వరలోనే పనులను మొదలుపెట్టనుంది. ఈ నేపథ్యంలో ముందస్తుగా నిధులు ఇవ్వాలంటూ సీఆర్డీఏ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. సీఆర్డీఏ వినతి మేరకు కేంద్ర ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసింది. మరోవైపు అమరావతి నిర్మాణ పనులను రీలాంఛ్ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. 2014లోనూ అమరావతి నిర్మాణానికి ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వాలు మారటంతో అమరావతి నిర్మాణానికి ఆటంకం ఏర్పడింది. ఇప్పుడు మరోసారి ఎన్డీఏ కూటమి సర్కారు అధికారంలోకి రావటంతో అమరావతి నిర్మాణ పనులు జోరందుకోనున్నాయి. ఈ నేపథ్యంలోనే అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవాన్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా చేయనున్నారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ మూడో వారంలో మోదీ ఏపీ పర్యటనకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఇంకా ఖరారు కానప్పటికీ.. అమరావతిలో ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం వెనుక ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొత్తం 250 ఎకరాల్లో ప్రధాని మోదీ కార్యక్రమం నిర్వహించడానికి పనులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సామాన్య ప్రజలతో పాటు వీవీఐపీలు, వీఐపీలు వచ్చి పోయేందుకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 8 మార్గాలను గుర్తించి, వాటికి ఇంఛార్జిలను కూడా నియమించారు. అయితే ప్రధాని ఏపీ పర్యటన నేపథ్యంలో కేంద్రం నుంచి నిధులు విడుదల కావటం విశేషం.

## ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి



అమరావతి ఏప్రిల్ 7 : అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు చేయబోతున్నామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆరోగ్యంపై ఏటా 19 వేల 200 కోట్లు కేటాయిస్తున్నా..ఆశించిన ఫలితాలు మాత్రం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతిలో జరిగిన వైద్యారోగ్య శాఖ సమీక్ష సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య భవిష్యత్తును మార్చేందుకు, ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి నిర్మించాలని నిర్ణయించింది. ప్రతి నియోజకవర్గంలో నిర్మాణం కోసం కార్యాచరణ ప్రణాళికను వేగవంతం చేయాలని చంద్రబాబు నాయుడు కోరారు.

## వివాదంలో ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి.

కర్నూలు జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే వివాదంలో చిక్కుకున్నారు. కర్నూలు జిల్లా ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి తీరు వివాదాస్పమైంది. ఆదివారం (ఏప్రిల్ 6) దేశవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. వేడుకల్లో భాగంగా రామాలయాల్లో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిపించారు. వేదమంత్రోచ్ఛారణల నడుమ రాములోరి కళ్యాణం వాడ వాడలా వేడుకగా జరిగింది. ఈ క్రమంలోనే ఆలూరు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే విరూపాక్షి సొంతూరు చిప్పగిరిలో శనివారం రాములోరి కళ్యాణం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరూపాక్షి వ్యవహరించిన తీరు వివాదాస్పదమవుతోంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా.. నెటిజనం ఎమ్మెల్యే తీరును తప్పుబడుతున్నారు. సాధారణంగా సీతారాముల కళ్యాణంలో భాగంగా అర్చకులు శ్రీరాములవారి తరుపున సీతమ్మ మెడలో మంగళసూత్రాన్ని ఉంచుతారు. భక్తజనం అందరికీ మంగళసూత్రాన్ని చూపించిన తర్వాత.. శ్రీరాముడికి అభిముఖంగా మంగళసూత్రాన్ని చూపించి, ఆ రాములోరి తరుపున సీతమ్మ మెడలో మంగళసూత్రాన్ని ఉంచడం పరిపాటి. అయితే ఆలూరు ఎమ్మెల్యే మాత్రం తానే స్వయంగా సీతాదేవి మెడలో మంగళసూత్రాన్ని వేయడం వివాదాస్పదమవుతోంది. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ కావటంతో నెటిజనం, భక్తులు మండిపడుతున్నారు. చుట్టుపక్కల వారైనా ఈ విషయాన్ని ఎమ్మెల్యేకు చెప్పి ఉండాల్సిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఘటనపై ఎమ్మెల్యే విరూపాక్షి స్పందించాల్సి ఉంది.

## దేశంలోనే నెం.1 నియోజకవర్గంగా మంగళగిరిని మారుస్తా



అమరావతి ఏప్రిల్ 7 : పేదలకు ఎపి మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ జరిగింది. మంగళగిరిలో 'మన ఇల్లు- మన లోకేష్' కార్యక్రమంలో పాల్గొన్నారు. మూడో రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మంగళగిరి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధమని అన్నారు. దేశంలోనే నెం.1 నియోజకవర్గంగా మంగళగిరిని మారుస్తానని చెప్పారు. స్వర్ణకారుల కోసం త్వరలో జేమ్స్ అండ్ జ్యువెలరీ పార్క్ దశ మార్చనుందని వెల్లడించారు. సులభంగా అయ్యే పట్టాలు ఈ ఏడాది ఇచ్చేస్తామని తెలియజేశారు. రైల్వే ఎండోమెంట్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలకు రెండేళ్లు పడుతుందని, అవినీతి లేకుండా వెయ్యి కోట్ల ఆస్తిని ప్రజలకు అందజేస్తామని నారా లోకేష్ పేర్కొన్నారు.

## గ్లోబల్ మెడికల్ కేంద్రంగా అమరావతి

అమరావతి ఏప్రిల్ 7 : ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా..ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతిని గ్లోబల్ మెడికల్ కేంద్రంగా మార్చాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎస్సీడి సర్వే 2.0 జరిగిందని, ఇప్పుడు 3.0 జరుగుతోందని చెప్పారు. 8 లక్షల మంది బిపి, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదని, షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తుందని అన్నారు. ఆహారపు అలవాట్ల వల్లే షుగర్ ఎక్కువగా వస్తుందని, మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ.. ఆడవాళ్లకు ఎక్కువని తెలియజేశారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటున్నారని అన్నారు.ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ ఉందని, వెనుకబడిన జిల్లాల్లో డయాబెటిక్ తక్కువగా ఉందని వెల్లడించారు. ఆడవాళ్లలో గుండె సంబంధిత వ్యాధులు తక్కువని, లివర్ వ్యాధులు పురుషుల్లో ఎక్కువ.. అందుకు కారణం లిక్కర్ అని తెలిపారు. ఎపిలో మన్యం జిల్లాలో వ్యాధులు తక్కువగా ఉన్నాయని.. మంచి వాతావరణం, సాంప్రదాయ ఆహారం అందుకు కారణమని చెప్పారు. వైద్యారోగ్య శాఖలో పలు ప్రయోగాలు చేస్తున్నామని, 19, 264 కోట్లు వైద్యారోగ్యశాఖలో ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని, అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు

## వారణాసిలో దారుణం..

లక్నోఏప్రిల్ 7 : ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఈ దారుణం జరిగింది. ఒక విద్యార్థిని ఆమె ఫ్రెండ్ హుక్కా బార్‌కు తీసుకెళ్లాడు. అక్కడ కొంత మంది వ్యక్తులు ఆమెకు మత్తు మందు కలిపిన డ్రింక్ ఇచ్చారు. ఆ తర్వాత పలు హోటల్స్‌కు తీసుకెళ్లి వారం రోజుల పాటు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో 23 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. 12వ తరగతి చదువుతున్న విద్యార్థిని స్పోర్ట్స్‌లో పాల్గొనేందుకు ప్రాక్టీస్ చేస్తున్నది. రన్నింగ్ కోసం రోజూ కాలేజీలోని గ్రౌండ్‌కు వెళ్తున్నది.కాగా, మార్చి 29న రన్నింగ్ ప్రాక్టీస్ కోసం వెళ్లిన ఆ యువతిని స్నేహితుడు కలిశాడు. పిషాచ్‌మోచన్ ప్రాంతంలోని హుక్కా బార్‌కు ఆమెను తీసుకెళ్లాడు. అక్కడ మరి కొందరు వీరిని కలిశారు. ఈ సందర్భంగా కూల్ డ్రింక్‌లో మత్తు మందు కలిపి ఆమెతో తాగించారు. సిగ్రా ప్రాంతంలోని పలు హోటళ్లకు తీసుకెళ్లి వారం రోజులపాటు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.మరోవైపు తమ కుమార్తె కనిపించడం లేదని విద్యార్థిని కుటుంబ సభ్యులు ఏప్రిల్ 4న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెను అదే రోజున పోలీసులు గుర్తించి కుటుంబానికి అప్పగించారు. అయితే ఏప్రిల్ 6న లాల్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఆ యువతి ఫిర్యాదు చేసింది. మార్చి 29 నుంచి ఏప్రిల్ 4 వరకు 23 మంది తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపించింది. నిందితుల్లో కొందరు మాజీ క్లాస్‌మేట్స్, ఇన్‌స్టాగ్రామ్ ఫ్రెండ్స్ అని పేర్కొంది.కాగా, యువతి ఫిర్యాదుపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు డీసీపీ తెలిపారు. 23 మంది నిందితుల్లో 11 మందిని గుర్తించినట్లు చెప్పారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఆ విద్యార్థిని మైనర్ బాలిక కాదని స్పష్టం చేశారు.



## అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.4,285 కోట్లను విడుదల చేసిన కేంద్రం

అమరావతి ఏప్రిల్ 7 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని రాజధానిగా ప్రకటించి.. అక్కడి అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో 25 శాతం అడ్వాన్స్ ఇవ్వాలని.. సిఆర్డిఎ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.4,285 కోట్లను విడుదల చేసింది. ప్రపంచ బ్యాంకు, ఎడిబి నిధుల నుంచి 25 శాతం కేటాయించింది. కేంద్రం ఇచ్చే వాటా రూ.750 కోట్లతో కలిపి ఈ మొత్తాన్ని విడుదల చేసింది.

## ఈ జిల్లాలకు బిగ్ అలర్ట్..




బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో ఏపీలో వర్షాలు కురవనున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. అల్పపీడనం ప్రభావంతో వచ్చే మూడు గంటల్లో ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలలో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు వర్షం పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సోమవారం సాయంత్రం తెలిపారు. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెట్ల కింద నిలబడరాదని ముందు జాగ్రత్తలు చెప్పారు.మరోవైపు ఆగ్నేయ బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాలలో ఉపరితల ఆవర్తన ప్రభావంతో దక్షిణ బంగాళాఖాతం మధ్య ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడింది. ఇది మంగళవారం నాటికి వాయువ్య దిశగా నైరుతి బంగాళాఖాతం వైపు, ఆ తరువాత 48 గంటల్లో ఉత్తరదిశగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం వైపుగా కదిలే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు అల్పపీడనం ప్రభావంతో ఏపీలో వచ్చే 3 రోజులు వానలు పడనున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. అలాగే ఉత్తర కోస్తా, యానాంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే నాలుగు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని.. ఆ తర్వాత స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇక దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలలోనూ గరిష్ఠంగా 2 నుంచి 4 డిగ్రీలు పెరిగి, ఆ తర్వాత స్వల్పంగా తగ్గే అవకాశముంది.మరోవైపు రాష్ట్రంలో మరో నాలుగు రోజులు ఇలాంటి భిన్నమైన వాతావరణ పరిస్థితులు కొనసాగుతాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కొన్నిచోట్ల వర్షాలు, కొన్నిచోట్ల ఎండలతో విభిన్నమైన వాతావరణం ఉంటుందని వెల్లడించింది. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరగనున్న నేపథ్యంలో.. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, బాలింతలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మధ్యాహ్న సమయంలో అవసరమైతేనే బయటకు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు.

## మూడేండ్లుగా అత్యధిక స్థూల మూల ఆదాయాన్ని నమోదు చేసిన దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్య రైల్వే 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్థూల మూలాధార ఆదాయం రూ. 20,452 కోట్లు నమోదుచేసింది. ఇది జోన్ ప్రారంభమైనప్పటి నుండి అత్యధికం. దక్షిణ మధ్య రైల్వే గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో స్థిరంగా విశేషమైన పనితీరును కనబరుస్తూ సరుకు రవాణా మరియు ప్రయాణీకుల విభాగాలలో అద్భుతమైన పనితీరుతో రూ. 20,452 కోట్ల అత్యధిక స్థూల మూలాధార ఆదాయాన్ని సాధించడం ద్వారా ఆదాయం పరంగా అత్యుత్తమ గణాంకాలను నమోదు చేసింది. ఇది 2023-24లో రూ. 20,335 కోట్ల సాధించిన మునుపటి అత్యుత్తమ రికార్డు కంటే రూ. 117 కోట్లు ఎక్కువ. 2022-23 ఆర్థిక సంవత్సరంలో స్థూల మూలాధార ఆదాయం 18,973 కోట్లు నమోదయ్యాయి. ఈ విజయానికి ప్రధాన కారణాలలో ఒకటి జోన్ సరుకు రవాణా విభాగం పట్ల ఇచ్చిన ప్రధాన ప్రాధాన్యత. సరుకు రవాణా సేవల మెరుగుదలను నొక్కిచెబుతూ, వినియోగదారుల -కేంద్రీకృత కార్యక్రమాలా ద్వారా వైవిధ్యమైన సరుకు రవాణా మరియు ఇప్పటికే ఉన్న సరకు రవాణను మెరుగుపరచడంపై తన ప్రయత్నాలను ముమ్మరం చేయడం జరిగింది. ఇందులో సరుకు రవాణా మౌలిక సదుపాయాల అభివృద్ధి, వ్యాగన్ల లభ్యతను నిర్ధారించడం, సరుకు రవాణా రైళ్ల మార్గం మరియు కదలికను పర్యవేక్షించడం, గూడ్స్ షెడ్‌లలో పని వాతావరణాన్ని మెరుగుపరచడం మొదలైనవి ఉన్నాయి. ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టిన విధాన చొరవల తత్ఫలితంగా దక్షిణ మధ్య రైల్వే మునుపెన్నడూలేనివిధంగా అత్యుత్తమ సరుకు రవాణా లోడింగ్ 144.10 మిలియన్ టన్నులను మరియు అత్యధికంగా రూ. 13,825 కోట్ల సరుకు రవాణా ఆదాయాన్ని సాధించడానికి దారితీశాయి. ఇది జోన్‌కు చారిత్రక మైలురాయిని సూచిస్తుంది. ఇది 2023-24 సంవత్సరంలో నమోదైన 141.120 మిలియన్ టన్నులు మరియు రూ. 13,620 కోట్ల మునుపటి ఉత్తమ గణాంకాల కంటే 2% ఎక్కువ.రికార్డు స్థాయిలో ఆదాయాన్ని ఆర్జించడానికి దోహదపడే మరో ముఖ్యమైన అంశం ప్రయాణీకుల విభాగానికి ఇచ్చిన పెద్ద ప్రోత్సాహం. జోన్ వివిధ దిశలలో డిమాండ్‌ను నిరంతరం పర్యవేక్షించే వ్యూహాన్ని అవలంబించింది, తద్వారా సరి కొత్త రైళ్లను ప్రవేశపెట్టడం, ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడం , డిమాండ్ ఉన్న రైళ్లలో అదనపు కోచ్‌ల జోడింపుతో రైళ్లను పెంచడం వంటి చర్యలను తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, అధిక ప్రయాణీకుల డిమాండ్‌ను తీర్చడానికి సుమారు 3,500 ప్రత్యేక రైళ్లు నడపబడ్డాయి, 10,000 కంటే ఎక్కువ అదనపు కోచ్‌లు వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు జోడించబడ్డాయి. ఈ చొరవల వల్ల జోన్ రూ. 5,710 కోట్ల ప్రయాణీకుల ఆదాయాన్ని సాధించింది. ప్రయాణీకుల రవాణ విషయానికొస్తే 2023-24 సంవత్సరంలో 262.5 మిలియన్లతో పోలిస్తే 2024-25 సంవత్సరంలో జోన్ 263.2 మిలియన్ల ప్రయాణీకులు దక్షిణ మధ్య రైల్వే నుంచి ప్రయాణించారు. దక్షిణ మధ్య రైల్వే 2024-25 సంవత్సరంలో ఇతర కోచింగ్ విభాగాలలోకూడా మునుపెన్నడూలేని రూ.513.6 కోట్ల అత్యధిక ఆదాయాన్నిసాధించగలిగింది.

ఇందులో రైల్వే పార్శిల్ ద్వారా ఆదాయం , టిక్కెట్ చెకింగ్ వలన వచ్చిన రాబడి మొదలైనవి ఉన్నాయి. పార్కింగ్, క్యాటరింగ్, ప్రకటనలు వంటి వివిధ రకాల ఆదాయాలలో కూడా జోన్ రూ.402.7 కోట్లు నమోదు చేసింది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ ఈ అద్భుతమైన విజయానికి అధికారులు మరియు సిబ్బంది చేసిన కృషిని ప్రశంసించారు. ఆయన చాలా సంతృప్తిని వ్యక్తం చేస్తూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే బృందం ఇప్పటివరకు అత్యుత్తమ ఆదాయాన్ని సాధించడం చాలా సంతోషకరమైన క్షణం అని మరియు ఇది మనందరి పై మరింత బాధ్యతను పెంచుతుందని మరియు రాబోయే రోజుల్లో కూడా అదే విధంగా ఫలితాలను అందించడానికి జోన్ కట్టుబడి ఉందని అన్నారు.

# సంపాదకీయం

## ప్రజా సమస్యలను వెలికి తీసిన చైతన్యయాత్ర

విశాలమైన సముద్రతీర ప్రాంతం, అపారమైన ప్రకృతి వనరులు, పరిశ్రమలకు, వాణిజ్యానికి అన్నింటా అనువుగా ఉండే ప్రాంతం కాకినాడ జిల్లా. కాని ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చలేని స్థితిలో ప్రభుత్వాల పాలన సాగుతోంది. మార్చి 7 నుంచి రెండు రోజుల పాటు సిపిఎం నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో ప్రజలు ఏకరువు పెట్టిన సమస్యలే దీనికి నిదర్శనం. రాష్ట్రంలో మొట్టమొదటిగా సిపిఎం ప్రజాచైతన్య యాత్ర కాకినాడ జిల్లా నుంచి ప్రారంభమైంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో పాటుగా రాష్ట్ర కేంద్రం నుంచి ఎం.హరిబాబు, కాకినాడ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్ సహా 20 మంది, జిల్లా కమిటీ సభ్యులు, కార్మికులు సైకిల్ యాత్రలో భాగంగా ఊరూరా తిరిగి సమస్యలను పరిశీలించారు. సుందరయ్య భవన్ నుంచి మొదలైన యాత్ర జగన్నాథపురం వంతెన మీదుగా తూరంగి డ్రైవర్స్ కాలనీకి చేరుకుంది. కాలనీవాసులు మంచినీటి సమస్యపై పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. తమకు సరఫరా అయ్యే మంచినీటి ట్యాంక్ క్లీనింగ్, నీటి సరఫరా అధ్వాన్నంగా ఉందని తెలిపారు. నెలకు రూ.1000 నుంచి రూ.1,200 మంచి నీటికే ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలిచ్చినా సమస్య పరిష్కారం కావడం లేదని తెలిపారు. పగడాల పేట వద్ద మత్స్యకారులు యాత్ర బృందానికి తమ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. సముద్రంలో చమురు కార్యకలాపాల నేపథ్యంలో వేట తగ్గిపోయిందని, కుటుంబ పోషణకు సరిపడ ఆదాయం రావట్లేదన్నారు. ఇతర మండలాల్లో మత్స్యకార కుటుంబాలకు ఇస్తున్న రీతిలో ఏడాదికి రూ.70 వేల నష్టపరిహారం ఇవ్వాలని, సర్వే చేసి మత్స్యకార కుటుంబాలను గుర్తించాలని కోరారు. కరప మండలం పగడాల పేట గ్రామానికి చెందిన మత్స్యకారులు, గ్రామ పెద్దలు, సొసైటీ నాయకులు యాత్ర బృందానికి వినతిపత్రం అందించారు. మార్కెట్లో వ్యాపారం చేసుకునే వారికి ఐస్ బాక్సులు కొనుగోలుకు రుణాలు వచ్చేలా చూడాలని కోరారు. అనంతరం యాత్ర గురజనాపల్లి సెంటర్ మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి గ్రామానికి చేరుకుంది. ఇళ్ల స్థలాల సమస్యపై గ్రామస్తులు వినతిపత్రం అందించారు. తమకు ఉపాధి దొరకడం లేదని ఉపాధి పనులు పెంచాలని మహిళా కూలీలు కోరారు. అనంతరం చొల్లంగి పేటలోని నర్సరీలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు తమకు పనులు సరిపోవడం లేదని, వ్యవసాయ పనులు కూడా లేవని తెలిపారు. కూలి పెంచాలని కోరారు. యుపిఎ ప్రభుత్వంలో సిపిఎం భాగస్వామిగా ఉన్న కాలంలో ఉపాధి హామీ చట్టం తేవడానికి చేసిన కృషిని ఈ సందర్భంగా వివిఎస్ఆర్ వివరించారు. ఈ చట్టంపై జరుగుతున్న దాడిని తిప్పి కొట్టి, చట్టాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం చొల్లంగి పేటలోని కొబ్బరిచెట్టు పేట కాలనీని సందర్శించారు. అక్కడ కాలనీవాసులు డ్రైయిన్లు లేక ఇళ్ల దగ్గర నిలిచిపోయిన మురుగు నీటిని చూపించారు. మురుగుతో వ్యాధులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర అమలు ఇక్కడ కనిపించట్లేదన్నారు. తమకు మూడు నెలలుగా కరెంటు బిల్లులు అధికంగా వస్తున్నాయని, వాడుకున్న కరెంటు యూనిట్ల కంటే 5 రకాలు చార్జీలు పేరుతో వేసిన బిల్లే ఎక్కువగా ఉందని జి.వేమవరం మహిళలు వాపోయారు. వంద యూనిట్లు వాడుకుంటే రూ.3,500 బిల్లు వచ్చిందని తెలిపారు. కొత్తూరు ఎస్‌సి కాలనీలో పెద్దలతో, కొత్తూరు మహాలక్ష్మి గుడి ఆవరణలో మత్స్యకార పెద్దలతో బృందం సమావేశమైంది. 2024 వేట నిషేధ పరిహారం నేటికీ రాలేదని మత్స్యకారులు తెలిపారు. బోట్లకు రిజిస్ట్రేషన్ చేయించకపోవడంతో వేటకు వెళ్లే చాలా మంది పేర్లు పరిహారం కాలేదని తెలిపారు. సొసైటీలకు ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందించాలని వారు వినతిపత్రం అందించారు. పటవల గ్రామంలో కౌలు రైతులు వినతి పత్రం ఇచ్చారు. కౌలు రైతులకు పంట పెట్టుబడి సాయం ఇవ్వడం లేదని, కులం పేరున ఒసిలకు భరోసా ఇవ్వడం లేదని తెలిపారు. పాత కోరంగి వెళ్లడానికి నిర్మించిన రోప్ వే స్థానంలో పర్మినెంట్ బ్రిడ్జి నిర్మించాలని, ఆక్వా పరిశ్రమల కాలుష్య కారకాలు కోరింగ నదిలో కలిసి పాత కోరంగి పంట కాలువలోకి వచ్చి తమ పంట పొలాల్లో దిగుబడి తగ్గిపోతుందని, దీన్ని నివారించాలని గ్రామస్తులు కోరారు. ప్రతాప్ నగర్ కాలనీలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఉపాధి లేక గ్రామంలో నిరుద్యోగులు పెరిగిపోతున్నారన్నారు. తాళ్లరేవు పంచాయతీ మాధవ రాముడు పేట శ్రీరామ నగర్‌లో మురుగునీటి పరిస్థితిని ప్రజలు బృందానికి చూపించారు. రెడ్డివారి పేట ప్రజలు బృందంతో మాట్లాడుతూ జల్ జీవన్ పథకం ద్వారా ఇంటింటికీ కొళాయిలు వేశారని, కాని వీటి నుంచి నేటికీ నీరు రాలేదని వాపోయారు. నీరు లేక ఎండిపోతున్న చేలను రైతులు బృందానికి చూపించారు. దశాబ్దాలుగా అన్ని కులాల వారు ఇక్కడ సాగు చేసుకుంటున్నారని, నేటికీ భూమిపై హక్కు పత్రాలు ఇవ్వలేదని రైతులు వాపోయారు. సాగునీటి కోసం తాళ్లరేవు ఇరిగేషన్ ఆఫీస్ దగ్గర రైతులు చేస్తున్న ఆందోళనకు ప్రజా చైతన్య యాత్ర బృందం మద్దతు తెలిపింది. సిపిఎం, కౌలు, రైతు సంఘం నాయకులు సాగునీటి కోసం వారం రోజులుగా చేస్తున్న ఆందోళనలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దృష్టికి రైతులు తీసుకొచ్చారు. ఆయన అధికారులకు ఫోన్ చేసి సమస్యను వివరించారు. అనంతరం అధికారులు స్పందించారు. మోటార్లతో నీటిని తోడి చేలకు అందించే చర్యలు చేపట్టారు. నీలపల్లి పంచాయతీ సిద్దార్థ నగర్ శ్మశాన సమస్యను పరిశీలించారు. మండలంలో సాగునీటి సమస్యకు కారణంగా వున్న ఇంజరంలోని ఆర్ అండ్ బి వంతెన నిర్మాణాన్ని పరిశీలించారు. కాలువపై వంతెన నిర్మించడం చేస్తా కారణంగా నీరు రావట్లేదని రైతులు బృందానికి తెలిపారు. తక్షణమే వంతెన నిర్మించాలని కోరారు. అనంతరం జార్జి పేట పంచాయతీ తూర్పు పేటలో కోరంగి కంపెనీ భూముల సమస్యపై ప్రజలు బృందానికి వివరించారు. గాడిమొగ పంచాయతీ రచ్చవారిపేట మత్స్యకార గ్రామంలో సమస్యలను వివరించారు. కోరంగి కాలువలోకి ఆక్వా కంపెనీలు వ్యర్ధాలను వదిలేస్తున్నాయని, దాంతో నీరు కలుషితమై కాలువలో చేపల వేటకు వీలు లేకుండా పోయిందన్నారు. కరప మండలం, కాజులూరు మండలాల్లోనూ ప్రజా చైతన్య యాత్రలు జరిగాయి. కరపలోని నక్క వారి పేటలో విషజ్వరాలు ప్రబలిన ప్రాంతంలో బృందం పర్యటించింది. ఇక్కడ వందకు పైగా దళితుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించాలని ఎంపిడిఒకు వినతిపత్రం అందించారు. కాజులూరు మండలం ఒంటిమిడి గ్రామంలో మత్స్యకారుల కాలనీలో తీవ్ర తాగునీటి సమస్యను బృందం గుర్తించింది. స్థానిక సమస్యలపై సిపిఎం కృషి ప్రారంభమైంది. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది. ప్రజలు కూడా ఇందులో భాగస్వాములైతే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.

# వ్యక్తిత్వానికి మచ్చుతునక భగత్ సింగ్

1929 ఏప్రిల్ 8 తేదీన ప్రజారక్షణ, వ్యాపార వివాదల చట్టాల ఆమోదానికి నిరసనగా భగత్ సింగ్, బతుకేస్వర్ దత్‌తో కలిసి కేంద్రీయ విధాన సభ లోకి బాంబులు విసిరారు. భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28 – 1931 మార్చి 23) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, కరుడుకట్టిన ఉద్యమ కారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమములో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఆయన ఒకడు. ఆ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా నేటికీ కొనియాడబడుతున్నాడు. భగత్ సింగ్ పూర్వపు పంజాబ్‌లో, ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలోని సంధు ఝాట్ కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్ , విద్యావతి దంపతులకు జన్మించాడు. భగత్ అనే పదానికి "భక్తుడు" అని అర్థం. భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు తండ్రి కిషన్ సింగ్, భగత్ సింగ్‌ను చంకకెత్తుకొని, కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికి దిగిన భగత్ సింగ్ ఆ మట్టిలో ఆడుకుంటూనే చిన్న చిన్న గడ్డిపరకలను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి "ఏం చేస్తున్నావ్ నాన్నా" అని ప్రశ్నిస్తే, భగత్ సింగ్ 'తుపాకులు నాటుతున్నా' అని బదులిచ్చాడు. భవిష్యత్తుకు బాల్యం మొలకలు వేసే వయస్సులో తుపాకులను మొలకెత్తించాలని చూడడం ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక. 13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణో ద్యమానికి సింగ్ ప్రభావితుడ య్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురుతిరిగిన భగత్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు, బ్రిటీష దిగుమతి దుస్తులను తగులబెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు. లాలా లజపత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928 లో భారత్‌లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది. భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగిం పుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనం గా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమి స్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెం డెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీ తో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చని పోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొర పాటుగా స్కాట్ అనుకుని, జైగో పాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. దాంతో పోలీసుల కంటపడకుండా ఉండటానికి భగత్ లాహోర్ పారిపోయాడు. గుర్తు పట్టకుండా ఉండటానికి గడ్డాన్ని గీసుకోవడం, వెంట్రుకలు కత్తిరించుకోవడం ద్వారా సిక్కు మత విశ్వాసాల ఉల్లంఘనకు సింగ్ పాల్పడ్డాడు. భగత్ సింగ్ వంటి విప్లవకారులను అణచివేయడం కోసం భారత రక్షణ చట్టమును తీసుకు రావడం ద్వారా పోలీసులకు బ్రిటీష్ ప్రభుత్వం మరింత అధికారం కల్పించింది. ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అది ఆమోదితం కానున్న కేంద్ర శాసనసభపై బాంబు పేలుడుకు హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘం వ్యూహరచన చేసింది. బాంబు పేలుడుకు భగత్ సింగ్ ప్రయత్నించకుండా మరో ప్రముఖ విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అడ్డుకున్నాడు. అయితే సింగ్ ఆశయాలను అంగీకరించే విధంగా మిగిలిన పార్టీ సభ్యులు ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చారు. శాసనసభ వసారాపై భగత్ సింగ్‌తో పాటు మరో విప్లవకారుడు 8 ఏప్రిల్ 1929న సింగ్, దత్‌లు బాంబు విసిరి, "ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తు పలు కరపత్రాలను వెదజల్లారు. కేంద్ర అసెంబ్లీ ఆవరణలో కరపత్రం విసిరివేత, బాంబు దాడి వల్ల ఏ ఒక్కరూ మరణించడం గానీ గాయపడటం గానీ జరగలేదు. తమ వ్యూహంలో భాగంగా ఉద్దేశ్యపూర్వకంగానే జాగ్రత్తలతో దాడి చేసినట్లు సింగ్, దత్ అంగీకరించారు. బాంబు గాయపరిచేటంత శక్తివంతమైంది కాదని బ్రిటీష్ ఫోరెన్సిక్స్ విచారణాధికారులు కూడా తేల్చిచెప్పారు. వాస్తవానికి బాంబు జనాలకు దూర బాంబు దాడి తర్వాత సింగ్, దత్ ఇద్దరూ లొంగిపోయారు. సింగ్ అరెస్టు అనంతరం శాసనసభ పేలుడుపై విచారణ నేపథ్యంలో జే. పీ. సాండర్స్ హత్య వెనుక ఆయన హస్తంపై బ్రిటీష్ ప్రభుత్వం ఆరా తీసింది. హత్యకు సంబంధించి భగత్ సింగ్, రాజ్‌గురు , సుఖ్‌దేవ్‌లపై అభియోగాలు మోపారు. భారత స్వాతంత్ర్యానికి తన గళాన్ని వినిపించుకునేందుకు న్యాయస్థానాన్నే ఒక ప్రచార వేదికగా మలుచుకోవాలని భగత్ సింగ్ నిర్ణయించుకున్నాడు. హత్యా నేరాన్ని అంగీకరించిన ఆయన విచారణ సమయంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రకటనలు చేశాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చి నందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. Warrant of Execution On Sentence Of Death అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి.

# వ్యాధులకు మూలం పోషకాహార లోపం

ఈరోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. దీనికి సంబందించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహార దినోత్సవం జరుపు కుంటారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ( W H O ) , ఇతర సంబంధిత సంస్థల ప్రాయోజకత్వంలో జరుపుకునే ప్రపంచ ఆరోగ్య అవగాహన దినం. 1948లో, WHO మొదటి ప్రపంచ ఆరోగ్య సభను నిర్వహించింది. 1950 నుండి ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను జరుపుకోవాలని అసెంబ్లీ నిర్ణయించింది. W H O స్థాపనకు గుర్తుగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్యానికి ప్రధాన ప్రాముఖ్యత ఉన్న అంశంపై ప్రపంచవ్యాప్త దృష్టిని ఆకర్షించేటట్లు ఈ సంస్థ చూస్తుంది. ప్రతి ఏటా 150 కంటే ఎక్కువ దేశాలలో ఆహార దినం పాటిస్తున్నారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా... కడుపు నింపు కోవడానికే. కోటి విద్యలు కూటి కోరకే... అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకుంటే... ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగు తామనో, లావు అయి పోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్తలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురు కుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఈ రోజు ప్రపంచ ఆహార దినోత్సవం. ఈ సందర్భంగా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఈ ఆహార దినోత్సవం సందర్భంగా ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదం పప్పు, వాల్ నట్స్ వంటిని ప్రతి రోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న పంటలు 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే.. అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గుచూపడం... ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటు లోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, లక్షల, కోట్ల పంచ వర్ష ప్రణాళికలు ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనీర్లు కావటానికి ఉపయోగపడ్డాయి తప్ప, సగటు మనిషి ఆకలి తీర్చటంలో విఫలమయ్యాయి. దేశ స్థూల జాతీయాదాయం చూపి చంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతో పాటు, జాతులకు ఆహార భద్రత కల్పించటంలో విఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడి ఆహార భద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజాస్వామ్య వ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవటంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకు పోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లో కాకుండా ఆచరణతో కూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు,జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.

# స్వతంత్ర భావుకుడు శంకరంబాడి

శంకరంబాడి సుందరాచారి (ఆగష్టు 10, 1914 – ఏప్రిల్ 8, 1977) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయిత.శంకరంబాడి సుందరాచారిని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము ప్రసన్న కవి అని గౌరవించింది. ఆయనను సుందరకవి, భావకవి అనీ, అహంభావకవి అనీ కూడా అనేవారు.సుందరాచారి, 1914 ఆగష్టు 10 న తిరుపతిలో జన్మించాడు. అతని మాతృభాష తమిళం. మదనపల్లెలో బిసెంట్ థియొసాఫికల్ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదివాడు. చిన్నతనం నుండే ఆయన స్వతంత్ర భావాలు కలిగి ఉండేవాడు. సనాతన సంప్రదాయాలను వ్యతిరేకించే వాడు.కన్న తండ్రి మందలిస్తే, కోపం తెచ్చుకుని, పంతానికి పోయి, ఇంటి నుండి బయటికి వెళ్ళి పోయాడు. భుక్తి కొరకు ఎన్నో పనులు చేసాడు. తిరుపతిలో హొటలు సర్వరుగా పనిచేసాడు. రైల్వే స్టేషనులో కూలీగా కూడా పనిచేసాడు. ఆంధ్ర పత్రికలో అచ్చుదోషాలు దిద్దేవాడిగా, ఉపాధ్యాయుడిగా, పాఠశాల పర్యవేక్షకుడిగా ఎన్నో వైవిధ్య భరితమైన పనులు చేసాడాయన. అమితమైన ఆత్మవిశ్వాసం ఆయన సొంతం. ఒకసారి ఏదైనా పని వెతుక్కుందామని మద్రాసు వెళ్ళాడు. ఆంధ్ర పత్రిక ఆఫీసుకు వెళ్ళి పని కావాలని అడిగాడు. దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వర రావు పంతులు "నీకు తెలుగు వచ్చా" అని అడిగాడు. దానికి సమాధానంగా "మీకు తెలుగు రాదా" అని అడిగాడు. నివ్వెర పోయిన పంతులుతో నేనిప్పటి వరకు తెలుగు లోనే కదా మాట్లాడాను, అందుకే మీ ప్రశ్నకు సమాధానం ఎలా ఇవ్వాలో తెలియ లేదు అని అన్నాడు. ఆంధ్ర పత్రికలో ఉద్యోగం చేస్తుండగా, ఒక ప్రముఖునిపై పద్యం వ్రాయవలసి వచ్చింది. నేను వ్యక్తులపై పద్యాలు వ్రాయను అని భీష్మించుకుని, దాని కోసం ఆ ఉద్యోగాన్ని కూడా వదులుకున్నాడు సుందరాచారి. తరువాత విద్యాశాఖలో పాఠశాల పర్యవేక్షకుడిగా పనిచేసాడు. నందనూరులో ఉండగా ఒకసారి పాఠశాల సంచాలకుడు వచ్చాడు. ఆ సంచాలకుడు సుందరాచారిని బంట్రోతుగాను, బంట్రోతును సుందరాచారిగాను పొరబడ్డాడు. దానికి కోపగించి, సుందరాచారి ఆ ఉద్యోగానికి తక్షణమే రాజీనామా చేసాడు. ప్రేమించి పెళ్ళి చేసుకున్న భార్య వేదమ్మాళ్ మనో వ్యాధిగ్రస్తురాలైన కారణంగా ఆయన వేదన చెంది, జీవిత చరమాంకంలో ఒక రకమైన నిర్లిప్త జీవితం గడిపాడు. తాగుడుకు అలవాటు పడ్డాడు. సుందరాచారి 1977 ఏప్రిల్ 8 న తిరుపతి, గంగుండ్ర మండపం వీధిలో నివాస ముంటున్న ఇంట్లో మరణించాడు. 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తిరుపతి పట్టణం తిరుచానూరు రోడ్డులోని అన్నపూర్ణేశ్వరి సర్కిల్‌లో సుందరాచారి జ్ఞాపకార్థం, ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆయన పట్ల కృతజ్ఞతాసూచకంగా విగ్రహం దగ్గర ధ్వనివర్ధకం ద్వారా నిరంతరం మా తెలుగు తల్లికీ పాట నిరంతరంగా ధ్వనించే ఏర్పాటు చేసింది. మహాత్మా గాంధీ హత్య జరిగినపుడు ఆవేదన చెంది, బలిదానం అనే కావ్యం వ్రాసాడు. ఆ పద్యాలను పాఠశాలలో పిల్లలకు ఆయనే చదివి వినిపించాడట. సుందర రామాయణం అనే పేరుతో రామాయణం రచించాడు. అలాగే సుందర భారతం కూడా వ్రాసాడు. తిరుపతి వేంకటేశ్వర స్వామి పేరు మకుటంగా శ్రీనివాస శతకం రచించాడు. ఇవే కాక జపమాల, బుద్ధగీతి అనే పేరుతో బుద్ధ చరిత్ర కూడా రాసాడు. రవీంద్రుని గీతాంజలిని అనువదించాడు. మూలంలోని భావాన్ని మాత్రమే తీసుకుని, భావం చెడకుండా, తెలుగు నుడికారం పోకుండా చేసిన ఆ స్వతంత్ర అనువాదం బహు ప్రశంసలు పొందింది. ఏకలవ్యుడు అనే ఖండకావ్యం, కెరటాలు అనే గ్రంథం కూడా రచించాడు. సుందర సుధా బిందువులు అనే పేరుతో భావ గీతాలు వ్రాసాడు. జానపద గీతాలు వ్రాసాడు, స్థల పురాణ రచనలు చేసాడు. ఇవే కాక అపవాదు, పేదకవి, నాస్వామి, నేటి కవిత్వము, బలిదానము, కార్వేటి నగరరాజ నీరాజనము మొదలైనవి వీరి ఇతర రచనలు. మహాత్మాగాంధీ, బిల్హణీయం, దీనబంధు అనే సినిమాలకు పాటలు కూడా వ్రాసాడు. దీనబంధు సినిమాలో నటించాడు కూడా. సుందరాచారి "మా తెలుగు తల్లికి" గీతాన్ని 1942లో దీనబంధు సినిమా కోసం రచించాడు. కానీ ఆ చిత్ర నిర్మాతకు యుగళ గీతంగా వాడడానికి నచ్చక పోవటం వల్ల ఆ సినిమాలో చేర్చలేదు. టంగుటూరి సూర్యకుమారి గ్రామఫోన్ రికార్డు కోసం ఆ పాటను మధురంగా పాడిన తరువాతనే ఆ గీతానికి గుర్తింపు లభించింది. ఒకసారి ఢిల్లీ వెళ్ళి అక్కడ నెహ్రూను కలిసాడు. తాను రచించిన బుద్ధ చరిత్ర లోని ఒక పద్యాన్ని ఇంగ్లీషులోకి అనువదించి ఆయనకు వినిపించాడు. నెహ్రూ ముగ్ధుడై ఆయనను మెచ్చుకుని 500 రూపాయలు బహూకరించాడు. సుందరాచారి గురించి పలువురి అభిప్రాయాలు ఇలా ఉన్నాయి... శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి ... మృదువైన పదములు, మధురమైన శైలి, మంచి కల్పన కలిగి వీరి కవిత్వము అనందము నాపాదించకలిగి ఉంది. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ... తెలుగు పలుకు, కవితాశక్తి, సౌకుమార్యము, ఈమూడు గుణములు మూటకట్టి వీరు పొత్తములను రచించు చున్నట్లున్నది. ఈ యుగములో వీరిదొక ప్రత్యేక వాఙ్మయముగా ఏర్పాటు కాబోవు చున్నట్లున్నది. వీరిశైలి సంస్కృత సమాసముల నుండియు, మారుమూల పదముల నుండియు విడివడి సరళమైనది. గడియారం వేంకటశేష శాస్త్రి ...ఈతని శైలి మిక్కిలి సరళమైనది. భాష సుగమనమైనది. ధార సహజమైనది. పోకడలు, ఎత్తుగడలు, అలంకారములు చమత్కారములు, మున్నగు ప్రసాధనము లన్నియు సుమచిత సన్నివేశములే భావ శ్రుతిలో మేళవించినవి. శ్రీరాయప్రోలు సుబ్బారావు... సుందరాచారి గారి సూక్తి ఎంత తేటగా సూటిగా వినబడుతుందో అంత స్ఫురితంగా సుదూరంగా ధ్వనిస్తుంది. ఇది ఈ కవి రచనలలోని అనన్య విశిష్టత. శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ...తేటగీతుల తెలుగు తీదీపిరుచుల యూట....కొంకుల కొసరుల కాటుపడక సారతరమిది సుందరాచారి కవిత. శంకరంబాడి సుందరాచారి గొప్ప కవి. పద్య కవిత్వం ఆయనకు ప్రీతిపాత్రమైన కవితా ప్రక్రియ. పద్యాలలోనూ తేటగీతి ఆయన ఎంతో ఇష్టపడ్డ ఛందస్సు. తేటగీతిలో ఎన్నో పద్యాలు వ్రాసాడు. "నా పేరు కూడా (శంకరంబాడి సుందరాచారి) తేటగీతిలో ఇమిడింది, అందుకనే నాకది బాగా ఇష్టం" అనేవాడు ఆయన. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గీతమైన తేటగీతులలోనే రాసిన మా తెలుగు తల్లికి.. ఆయన రచనలలో మణిపూస వంటిది. రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని రమ్యంగా వర్ణించిన నాలుగు పద్యాలు అవి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆ గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించి గౌరవించింది. మా తెలుగు తల్లికి మల్లె పూదండ, మా కన్న తల్లికి మంగళారతులు. కడుపులో బంగారు కనుచూపులో కరుణ, చిరునవ్వు లో సిరులు దొరలించు మా తల్లి. గల గలా గోదారి కదలి పోతుంటేను, బిర బిరా కృష్ణమ్మ పరుగులిడు తుంటేను, బంగారు పంటలే పండుతాయి, మురిపాల ముత్యాలు దొరలుతాయి. అమరావతీ నగర అపురూప శిల్పాలు, త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు, తిక్కయ్య కలములో తీయందనాలు, నిత్యమై నిఖిలమై నిలచి ఉండేదాక,రుద్రమ్మ భుజ శక్తి మల్లమ్మ పతి భక్తీ, తిమ్మరుసు ధీయుక్తి కృష్ణ రాయని కీర్తి, మా చెవులు రింగుమని మారు మ్రోగేదాక, నీ పాటలే పాడుతాం నీ ఆటలే ఆడుతాం, జై తెలుగు తల్లీ, జై తెలుగు తల్లీ, జై తెలుగు తల్లీ.

# అద్భుత జంతు ప్రపంచాన్ని చూసొద్దాం రండి !

సాధారణ జంతువులతో పాటు అరుదైన, అంతరించే స్థితిలో ఉన్న జంతువులను సహితం పరిచయం చేసే కేంద్రాలను జంతు ప్రదర్శనశాల 'జూ' లేదా 'జులాజికల్ గార్డెన్' అని పిలుస్తున్నాం. మనం చూడడానికి వీలు కాని అటవీ జంతువులను మన కళ్ల ముందుకు చేర్చే గురుతర బాధ్యతలను 'జూ'లు తీసుకుంటున్నాయి. అంతరించే జంతుజాతులను సంతానోత్పత్తి ద్వారా కాపాడడం, ప్రజలకు జంతువుల జీవ వ్యవస్థలను పరిచయం చేయడం, జీవ వైవిధ్య ప్రాధాన్యాన్ని వివరించడం, జంతువుల పరిరక్షణ ప్రాధాన్యాన్ని అవగాహన పర్చడం, జంతు విజ్ఞానాన్ని పొందడం, వినోదాలను పంచే కేంద్రాలుగా 'జూ'లు సేవలు అందించడం, పిల్లలు పెద్దలకు వివిధ రకాల జంతువులు వీనుల విందులు వడ్డించడం జరుగుతున్నది. ప్రతి ఏట మిలియన్ల ప్రజలు/పిల్లలు జంతుప్రదర్శనశాలలను సందర్శించడం కొనసాగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా జంతుప్రదర్శనశాలలు: ప్రపంచవ్యాప్తంగా 10,000 లకు పైగా జంతుప్రదర్శనశాలలు ఉండగా, అత్యధికంగా అమెరికాలో 350, జర్మనీలో 316, యూకెలో 118, ఆస్ట్రేలియాలో 104, జపాన్‌లో 96, బ్రెజిల్‌లో 80, భారత్‌లో 66 గుర్తింపు పొందిన 'జూ'లు ఉన్నాయి. భారత కేంద్ర జూ అథారిటీ గుర్తించిన 347 'జూ'లు ఉండగా, అందులో 164 మాత్రమే అధికారికంగా పేరును పొందాయి. భారత్‌ని కర్నాటకలో 14, పశ్చిమ బెంగాల్‌లో 13, మహారాష్ట్రలో 12, తమిళనాడులో 10, గుజరాత్‌లో 10 'జూ'లు ఉన్నాయి. తెలంగాణలో 07 (బసంత్‌నగర్, శామిర్‌పేట, వరంగల్, కరీంనగర్, కిన్నెరసాని, హైదరాబాదు, పిల్లలమర్రి) 'జూ'లు ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో 05 (చిత్తూర్, కండలేరు, వైజాగ్, అనంతపూర్, తిరుపతి) మాత్రమే ఉన్నాయి. 'జూ'ల గత చరిత్ర : 1752లో వియన్నాలో జంతుప్రదర్శనశాలల చరిత్ర ప్రారంభమైనది. ప్రజల సందర్శనకా అనుమతించిన తొలి 'జూ'గా 1793లో ప్యారిస్‌లో, శాస్త్రీయ పరిశోధనలకు ఉద్దేశించిన 'జూ'గా 1828లో లండన్‌లో జంతుప్రదర్శనశాల ప్రారంభమైంది. తొలి అమెరికా 'జూ'ను 1974లో ఫిలడెల్ఫియాలో ప్రారంభించారు. 1962లో ఏర్పడిన ప్రపంచ జూ మరియు అక్వేరియం అసోసియేషన్ చొరవతో 'జూ'ల సంస్కృతి మొదలయ్యింది. వివిధ రకాల 'జూ'లలో సఫారీ పార్కులు, ఆనిమల్ థీమ్ పార్కులు, ఎవియరీస్, బట్టర్‌ఫ్లై జూలు, రెప్టైల్ జూలు, వైల్డ్‌లైఫ్ సాంచరీస్, సహజ నిల్వలు లేదా రిజర్వ్‌లు ఉన్నాయి. అరిగ్నర్ అన్నా జూను తొలి భారత జంతుప్రదర్శనశాల, చెన్నైని 1855లో గుర్తించారు. తెలుగు రాష్ట్రాల్లో నెహ్రూ జూ పార్క్–హైదరాబాదు, ఇందిర గాంధీ జూ పార్క్ విశాఖపట్నం, కాకతీయ జూ పార్క్ వరంగల్, శ్రీ వెంకటేశ్వర జూ పార్క్ తిరుపతి లాంటివని కొన్ని ప్రధాన 'జూ'లోగా పేరొందాయి. జాతీయ జూ ప్రేమికుల దినం–2025: వివిధ అరుదైన జంతువులను ప్రజల సందర్శనార్థం మన ముందుకు చేర్చిన జంతుప్రదర్శనశాలలను ప్రస్తుతిస్తూ 2002 నుంచి ప్రతి ఏట 08 ఏప్రిల్‌న "జాతీయ జంతుప్రదర్శనశాల ప్రేమికుల దినం" లేదా "నేషనల్ జూ లవర్స్ డే"ను పాటించుట ఆనవాయితీగా మారింది. జంతు ప్రేమికులు బాధ్యతగా చిన్న/పెద్ద జంతు సంరక్షణలు భాగస్వామ్యం అవుతున్నారు. కొన్ని శతాబ్దాలుగా జంతుప్రదర్శనశాలలు మానవాళి మనుగడకు ప్రాశ్నార్థకం చేసాయి. అంతరించే దశలో అరుదైన జాతులుగా ఉన్న అమాయక అందమైన జంతువులు మనిషితో ముఖాముఖి నిలవడం అద్భుత అనుభవంగా నిలుస్తున్నది.

మనందరం మన సమీపాన ఉన్న 'జూ'లను స్నేహితులు, బంధువులతో కలిసి సందర్శించి మధుర జ్ఞాపకాలను మన హృదయంలో పదిల పరుచుకుందాం. 'జూ'లకు విరాళాలు అందించడం, పిల్లలను జూలకు తీసుకు వెళ్లడం, ఎన్నడూ చూడని, నేటి వరకు తెలియని జంతువులను చూసి మానసిక ఉల్లాస అపూర్వ అనుభవం పొందుదాం.

# అంగన్వాడి కేంద్రాలలోనే చిన్నారుల కంటి ,మానసిక ఎదుగుదల పరీక్షలు

**తల్లిదండ్రుల భాగస్వామ్యంతో పరీక్షలు నిర్వహిస్తాం**

**జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె వి స్వరాజ్యలక్ష్మి**





నాగర్ కర్నూల్ ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి)అంగన్వాడి కేంద్రాల్లోనే చిన్నారులకు కంటి, మనసుకు ఎదుగుదల పరీక్షలు తల్లిదండ్రుల భాగస్వామ్యంతో పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి.వరాజ్యలక్ష్మి అన్నారు సోమవారం నాడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా జిల్లాలోనితాడూరు మండలంలోని యాదిరెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్య లక్ష్మి చిన్నారుల కంటి , మానసిక ఎదుగుదల పరీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల కంటి మరియు మానసిక ఎదుగుదల పరీక్షలు తల్లిదండ్రుల మరియు అంగన్వాడి టీచర్ యొక్క భాగస్వామ్యంతో నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ అనారోగ్య సమస్యలను మొదటి దశలోనే గుర్తించి సరైన చికిత్స అందించడం వల్ల ఫలితాలు చాలా బాగా ఉంటాయని తెలియజేశారు. ఈ పరీక్షా శిబిరాలు ఆర్.బి.ఎస్.కె సంచార ఆరోగ్య బృందాలు మరియు నేత్ర అధికారులు కలిసి సంయుక్తంగా నిర్వహిస్తారు. బొమ్మలతో కూడిన చార్టులను చిన్నారులకు చూపిస్తూ , ఏమైనా దృష్టిలోపాలు ఉన్నాయా పరీక్షిస్తారు. ఇంకా కంటిలో విటమిన్ బిఏ లోపాల వలన కలిగే మచ్చలు ( బిటాటు స్పాట్స్) మెల్లకన్ను, శుక్లాలు, కనుచూపు స్థిరంగా నిలపకపోవడం, కంటి పొడిబారిపోవడం, ఏమైనా తేమశాతం తగ్గిందా ఇలాంటి కంటి సమస్యలను నేత్రా ధికారులు పరీక్షించి గుర్తించనున్నారు. చిన్నారులకు కంటి సమస్యలు ఉంటే జిల్లా కేంద్రంలోని స్పెషలిస్ట్ వైద్యునిపుణలచే మళ్లీ పరీక్షించి తగిన చికిత్స, దృష్టిలోపాలు ఉన్నవారికి కంటి అద్దాలను ఉచితంగా అందించనున్నారు.ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు చిన్నారుల మానసిక ఎదుగుదలలో లోపాలను చిన్నారులు సరిగా మాట్లాడుతున్నారా, ప్రవర్తనలో ఏమైనా అసహజ మార్పులు, వయసుకు తగ్గట్టుగా ఎలా స్పందిస్తున్నారు , మానసిక ఎదుగుదల మైలురాలను పరీక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వెంకట దాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవి కుమార్, వైద్యాధికారి డాక్టర్ సంతోష్ అభిరామ్, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు డాక్టర్ సురేష్, డాక్టర్ ప్రవంతి, నేత్రాధికారి కొ్ట బాలాజీ, ఎంపీహెచ్ఈఓ విజయ్ కుమార్, పర్యవేక్షణ సిబ్బంది, అంగన్వాడి సూపర్వైజర్ భారతి, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పూలే విగ్రహావిష్కరణకు తరలిరావాలి

**సన్నాహక సమావేశంలో ముస్లిం మైనారిటీ నాయకులు**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి) జిల్లాలోని బిన్నేపల్లి మండలంలోని గ్రామాల నుంచి ఈనెల తొమ్మిదవ తేదీన బిజ్నపల్లి లో నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముస్లింలు భారీగా తరలిరావాలని మైనారిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్న లక్ష్యంతో బిజినేపల్లి ముస్లిం మైనారిటీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం వట్టెం, వెలుగొండ,మంగనూర్, లేటుపల్లి, గౌరారం,గంగారం,మహాదేవుని పేట ,వడ్డేమాన్,పాలెం, గుడ్లనర్వ గ్రామలలో ఆయా గ్రామాల ముస్లింలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీల నాయకులు మాట్లాడుతూ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తూ ముస్లిం సమాజం కూడా జాగృతమై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలను కలుపుకొని పోతూ ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీల హక్కుల సాధన కోసం ఏకతాటిపైకి రావాలనా లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు వారు బిజినేపల్లి మండల కేంద్రంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించ తలపెట్టిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి లిమండలంలోని ముస్లిం మైనార్టీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తూ ముస్లింల ఐక్యతను చాటాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సంఘం ప్రెసిడెంట్ మహమ్మద్ తాజుద్దీన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్, వైస్ ప్రెసిడెంట్ అమీర్ అహ్మద్, ఖాదర్ పాషా, జనరల్ సెక్రెటరీ అజీమ్, మైనారిటీ నాయకులు మహ్మద్ గఫూర్, మహమ్మద్ అజీజ్,మహమూద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు మొహమ్మద్ నసీర్, మహమ్మద్ అయుబ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని దానిలో భాగంగానే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ నినాదముతో పెద్ద ఎత్తున ఉద్యమానికి పిలుపునిచ్చిందని ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి శ్రీపాద ట్రస్ట్ చేర్మెన్ దుద్దిళ్ళ శ్రీను బాబు అన్నారు సోమవారం కాటారం మండల కేంద్రంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి శ్రీపాద ట్రస్ట్ చేర్మెన్ దుద్దిళ్ళ శ్రీను బాబు పాలొన్నారు, ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రాలలకి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం రాఘవ రెడ్డి,శ్రీను బాబు మాట్లాడుతూ బీజేపీ పాలనలో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సమానత్వం హక్కులను కలరాస్తూ మహాత్మ గాంధీ చూపినటువంటి శాంతి అహింస సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు అన్నారు భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదముతో పెద్ద ఎత్తున పిలుపునిచ్చిందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం.

**ఆధార్ కార్డు రేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఐదు లక్షలతో ఇల్లు మంజూరు చేస్తాం.**

**పైలెట్ ప్రాజెక్టులో ఎంపికైన గ్రామంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ ఆశయం.**

**నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**



ఖానాపురం ఏప్రిల్07వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం ఇందిరమ్మ ప్రభుత్వ ఆశయమని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండల ప్రజలకు తెలిపారు. మండలంలోని రాగంపేట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రాగంపేట గ్రామంలోని అర్హులైన 64 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలుపుతూ మంజూరైన ఇండ్లకు అధికారులతో పార్టీ నాయకులతో ఇంటి యజమానులతో కలిసి ఎమ్మెల్యేల ఇండ్లకు భూమి పూజ చేశారు. గ్రామ దేవత వద్ద కొబ్బరి కాయ కొట్టి ప్రత్యేక పూజలను పర్వతపు శివప్రసాద్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించి ఇంకా గ్రామంలోని అర్హత ఉండి సర్వేలో మిగిలిపోయిన వారు గనుక ఉంటే అట్టివారు దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులు అట్టి దరఖాస్తులను పరిశీలించి వెంటనే వారికి కూడా ఇల్లు మంజూరు చేసి నిర్మాణం చేసుకునే విధంగా చేస్తామని లబ్ధిదారులకు తెలుపుతూ, ప్రస్తుతం నిర్మించుకునే లబ్ధిదారులు ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించి ఇంటి నిర్మాణం చేపట్టాలని నూతన లబ్ధిదారులకు ఎమ్మెల్యే తెలిపారు. నూతనంగా నిర్మించుకునే ఇంటి లబ్ధిదారులకు నాలుగు దపాలుగా ఇంటి బిల్లు ప్రభుత్వం నుండి లబ్ధిదారుల ఖాతాలో ఇంటి బిల్లు జమవుతుందని లబ్ధిదారులకు ఎమ్మెల్యే తెలిపారు. మండలంలో పనిచేస్తున జర్నలిస్టులు ఆధార్ కార్డు రేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్టుకు మండలంలోని సుమారు నాలుగు ఐదు కిలోమీటర్ల పరిధిలోని ప్రభుత్వ భూమి ఎక్కడ ఉన్న అక్కడ కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా ఇందిరమ్మ ఇండ్ల స్కీములోనే ఇల్లు కట్టుకునే ప్రతి జర్నలిస్టుకు 5 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా మంజూరు చేస్తానని ఎమ్మెల్యే దొంతి మండల విలేకరులకు హామీ ఇచ్చారు. అలాగే ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున మండల ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలని మండల ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఆర్డిఓ ఉమారాణి, తాహసిల్దార్ వీ కిరణ్ కుమార్, ఇన్చార్జి ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్, దుగ్గొండి సీఐ సాయిరమణ, ఎస్ఐ సిహెచ్ రఘుపతి, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, సొంటి రంజిత్ రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ల జగన్మోహన్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తాప, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కావటి రమేష్, ఎర్ల బిక్షంరెడ్డి, ఎల్డి శ్రీనివాస్ గౌడ్, జాటోత్ నరసింహనాయక్, పిండి కుమార్, ఎస్కే లాల్ సాబ్, బోడ వెంకన్న, బొమ్మగాని నవీన్ గౌడ్, నువనాత్ మోహన్ నాయక్, గూగులోతు రాజు, గుండ్ల యాకన్న, ఎస్ కే కమాలుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, మాజీ ఎంపీటీసీ మూడు పూల్ సింగ్, నాయకులు వేములపల్లి వెంకటప్రసాదరావు, మండల ప్రసాదరావు, పరుచూరి సుబ్బారావు, వీరమనేని సాగర్ రావు, మీసం రవీందర్, రాధారపు చేరాలు, ఎలగందుల దేవేందర్, గిరగాని నరసయ్య, కోరే రాములు, బైరబోయిన సంతోష్, ఆరే సంపత్, వల్లే రవి, గుండా రామకృష్ణ, భూక్య నరసింహ, నాంచారి కుమారస్వామి, వెంకటేష్, ప్రవీణ్, మహేష్, రాంబాబు, దేవేందర్, సోమేష్ తో పాటు నూతనంగా ఎమ్మెల్యే దొంతి భూమి పూజ చేసిన ఇంటి లబ్ధిదారులు మొగుళ్ళ ఐలమ్మ, మేకల రజిత, గోద్దేటి భాగ్యలక్ష్మి, జోలం రామ, కత్తుల రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కేఎంసి మెస్ వర్కర్లకు 9 నెలల జీతాలు వెంటనే ఇవ్వాలి.!

- మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ డిమాండ్
- కేఎంసి గేట్ ఎదురుగా సమ్మె చేస్తున్న మెస్ వర్కర్లు
- గతంలో జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినప్పటికీ వర్కర్లకు వేతనాలు అందలేదు
- డి ఎం ఈ వెంటనే వర్కర్లకు వేతనాలు చెల్లించాలి



వరంగల్, ఏప్రిల్ 07(వుదయం జిల్లా ప్రతినిధి) : కాకతీయ వైద్య కళాశాల మెన్స్ ఉమెన్స్ హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్స్ గత 9 నెలల గా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు(డి ఎం ఈ) నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు వేతనాలు చెల్లించకుండా 86 మంది కార్మికుల ఉసురు పోసుకుంటున్నరని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ డిమాండ్ చేశారు.

విధి లేని పరిస్థితి లో 86 మంది కార్మికులు ఈ రోజు నుండి సమ్మె ప్రారంభించారు. గతంలో సాక్షాత్తూ దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ఫిబ్రవరి 19 రోజున డి ఎం ఈ హైదరాబాద్ కు ఫోన్ చేసి వర్కర్ల జీతాలు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. వీరికి ఇప్పటి వరకు 9 నెలల వేతనాలు చెల్లించకుండా మంత్రి ఆదేశాలను కూడా పట్టించుకోకుండా దుర్మార్గంగా డి ఎం ఈ వ్యవహరించడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ సమ్మె శిబిరం వద్దకు వచ్చి మీకు రావలసిన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పి ఇప్పటికీ నెల రోజులు గడిచిన కానీ ఇప్పటివరకు కార్మికుల వేతనాలు చెల్లించలేదని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 9 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. కాకతీయ వైద్య కళాశాల మెన్స్ ఉమెన్స్ హాస్టల్ వర్కర్స్ కు 9 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వర్కర్లు కోరుతున్నారు.

# ఇస్కాన్ ప్రాంగణంలో శ్రీమద్ రామాయణ కథ రసామృతాన్ని ఆస్వాదించిన భక్త కోటి



ఇస్కాన్ కరీంనగర్ ప్రాంగణంలో గత ఏడు రోజులు నిర్వహించిన శ్రీమద్? రామాయణ కథ రసామృతం సప్తాహంలో భాగంగా శ్రీమాన్ నరహరి దాస్ ప్రభు జీ ప్రవచనామృతంలో మునిగి భక్తకోటి పారవశ్యం పొందడం జరిగిందని నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. రామాయణంలోని ఏడు కాండాల్లో దాగిన జీవన సూత్రాలను సోదాహరణంగా వివరిస్తూ ప్రభు జీ భక్తులకి అపూర్వ అనుభూతులను మిగిల్చారు. జీవితంలో రాముడు చూపిన మార్గం, పాటించిన మానవీయ విలువలు, అనుసరించిన సన్మార్గాలు, దుష్ట రావణుడి అంతానికి చూపిన తెగువ అన్ని అంశాలు నేటి ఆధునిక మానవుడికి మార్గనిర్దేశనం చేస్తున్నట్లు తెలిపారు. అయోధ్యలో ఉన్నా, అరణ్యంలో ఉన్నా, కష్టాల్లో ఉన్నా శ్రీరాముడు సత్యధర్మాలను ఎన్నడూ వీడకుండా సన్మార్గం వీడలేదని గుర్తుంచుకోవాలని అన్నారు. సప్తాహంలో భాగంగా నిర్వహించిన భక్తిగీతాలాపన, రామాయణ పాత్రల వేషధారణ, స్వామి వారికి ప్రసాద మంటపాల పోటీలను నిర్వహించి గెలుపొందిన భక్తులకు నరహరి దాస్ ప్రభుజీ బహుమతులు అందించి దీవెనలు ఇచ్చారు. ఈ రోజు నిర్వహించిన ముగింపు సమావేశంలో ప్రవచనాలు అందించిన శ్రీమాన్ నరహరి ప్రభు గారిని ఇస్కాన్ కమిటీ సభ్యులు కన్న కృష్ణ, డా: రాజభాస్కర్ రెడ్డి, తుమ్మల రమేశ్ రెడ్డి, కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశంలతో పాటు డా: భాగ్య రెడ్డి, కె రాజెందర్ రెడ్డి, కడారి అనంత రెడ్డి, జె సత్యనారాయణ రెడ్డి తదితరులతో పాటు 400లకు పైగా భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తుల పక్షాన కమిటీ సభ్యులు శ్రీమాన్ నరహరి దాస్ ప్రభు జీ గారిని ఘనంగా సన్మానించారు. ప్రసాద వితరణతో సప్తాహం పూర్తి కావడం సంతోషదాయకం అని నిర్వాహకులు సంతృప్తిని వ్యక్తంచేశారు.

# పాఠశాల మొదటి యాన్యువల్ డే ప్రోగ్రాంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువులోనూ ముందుండాలి**





అశ్వారావుపేట, ఏప్రిల్07వుదయం (ప్రతినిధి): అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం ఎంపీయుపిఎస్ పాఠశాలలో నిర్వహించిన మొదటి యాన్యువల్ డే సెలబ్రేషన్స్ కి గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రామ్ లు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి వారి చేతుల మీదుగా బహుమతులు అందించారు అలాగే పాఠశాలలో విద్య పరంగా ఉత్తమ ప్రతిభ కనబరుచుతున్న విద్యార్థులను అలాగే నూటికి నూరు శాతం హాజరు కలిగిన విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందించారు అనంతరం

కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్య యొక్క ప్రాముఖ్యతపై ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , ఎంఈఓ ప్రసాద్ రావు , కాంప్లెక్స్ హెచ్ఎంలు షాహినా బేగం , వీరేశ్వరరావు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖరరావు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు

# జొన్న పంట కొనగోళ్ల కేంద్రాలు ఏర్పాటు చేయండి

బోథ్, ఏప్రిల్07వుదయం (ప్రతినిధి): జొన్న పంటనీ కనీస మద్దతు ధరతో వెంటనే కొనుగోలు చేయాలని స్వయం కృషి రైతు సంఘం బోథ్ పిఏసిఎస్ చైర్మన్ కదం ప్రశాంత్ నీ సోమవారం కోరారు. బయట మార్కెట్ లో రూ: 1800 కి మించి రేట్ లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. చైర్మన్ స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కొనగోళ్లు కేంద్రాలు ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు. రైతు సంఘం అధ్యక్షులు మోహన్ రెడ్డి, శంకర్, రాజారాం, రమణ, రాజు, గణేష్ ఉన్నారు.

## కిష్టారంలో శ్రీశ్రీశ్రీ కోదండ రామా ఊరేగింపు మహోత్సవం ఘనంగా నిర్వహించారు



సత్తుపల్లి ఏప్రిల్ 7 ( వుదయం ప్రతినిధి )ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామం శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి వారి ఆలయంలో శ్రీరామ నవమి న సీతారామ కళ్యాణ మహోత్సవం అనంతరం సోమవారం నాడు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కోలాట ఆట పాటలతో గరుడ వాహనం పై సీతారాముల స్వామి వారి ఊరేగింపు మహోత్సవంను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమం లో కార్ ఏ కమిటీ నిర్వాహకులు నరుకుళ్ళ శేషగిరిరావు లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రావి నాగేశ్వరరావు ధనుంజయ్ ఎన్ నరసింహారావు నరుకుళ్ళ అప్పారావు మామిళ్ళపల్లి వెంకటేశ్వరరావు ఎన్ హరి ఎం నరేంద్ర జేష్ట అప్పారావు
భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకుందాం!

### వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య



కొత్తగూడ ఏప్రిల్ 7 (వుదయం ప్రతినిధి ):గంగారం మండలం మడగూడెం గ్రామానికి చెందిన చుంచ విజయ్ కుమార్( పి యచ్ డి రీసెర్చ్ స్కాలర్- నిట్ )- సంధ్యారాణి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించి గ్రీన్ కానుకగా మొక్కను మరియు పుస్తకాన్ని బహూకరణ చేసిన వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య, ఈ సందర్భంగా వన ప్రేమి వివాహ వేడుకకు హాజరైన అతిథులతో మాట్లాడుతూ జీవ వైవిధ్యం సమృద్ధిగా ఉండాలంటే అడవులను పరిరక్షించుకుంటూనే ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకున్నట్లయితేనే భూమి మీద ఉన్న ప్రతి జీవరాశికి స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందని అప్పుడే వృక్ష, జంతు, జల చరాలతో జీవ వైవిధ్యం సమృద్ధిగా ఉంటుందని వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల విద్యాశాఖాధికారి, కవి రచయిత గుమ్మడి లక్ష్మీనారాయణ గారు, ఎ టి యఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం, జిల్లా కార్యదర్శులు కుంజ కృష్ణ, గట్టి సమ్మయ్య, గ్రేటర్ వరంగల్ యస్ టి సెల్ మాజీ ప్రెసిడెంట్ ఈసం మధు, డాక్టర్ రేగా రమేష్, చుంచ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు.......

### నరసింహ ఐపిఎస్ ఎస్పీ



కోదాడ సూర్యాపేట ఏప్రిల్ 7(వుదయం)రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోయడం వల్ల వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయవద్దని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అన్నారు. వాహనదారులు గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు కావున రైతులు గమనించి సహకరించాలన్నారు.గత సంవత్సరం యువకుడు ద్విచక్ర వాహనం పై రాత్రి సమయంలో చివ్వెంల నుండి వట్టి ఖమ్మం పహాడ్ వైపు వెళుతుండగా రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యం గమనించక ప్రమాదానికి గురై మరణించగా, తుంగతుర్తి పరిధిలో వెలుగుపల్లి స్టేజి వద్ద ఆరబోసిన ధాన్యం కప్పను గమనించక రాత్రి సమయంలో ద్విచక్ర వహనదారుడు ప్రమాదానికి గురై మరణించారన్నారు. పోలీసు సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. రైతులకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.



రంగారెడ్డి జిల్లా ఏప్రిల్07వుదయం (ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధికప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని జిల్లారెవెన్యూ అధికారి సంగీత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలుతెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా రెవెన్యూ అధికారిసంగీత స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజావాణికార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులనుఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (56)ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

రెవెన్యూ శాఖ 21, ఇతర శాఖలకు %-% 35, మొత్తం 56దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి) పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని ఆజంనగర్ అటవీ గ్రామంలోని నాయకపు పోడు గిరిజన తెగకు చెందిన తోట చంద్రమౌళి- సరిత దంపతుల ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే నేలపై కూర్చుని భోజనం చేశారు. అంతకుముందు చంద్రమౌళి కుటుంబ యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం పంపిణీ తో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని ఎమ్మెల్యే అన్నారు. ఆజంనగర్ గ్రామంలో మొదటిసారి స్వయంగా సన్నబియ్యం లబ్దిదారుడి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. భోజన అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ చంద్రమౌళి - సరిత కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు జిల్లా, మండల అధికారులు, కాంగ్రెస్ నేతలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## లైటింగ్ డివైడర్ ని పరిశీలించిన ఎమ్మెల్యే జారే

### నాణ్యతలో రాజీ పడొద్దు ఎమ్మెల్యే జారె



దమ్మపేట, ఏప్రిల్07వుదయం (ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి సెంటర్ నుంచి దమ్మపేట మండలకేంద్రం చివరి వరకు జరుగుతున్న సెంటర్ లైటింగ్ డివైడర్ పనులను అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యతలో రాజీ పడకుండా డివైడర్ నిర్మాణం కొనసాగించాలన్నారు రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందలపల్లి నుండి దమ్మపేట వరకు సెంట్రల్ లైటింగ్ వెలుగుల ద్వారా మందలపల్లి దమ్మపేట రూపు రేఖలు మారనున్నాయి అని తెలియజేశారు త్వరలోనే లైటింగ్ ప్రారంభమవుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా స్థానిక కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా మూడోసారి ఎన్నికైన గంగాధర్



మెట్ పల్లి ఏప్రిల్ 07 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ 16వ వార్డు పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు 16వ వార్డు పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్షులుగా ఏనుగందుల గంగాధర్ మూడోసారి ఎన్నికయ్యారు ఉపాధ్యక్షుడిగా చేన్న గంగారం ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి మురళి కోశాధికారిగా భోగా గోపి ప్రచార కార్యదర్శిగా మేకల శ్రీనివాస్ ముఖ్య సలహాదారులుగా దార్ల రామచంద్రం వెలిగేటి కృష్ణ కార్యవర్గ సభ్యులుగా అరిసెల రాజగంగారాం అవదూత అంజయ్య రుద్ర రాంప్రసాద్ రాజుల మురళి చేరేలా రవీందర్ లు ఎన్నికయ్యారు సంఘ అధ్యక్షులుగా మూడోసారి ఎన్నికైన ఎనిగందుల గంగాధర్ ని నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికైన వారిని సంఘ సభ్యులు అభినందనలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు అనంతరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గంగాధర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గంతో పాటు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్07వుదయం (ప్రతినిధి): జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (82 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజాభవన్ నుండి ఆన్ లైన్ లో వచ్చిన దరఖాస్తులను త్రిప్పి పంపే సందర్భంలో ఎందుకు త్రిప్పి పంపుతున్నారో వివరంగా సమాచారమిస్తూ దరఖాస్తుదారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే జారె



ఏప్రిల్ 7 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలం నాచారం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారబోయిన హరిబాబు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ప్రయివేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొంది (స్టంట్స్) ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు పలు జాగ్రత్తలు తెలిపి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు అదే గ్రామంలో అనారోగ్యంతో మరణించిన భూషణం పార్టీవదేహాన్ని సందర్శించి పూలువేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు... ఈ కార్యక్రమంలో చీకటి శ్రీనివాసరావు, ఎర్రగొర్ల రాధాకృష్ణ, గూడపాటి వెంకట్రావు, మాజీ సర్పంచ్ వేపకుంట్ల వెంకమ్మ, రాజులపాటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడమే ప్రపంచ ఆరోగ్య దినోత్సవ O లక్ష్యం.

### మండల పిహెచ్సి వైద్య అధికారిని జ్యోతి.



ఖానాపురం ఏప్రిల్ 7 వుదయం ప్రతినిధి.పల్లె నుండి పట్నం వరకు పట్నం నుండి దేశం వరకు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడమే ప్రపంచ ఆరోగ్య దినోత్సవ%శీ% లక్ష్యమని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని డాక్టర్ జ్యోతి మండల ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం వైద్య సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్య అధికారిని మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్య సంరక్షణ ప్రాముఖ్యతను పెంచుతుందని తెలుపుతూ, అత్యవసర వైద్య సమస్యలను పరిష్కరించడానికి ప్రోత్సహిస్తుందని తెలుపుతూ ఈ సంవత్సరం నవజాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి సారించి మాతా శిశు మరణలను తగ్గించడం, మహిళల దీర్ఘకాలిక శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని దేశాలను కోరుతూ ఈ ఏడాది పొడవునా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున మండల ప్రజలు వడ దెబ్బకు గురికాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతూ,మండల పరిధిలోని అన్ని సబ్ సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని మండల ప్రజలకు వైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి, దేవిక, ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి, ఎన్సీడీ నర్సింగ్ అధికారి సబిత, ఏఎన్ఎంలు కనకలక్ష్మి, పరోషిని, మేరీ, భార్గవి, రమ్య, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, రాంప్రసాద్ రెడ్డి
ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం...



కోరుట్ల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) మెట్పల్లి ఆబ్ స్టేట్రీషన్ అండ్ గైనకాలజిస్ట్ సొసైటీ కెమాంగ్స్ జమాత్ ఇస్లామి హింద్ ఉమెన్స్ వింగ్స్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది 7 4 2025 ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ కింగ్స్ గార్డెన్లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో సుమారు 1200 మందికి ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు ఉచిత వైద్య శిబిరంలో క్యాన్సర్ స్క్రీనింగ్ లో భాగంగా బ్రెస్ట్ స్క్రీనింగ్ 200 మందికి గర్భాశయ స్క్రీనింగ్ 100 మందికి బోన్ డెన్సిటీ టెస్ట్ 200 మందికి నిర్వహించడం జరిగింది ఇట్టి వైద్య శిబిరంలో కంటి వైద్యులు దంత వైద్యులు జనరల్ ఫిజీషియన్ ఈసీజీ షుగర్ టెస్ట్ హిమోగ్రావ్ పరీక్షలు నిర్వహించారు ఇట్టి శిబిరంలో ఎముకల వైద్య నిపుణులు సర్జన్లు గైనకాలజిస్టులు పిల్లల వైద్య నిపుణులు పాల్గొన్నారని కెమాంగ్స్ అధ్యక్షురాలు డాక్టర్ స్వీటీ అనుప్ రావు తెలిపారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఇట్టి వైద్య శిబిరాన్ని కెమాంగ్స్ అధ్యక్షురాలు డాక్టర్ స్వీటీ అనుప్ రావు ప్రారంభించారు ఇట్టి వైద్య శిబిరంలో ఐఎంఏ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ వై అనుప్ రావు కోరుట్ల కోరుట్ల పట్టణ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్ కటకం జగదీశ్వర్ డాక్టర్ వేముల రవి కిరణ్ డాక్టర్ జోష్ణ డాక్టర్ శృతి డాక్టర్ అనురాధ జగదీశ్వర్ డాక్టర్ దీప్తి డాక్టర్ అవినాష్ డాక్టర్ వేణుగోపాల్ డాక్టర్ మధుశ్రీ డాక్టర్ వోడ్నాల నరేష్ డాక్టర్ ముక్క ఇంద్రనీల్ డాక్టర్ గీత ఇంద్రనీల్ డాక్టర్ అనురాగ్ డాక్టర్ మహదేవ్ డాక్టర్ రమేష్ డాక్టర్ గండ్ర కేశవ అన్వేష్ డాక్టర్ మనోహర్ డాక్టర్ సోమేష్ కోరుట్ల పట్టణానికి చెందిన వైద్యులు మాజీ కౌన్సిలర్లు స్థానిక నాయకులు జమాతే ఇస్లామీ హిందూ ఉమెన్స్ వింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయుని బాధ్యత...



కోరుట్ల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ల పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా సోమవారం ఉదయం కథలాపూర్ మండలం ఇప్పపల్లి పోతారం గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించి రాజ్యాంగం అంటేనే మన అందరికి మనం పొందుకునే హక్కులను అలాగే పేద బడుగు బలహీన వర్గాలకు ఈ రాజ్యాంగమే అందరికీ సమాన న్యాయం మనకు నచ్చిన నాయకులను ఎన్నుకునే అటువంటి స్వేచ్ఛను కూడా ఈ రాజ్యాంగమే కల్పించింది దీనిని రచించినటువంటి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని ప్రపంచ దేశాలే గొప్ప మేధావిగా అభివర్ణిస్తూ ఉంటే మన దేశంలోని మేధావులం అని అనుకునే కొందరు స్వార్థపరులు తమ అధికార కాంక్షతో రాజ్యాంగాన్ని మార్చాలంటూ వ్యాఖ్యానించడం దురదృష్టకరమని కానీ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్క భారతీయుని బాధ్యత అంటూ తిప్పపల్లి పోతారం గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు రాజ్యాంగ బోధన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా కథలాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాయితి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట్ల అంజయ్య కథలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి ఉపాధ్యక్షులు వేగ్యారపు శ్రీహరి వెలిచాల సత్యనారాయణ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండోలోజి నరేష్ చారి కరపు గంగాధర్ జవ్వాజి అదిరెడ్డి పోతారం గ్రామ శాఖ నర్సయ్య జవ్వాజి రవి లింగాగౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ ముదం శేఖర్ పాల నవీన్ మ్యాధరవేని రాజు ఎండి రెహన్ సిరికొండ రాములు బుపెల్లి రాజాగంగారాం కుప్ప రాజారెడ్డి తోకల దేవయ్య ఎండి మొయినోద్దీన్ బుపెల్లి సాయన్న ప్రశాంత్ పటేల్ శంబ నరేష్ మాల్యాల నరేందర్ జక్కుల లక్ష్మి నారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన...

## జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత





(గద్వాల ఏప్రిల్ 07 వుదయం ప్రతినిధి) ప్రజా పాలన ప్రభుత్వం తెలంగాణలోని పేదవాడు కడుపు నింపుకోవడమే కాదు.. సంపన్నులు తినే సన్నబియ్యం తింటూన్నారని సరిత అన్నారు.... సోమవారం గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండల కేంద్రానికి చెందిన హరిజన ముద్దమ్మ తిప్పన్న ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో వడ్డించిన లిజెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితలి ?వారి కుటుంబ,మహిళ సభ్యులతో కలిసి భోజనం చేశారు....సరిత తో మహిళలు ముచ్చట్లు చెప్పుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో దొడ్డు బియ్యం అందించడంతో సరైన తిండి తినక పోతుంటిమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడంతో కడుపునిండా తింటున్నామని సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి సరితకు కృతజ్ఞతలు తెలిపారు...లిఅనంతరం సరిత మాట్లాడుతూ.....లిపేదవాడి ఇంట్లో సన్నబియ్యంతో అన్నం రుచిని స్వయంగా చూడడం సంతోషంగా ఉందన్నారు.రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, 80 శాతానికి పైగా బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నందిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సప్లయర్ కర్రెప్ప మహాదేవ్ గోకరప్ప గిడ్డప్ప మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వేసవి వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి,

**చిన్నపిల్లలు , వృద్ధులు అవసరమైన జాగ్రత్తలు పాటించాలి,**
**మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు బయట ఎవరూ తిరగవద్దు,**
**ఎండ వేడిని తట్టుకునేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి,**
**వడదెబ్బ కు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి)సోమవారం నాడు జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఆరోగ్య శాఖ వారు నిర్వహించిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవసహాయంలతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వేసవికాలం ప్రారంభమై జిల్లాలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరం ఉంటే తప్ప బయటకు వెళ్లకూడదని పేర్కొన్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు ఎండలోకి వెళ్లకుండా చూడాలని సూచించారు.ప్రజలు తరచుగా నీరు తాగాలని, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని, వదులు మరియు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఎండలో చెప్పులు వేసుకుని నడవాలని, తువాలు లేదా గొడుగులను ఉపయోగించాలని వివరించారు.

మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు వేడి తీవ్రంగా ఉంటుందని, ఆ సమయంలో ప్రయాణాలు నివారించాలని తెలిపారు. అల్కహాల్, టీ, కాఫీ, శీతల పానీయాలను తక్కువగా తీసుకోవాలని, అధిక మాంసకృత్తులు కలిగిన ఆహార పదార్థాలను నివారించాలని సూచించారు. ఎండ కారణంగా అస్వస్థతకు గురైనవారు వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య సహాయం పొందాలని సూచించారు. వడదెబ్బలకు తగిన ప్రథమ చికిత్స త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్సా కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల్లో అంబులెన్సులు, వైద్య బృందాలు సిద్ధంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని, వడగాల్పుల నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని, వైద్య అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా తాగునీటి వసతి ఏర్పాటు చేయవలెను. ఉపాధి హామీ, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి, పనుల నిర్వహణ సమయంలో అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని తెలిపారు.,

రైతులు ,వ్యవసాయ కూలీలు, ఇండ్ల నిర్మాణం చేసే చోట ,పనిచేసే ప్రదేశాలలో తప్పనిసరిగా నీడ వసతి ఏర్పాటు చేయాలని తెలియజేశారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్రఖని రైల్వే స్టేషన్ లో రైళ్ళ నిలుపుదల కొరకు భాజపా నాయకుల వినతి పత్రం



రామకృష్ణాపూర్/ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి)క్యాతనపల్లి పరిధిలోని రవీంద్రఖని రైల్వే స్టేషన్లో (బల్లార్ష నుండి కాజిపేట్ ) కాజిపేట్ నుండి బల్లార్ష )ట్రైన్ నెంబర్ 17035%ఙ% 17036రవీంద్రఖనిలో, అండమాన్ – చెన్నై ఎక్స్‌ప్రెస్(16032%ఙ16031) %నూతనంగా బల్లార్ష జంక్షన్ నుండి కాగజనగర్ తిరుపతి వరకు వెళ్లే ట్రైన్ రవీంద్రఖని రైల్వే స్టేషన్లో నిలుపుదల కోసం, రైల్వే స్టేషన్ లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలనీ మంచిర్యాల రైల్వే కమర్షియల్ ఇన్స్పెక్టర్ కి అరుముళ్ల పోశం ఆధ్వర్యంలో భాజపా నాయకులు మెమోరండంఇవ్వడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో రామకృష్ణపూర్ పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్,బంగారి వేణుగోపాల్, శెట్టి రమేష్ పాల్గొన్నారు.

## గట్టు మండలంలో కొన్నిగ్రామాలలోనాణ్యత లోపించిన సిసి రోడ్ల నిర్మాణం



గద్వాల ఏప్రిల్07వుదయం ప్రతినిధి): గట్టు మండల పరిధిలో గట్టు మాచర్ల ఇందువాసి మల్లంపల్లి రాయపురం అంతంపల్లి చాగదోన బోయిలగుడం ముచ్చోనిపల్లి గొర్లఖాన్ దొడ్డి 2024 25 సంవత్సరం నందు ఎన్ ఆర్ ఈ జి ఎస్ కింద సిసి రోడ్ల నిర్మాణం మార్చి నెలలో చేపట్టారు ఈ రోడ్ల నిర్మాణం నాణ్యత పాటించకుండా తక్కువ సిమెంట్ తో డస్ట్ తో ఎక్కువ పర్సంటేజ్ 12 ఎంఎం మెటల్ కలిపి వేసినారు ఈ సిసి రోడ్ల నిర్మాణం కోసం సంబంధిత గ్రామాల కూలీలను ఉపయోగించకుండా యంత్రాలతో ఈ నిర్మాణం చేపట్టారు సంబంధిత ఇంజనీర్ అధికారులకు దృష్టికి తీసుకొచ్చిన వారు మాట్లాడుతూ మా విజ్ఞప్తిని లెక్కచేయకుండా కాంట్రాక్టర్ తో అవినీతికి పాల్పడుతున్నారు ఇట్టి విషయాన్ని దయచేసి విజిలెన్స్ ద్వారా విచారణ చేయించి రోడ్లమీద నాణ్యతను ఏవిధంగా ఉన్నాయో పరిశీలించి కాంటాక్ట్ అధికారులపై చర్యలు తీసుకోగలరు అని సోమవారం రోజు జరిగిన ప్రజావాణిలో అంతంపల్లి ఆంజనేయులు వీరేష్ మల్దకల్ గోవిందు కలెక్టర్ కూ ఫిర్యాదు చేయడం జరిగినది

# సజావుగా టెన్త్ మూల్యాంకనం ప్రారంభం,

**మొదటి రోజు 7018 జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి – డీఈఓ రమేష్ కుమార్**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి)జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పేపర్ల మూల్యాంకనం సోమవారం ప్రారంభమైందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైన జవాబు పత్రాల మూల్యాంకనమును 25 తరగతి గదుల్లో ఈ ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

మొత్తం 384 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు,64 మంది చీఫ్ ఎగ్జామినర్లు,130 మంది, స్పెషల్ అసిటెంట్లు,50 మందిని అదనంగా పరీక్ష పేపర్ల దిద్దుబాటు ప్రక్రియలో నిమగమయ్యారని డిఇఓ తెలిపారు.నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలు చెందిన సబ్జెక్ట ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. వీరందరూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చిన సుమారు 1,34,461 విద్యార్థుల పేపర్లు ఈనెల 15వ తేదీ నాటికి దిద్దాల్సివుంటుందని ఆయన తెలిపారు. డిఇఓ స్పాట్ కేంద్రాన్ని పరిశీలించి మూల్యాంకనం జరుగుతున్న పరిశీలించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను కల్పించినట్లు డిఇఓ తెలిపారు.సోమవారం తొలిరోజు రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 913, హిందీ 1044, ఇంగ్లీష్ 634, లెక్కలు 1043, ఫిజికల్ సైన్స్ 1464, బయోసైన్స్ 843, సోషల్ 1077 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు డిఇఒ డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. తొలిరోజు మొత్తం 7018 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు తెలిపారు.ప్రతి ఉపాధ్యాయుడికి రోజుకు 40 పేపర్లను మాత్రమే దిద్దేందుకు వీలు ఉంటుందని తెలిపారు.

అత్యంత పకడ్బందీగా జాగ్రత్తగా మూల్యాంకన కార్యక్రమాన్ని జిల్లాలో సజావుగా పూర్తి చేయాలని ఉపాధ్యాయులను డిఇఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఏసి రాజశేఖర్ రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రాలుగా. పటాన్చెరు చెరువులు 10 కోట్ల 78 లక్షల రూపాయలతో పటాన్చెరు తిమ్మక్క చెరువు, ముత్తంగి ఎంక చెరువుల అభివృద్ధి,సుందరీకరణ పనులకు శంకుస్థాపన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ ఏప్రిల్07వుదయం ప్రతినిధి): పటాన్చెరు డివిజన్ పరిధిలోని తిమ్మక్క చెరువు, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామ పరిధిలోని ఎంక చెరువులను హెచ్ఎండిఏ ద్వారా 10 కోట్ల 78 కోట్ల లక్షల రూపాయలతో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి రెండు చెరువుల వద్ద సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు, ముత్తంగి పరిధిలో ప్రజలకు ఆహ్లాద కేంద్రాలుగా ఉండేందుకు చెరువులను సుందరీకరణ చేపడుతున్నామని తెలిపారు. ప్రతి చెరువు కట్ట పైన సెంట్రల్ లైటింగ్ సిస్టం, గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునేందుకు పార్క్, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అతి త్వరలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నిధులు సరిపోని పక్షంలో సి ఎస్ ఆర్ ద్వారా మరిన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, హెచ్ఎండిఏ చెరువుల విభాగం డి ఈ రామకృష్ణ, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, తెల్లాపూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ పటాన్చెరువు పట్టణ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, సిల్వేరి శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, కిట్టు, రామకృష్ణ, యాదయ్య, ప్రభాకర్ గుప్తా, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, అంజాద్,

# కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర... ఏఈఓ ఝాన్సీ:

**నాబార్డ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు**



తుంగతుర్తి/ శాలిగౌరారం, ఏప్రిల్ 7, (వుదయం ప్రతినిధి):నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని రామగిరి గ్రామంలో నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ)ఝాన్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులు పొందవచ్చని, తేమశాతం 17 లోపు ఉండాలని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. అనంతరం రైతు ఉత్పత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు నిమ్మల కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ.. రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కీర్తి, మాజీ సర్పంచ్ బండారు శంకర్ గౌడ్, బొడ్డు అవిలయ్య, చిర్రబోయిన నరసయ్య, నిమ్మల మల్లయ్య, సత్తెనపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, స్తంభాల ఏర్పాటు

నిర్మల్, ఏప్రిల్07వుదయం ప్రతినిధి): పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం పరిసరాలలో ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ స్తంభాలను కూడా మార్చడం జరిగింది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్, సాగర్ కాలనీ, బర్కత్ పుర తదితర ప్రాంతాలలో ఎదురవుతున్న లోవ్లేజ్ సమస్యను తీర్చడానికి ఏర్పాట్లు చేసినట్లు రవి కిరణ్ సోమవారం తెలిపారు. సుమారు మూడు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేసి ఈ పనులను చేసినట్లు తెలిపారు.

## రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలను అడ్డుకునేది కాంగ్రెస్

ముథోల్, ఏప్రిల్07వుదయం ప్రతినిధి): ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని డీసీసీ అధ్యక్షులు కే. శ్రీహరి రావు పేర్కొన్నారు. సోమవారం ముథోల్ మండలంలోని మాంజ్రీలో ఆయన పాల్గొని శివాజీ, మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నదని దానిని ఆపే సత్తా ఒక కాంగ్రెస్ కే ఉందని తెలిపారు.

# శ్రీ రాముని సేవలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్



బూర్గంపహాడ్ ఏప్రిల్ 7(వుదయం ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ రాముని సేవలోమదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ (స్వచ్ఛంద సంస్థ సేవా)నిర్వాహకులు మాగంటి వెంకటేశ్వర్రావు భద్రాచలంలో జరిగిన శ్రీ సీతారామ కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు తమ సంస్థ ద్వారా సుమారు 30వేల రూపాయల విలువగల మినరల్ వాటర్ ప్యాకెట్లను, మజ్జిగ ప్యాకెట్లను మిషన్ భగీరథ డి. ఈ, ఏ. ఈ లకు వాటిని అందించారు. సీతారామ కళ్యాణం అనంతరం తిరుగు ప్రయాణం అయిన భక్తులకు బూర్గంపహాడ్ మండలం సారపాక పెట్రోల్ బన్కు ఏరియాలో గల ప్రెస్‌క్లబ్, మీడియా ఆఫీస్ నందు బెల్లం పానకం, మజ్జిగను భక్తులకు పంపిణీ చేసారు ఈ సందర్భంగా సామా జిక సేవలతోపాటు ఇటు వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అధికారులు భక్తులు స్థానికులు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సారపాక ప్రెస్ క్లబ్ శివ శారదా వలదాసు సాలయ్య యన్ జోజి ఐ రాము శ్రీను స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడాలి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్..



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి)జై బాపు,జై బీమ్,జై సంవిధాన్, కార్యక్రమాన్ని డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో ప్రారంభించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగాన్ని కాపాడాలంటూ కాంగ్రెస్ నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు.. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ.. బిజెపి పార్టీ భారత రాజ్యాంగాన్ని కూని చేస్తూ రాజ్యాంగ విలువలను మంట కలుపుతుంది అన్నారు.. స్వాతంత్రం సిద్ధించిన తరుణంలో దేశానికి ఎన్నో సేవలు కాంగ్రెస్ పార్టీ మహా నాయకులు అందించారు చెప్పారు.. కేసిఆర్ కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది అనడం విడ్డూరంగా ఉందన్నారు.. డోర్నకల్ నియోజకవర్గంలో 150, కొట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, కాలా రవీందర్ రెడ్డి, కాసం శేఖర్, తాళ్లూరి హనుమ, మండల అధ్యక్షుడు జగదీష్, మాజీ సర్పంచ్ రాంప్రసాద్, మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా, సొసైటీ వైస్ చైర్మన్ శెట్టి వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ తేజావతి వెంకన్న, ఆంగోతి వెంకన్న, మాజీ సర్పంచ్ రాయల వెంకటేశ్వర్లు ,గండు బాబు, అఫ్జల్, గ్రామర్ పార్టీ అధ్యక్షుడు శీను, సురేష్, కళ్యాణ్, రాము, బండ్ల వెంకన్న, కాంగ్రెస్ యువజన నాయకులు దాసరి నాని మండల అధ్యక్షుడు యూత్ బత్తుల రాజు, అనిల్, ఉదయ్ , అఖిల్, తదితరులు పాల్గొన్నారు

## అన్న సత్రంలో స్టీల్ ప్లేట్ల అందజేత

హుజూరాబాద్, ఏప్రిల్07వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు కాలేశ్వరంలోని శ్రీ కాలేశ్వరముక్తేశ్వర స్వామి దేవస్థానం నిత్య అన్నదాన సత్రంలో భక్తులు భోజనం చేయుటకు 50 స్టీల్ ప్లేట్లను అన్న సత్రం ఇన్చార్జి ఈ సాయి తేజకు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి. దుర్గయ్య, జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప కాలనీలో నీటి సమస్య

మానకొండూరు, ఏప్రిల్07వుదయం ప్రతినిధి): గత 15 రోజుల నుండి మిషన్ భగీరథ డ్రింకింగ్ వాటర్ పైపు లైన్ పగిలింది. కాలనీ పంపు ఆపరేటర్ కి చెప్పిన పట్టించుకోవడం లేదు.

కొత్తపల్లి మండలం చింతకుంట రాజీవ్ గృహకల్ప సైట్ –119 బ్లాక్ దగ్గర గత 15 రోజుల నుండి మిషన్ భగీరథ డ్రింకింగ్ వాటర్ రావడంలేదు. పైపు లైన్ పగిలింది అని కాలనీ పంపు ఆపరేటర్ కి చెప్పిన పట్టించుకోవడం లేదు.

కావున అతని పై చర్య తీసుకొని ఇట్టి లీకేజీ పైపుని బాగు చేపించాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

# లక్షెట్టిపేట ఎస్సైగా సురేష్ బాధ్యతలు స్వీకరణ



లక్షెట్టిపేట, ఏప్రిల్ 7 (వుదయం ప్రతినిధి): పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా జి. సురేష్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన సతీష్ కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మండలం లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ గుంజేడు ముసలమ్మా ఆలయం లో ఘనంగా పెళ్లి రోజు వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన సెక్రెటరీ కుంజ సూర్య - కుసుమాంజలి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు**



కొత్తగూడ ఏప్రిల్ 7(వుదయం ప్రతినిధి ):తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క కుమారుడు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన సెక్రెటరీ కుంజ కుసుమాంజలి సూర్యపెళ్లిరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు బోయనేని ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గుంజేడు ముసలమ్మ ఆలయంలో కుంజ కుసుమాంజలి -సూర్య దంపతుల పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తేజవత్ దేశ్యా నాయక్, యాదగిరి కిరణ్ కూమార్, భూక్య రాజు భూక్య సురేష్,మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద దళితుని మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహణ.

**అన్నీ తానై అభయమిచ్చిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి .**



ఏప్రిల్ 7 భూపాలపల్లి వుదయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం గొల్లబుద్ధారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మెండే లచ్చయ్య కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడం జరిగింది. కనీసం వారికి ఉండడానికి ఇల్లు లేదు తినడానికి తిండి లేదు గుడిసె పై కవర్లు కప్పుకొని ఉంటున్నారు లచ్చయ్య చనిపోవడంతో వారి కుటుంబం దగ్గర అతని అంతక్రియలు చేయడానికి కూడా డబ్బులు లేకపోవడంతో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి ఏడుస్తూ వారి పరిస్థితి చెప్పడంతో వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి టీం సభ్యులతో కలసి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి నేను ఉన్నాననే భరోసా కల్పించి మెండే లచ్చయ్య అంతక్రియలు తన సొంత ఖర్చులతో జరిపించడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని వారి కూతురి చదువు విషయంలో గానీ భవిష్యత్తులో పెళ్లి విషయంలో గానీ అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కనిపించారు..... అలాగే ఈ కార్యక్రమంలో ఆ ఊరిలోని పెద్దలు పాల్గొని అయిలి మారుతీ ని అభినందించారు.

# వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలి..... కోదాడ ముస్లిం నేతలు



కోదాడ, ఏప్రిల్ 7(వుదయం):ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశంలో వక్ఫ్ బోర్డ్ బిల్ ను రద్దు చేసి ప్రవేశపెట్టిన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలనీ, కోదాడ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు శాంతియుత నిరసన తెలియజేశారు. విజయవాడ-హైదరాబాద్ రహదారి పక్కన దుర్గాపురం వై జంక్షన్ లో శాంతియుత నిరసన తెలిపారు.తమను ఇబ్బందులకు గురి చేయవద్దని గత కాలంలో ముస్లిం లు నవాబ్ లని నేడు చాలా మంది గరీబ్ లు ఉన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో, పెద్ద మసీద్ అధ్యక్షులు మహమ్మద్ సాబ్, కౌన్సిలర్లు షాబుద్దీన్, షమీ, మదార్, కాజా బషీర్, ఖాలీద్ ,ఇమ్రాన్ ఖాన్, భషీర్, బాజాన్ ,మైముద్ ఇతర ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జానకీరాముల కళ్యాణ మహోత్సవం

చొప్పదండి, ఏప్రిల్07వుదయం (ప్రతినిధి): చొప్పదండి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ భక్తాంజనేయ దేవాలయంలో జానకీరాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వివేకానంద యూత్ క్లబ్, ఆలయ కమిటీ, భక్త సమాజం ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తన్మయత్వం పొందారు.

# కష్టాల్లో ఉన్న స్నేహితునికి సహాయం..



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి)డోర్నకల్ మండలం గొల్లచెర్ల గ్రామం స్నేహనికన్న మిన్న లోకాన ఏది లేదురా అని ఓ కవి చెప్పిన అక్షర సత్యని నిజం చేసినా మొహమ్మద్ జానిమియా.. డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలో మొహమ్మద్ జానీమియా చిన్ననాటి స్నేహితుడు చెరుకుపల్లి శ్రీను, విద్యుత్ షాక్ తో ఇంట్లో ఉన్న విలువైన సామాన్లు అగ్నికి ఆహుతి కావడంతో సోషల్ మీడియా తెలుసుకున్న మహమ్మద్ జానిమియా,తన సోదరులతో హైదరాబాద్ నుండి గొల్లచర్ల గ్రామన్నికి వచ్చి, మిత్రుడు చేరుకుపల్లి శీను,ను పరామర్శించారు, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.. నేనున్నానని భరోసా ఇచ్చి బియ్యం నిత్యావసర సరుకులు, కూరగాయలను అందచేశారు..ఈ సందర్భంగా జానిమీయ, మాట్లాడుతూ.. చిన్నతన నా మిత్రుడు చెరుకుపల్లి శ్రీను,నివాసం ఉంటున్న ఇళ్లు విద్యుత్ షాక్ సర్క్యూట్,తో ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు కాలిపోవడం బాధగా ఉందని తెలిపారు.. నా స్నేహితుడికి నా వంతు సహాయంగా దివంగత మా నాన్నగారు మహమ్మద్ అఫ్జల్, పేరు మీదా బియ్యం నిత్యావసర వస్తువులు కూరగాయల అందచేశానని ఇంకా మంచి మనసున్న దాతలు ముందుకు వచ్చి సహాయం అందచేయాలని.. ప్రభుత్వం నష్టపరిహారం అందచేయాలని కోరారు..

# సన్నబియ్యం పథకం లబ్ధిదారులతో సహ పంక్తి భోజనం చేసిన కోదాడ మాజీ సర్పంచ్



కోదాడ టౌన్ ఏప్రిల్ 7(వుదయం) తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని డిసిసి ఉపాధ్యక్షులు కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో సహపంక్తి భోజనాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ ఎన్నో పథకాలను తీసుకువచ్చి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. రైతు భరోసా, బోనస్ పథకాలతోపాటు దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకం అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యడవెల్లి బాల్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ తోట శ్రీను, హనుమంతరావు, కంపాటి శ్రీనివాస్, కాళిదాసు వెంకటరత్నం, పాలూరి సత్యనారాయణ, గుండెల సూర్యనారాయణ, కొవ్వూరి వెంకట్రావు, యాకోబు, కంబాల ప్రసాద్, కొమ్ము వెంకటేష్, సన్నీరు మురళి, చింతలపాటి శేఖర్, పొనుగోటి సైదులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపురం ఋణం తీర్చుకుందాం

**జన్మభూమి కోసం పుతుంభాక రామ సీతమ్మ పేరు మీద హాస్పటల్ భవన నిర్మాణం కుటుంబికులుచే భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం**



మధిర ఏప్రిల్ 7 (వుదయం ప్రతినిధి) పుట్టిన పురిటి గడ్డ ఋణం తీర్చు కుందాం అని మధిర మండలం మహా దేవపురం గ్రామ నివాసులు విశ్రాంతి ప్రిన్సిపాల్ పుతుంభక సుభాష్ అన్నారు. సోమవారం ఉదయం మహాదేవపురం గ్రామంలో పుతుంభక వారి వీధిలో సుభాష్ తల్లి స్వర్గీయ పుతుంభక రామ సీతమ్మ బర్త పుతుంభక పురుషోత్తం పేరు మీద గా వారి కుటుంబం సభ్యులు తమ స్వంత స్థలం ఐదు సెంట్లు మహా దేవపురం పల్లె దావఖన నూతన భవనానికి సబ్ సెంటర్ బిల్డింగ్ నిమిత్తం ఉచితంగా వారే భవన నిర్మాణం చేపట్టు టకు ముందుకు వచ్చి సోమవారం రోజు వారి కుటుంభ సభ్యులు చేతులు మీదగా భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ భవననిర్మాణం పూర్తయిన తరువాత ఇందాలి పారా మెడికల్ సిబ్బంది తో పాటు ప్రత్యేక వైద్యుడును ఏర్పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున నియమించనున్నట్లు శుభాస్ తెలిపారు. మహా దేవపురం గ్రామ ప్రజలకు పుతుంభాక రామ సీతమ్మ ద్వారా సంపూర్ణ వైద్య సేవలు అందనున్నట్లు తెలియటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పుతుంభాక శ్రీ కృష్ణ ప్రసాద్,డాక్టర్ చావా భాస్కర్ రావు, డాక్టర్ వాసిరెడ్డి శివలింగ ప్రసాద్ పుతుంభక సుభాష్, పార్వతవర్ధని దంపతులు, కాంగ్రెస్ నాయుకులు కర్నాటి రామారావు, పుతుంభక హనుమాంత రావు, రవి కుమార్, గ్రామ పెద్దలు, పీహెచ్ సి దెందుకురు వైద్య లు డాక్టర్ పృథ్వి రాజ్, ఆరోగ్య సిబ్బంది కొండయ్య సత్య వాణి, విజయ్ కుమారి రాహేలు చెల్లెమ్మ అంగన్వాడీ ఐకేపీ జిపి సిబ్బంది పాల్గొన్నారు

# పింగిళి కళాశాలలో సివిల్ సర్వీసెస్ పరీక్షలపై అవగాహనా సదస్సు!

**ప్రొఫెసర్ బి.చంద్రమౌళి**



హనుమకొండ, ఏప్రిల్ 07(వుదయం జిల్లా ప్రతినిధి) : కాంపిటీటివ్ సెల్ మరియు కెరీర్ గైడెన్స్ సెల్, పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (ఎ), వడ్డేపల్లి, హనుమకొండ నందు "పోటీ పరీక్షలు మరియు కెరీర్ ఎంపికలు: విజయ వ్యూహాలు ఉజ్వల భవిష్యత్తు" అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు, ఇందులో విష్ణు ఐఎఎస్ ఆధునిక గురుకుల యుపిఎస్సి ప్రేపరషన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ విష్ణు వర్ధన్, పరిమిత వనరులతో అద్భుతమైన విజయాలు సాధించిన అల్ ఇండియా ర్యాంక్ సింగిల్ డిజిట్ ర్యాంక్ హోల్డర్ల యొక్క స్పూర్తిదాయక విజయగాథలను విద్యార్థులకు తెలియ జేశాడు. . ఆయన ప్రసంగం విద్యార్థులను దృఢ సంకల్పంతో, ఏకాగ్రతతో తమ కలలను సాకారం చేసుకునేలా ప్రేరేపించింది. ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా ఛేదించాలనే దానిపై సవివరమైన రూట్ మ్యాప్ ను విద్యార్థులకు అందించారు. అతని మార్గదర్శకత్వం వ్యూహాత్మక ప్రణాళిక, స్థిరమైన కృషి మరియు అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పింగిలి కళాశాల కు మద్దతుగా, విష్ణు కళాశాల లైబ్రరీకి విలువైన పుస్తకాలను ఉచితంగా అందించారు. రాబోయే స్కాలర్‌షిప్ పరీక్ష గురించి విష్ణు విద్యార్థులకు అవగాహన కల్పించారు, మెరిట్ అభ్యర్థికి 100% ఉచిత కోచింగ్ ఇవ్వబడుతుందని వివరించారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. బి. చంద్రమౌళి విద్యార్థులను ఉత్తమ అవకాశాలను అన్వేషించడానికి ప్రేరేపిస్తూ, విద్యార్థులకు అవసరమైన అధ్యయన సామగ్రిని అందిస్తామని ఆయన అన్నారు. భవిష్యత్తులో విష్ణు వర్ధన్ నుండి విస్తృత సహకారం అందించాలని కోరారు. వీలైనంత త్వరగా కళాశాలలో సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు ఉచిత కోచింగ్ నిర్వహించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. వంద మందికి పైగా విద్యార్థులు ఈ సెమినార్‌లో చురుకుగా పాల్గొని సెషన్ ముగింపులో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పాల్గొన్న వారందరికీ వారి ప్రిపరేషన్ కోసం ఉచిత కరెంట్ అఫైర్స్ పిడిఎఫ్ ను ఉచితంగా అందిస్తానని చెప్పారు.

క్యారియర్ గైడెన్స్ కన్వీనర్ జె. లకన్ సింగ్ ఈ అవకాశాన్ని వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రేరేపించారు. వైస్ ప్రిన్సిపాల్ జి. సుహాసిని విద్యార్థులనుప్రోత్సహించారు. మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ జి. రేణుక, కో-కన్వీనర్ అవగాహన కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలోఫ్యాకల్టీ సభ్యులు డా. బి. మహిత, కె. వైష్ణవి %ద% సిహెచ్. నవ్యభాను, బి.సంతోషి, లైబ్రేరియన్ ఉగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# "జై బాపు".. "జై భీం".. "జై సంవిధాన్ అభియాన్" మండల కోఆర్డినేటర్.. "భూపతి వెంకన్న"



తుంగతుర్తి/ శాలిగౌరారం, ఏప్రిల్ 7, (వుదయం ప్రతినిధి): జై బాబు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్ శాలిగౌరారం మండల కోఆర్డినేటర్ గా భూపతి వెంకన్న నియమితులైన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నేతృత్వంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో భారతదేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భారత రాజ్యాంగం పట్ల బీజేపీ చేస్తున్న విష ప్రచారం రాజ్యాంగాన్నే మార్చాలనే ధోరణితో ఉన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు మనమందరం కంకణబద్ధులై ఉండాలన్నారు. జాతీయ నాయకుల సూచనలను, మండల కోఆర్డినేటర్ అమలు చేసే కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ కు అండగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి,పాదూరి శంకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్, నరిగ నరసింహ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఎర్ర చైతన్య కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ,గూని వెంకటయ్య జిల్లా కార్యదర్శి, గైగుల్ల అవిలయ్య మార్కెట్ డైరెక్టర్, పడాల రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బోడ అరుణ్ కుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, బొల్లి కొండ గణేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ,వేముల గోపీనాథ్ మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి..

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**



పరకాల ఏప్రిల్ 7 (వుదయం ప్రతినిధి): నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంత చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికోరారు. సోమవారం పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో వారు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.

. ఈ నెల 27 నిర్వహించే రజతోత్సవ సభ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభం కానున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అనితేలిపోయిందన్నారు. ప్రజలుకూడ కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని గ్రహించారు. ప్రజలకు భయపడే స్థానిక సంస్థ ఎన్నికలకు నిర్వహించలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. రజతోత్సవ సభకు నియోజకవర్గం నుండి 25వేల మంది పార్టీ శ్రేణులు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఆ సభను ఉద్దేశించే నేడు పరకాల పట్టణ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. వార్డుల వారిగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ నాయకులు కొంత కాలం ఓపిగ్గా ఉండాలన్నారు. రానున్న రోజులు బిఆర్ఎస్ పార్టీవేనని అన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడాల్సింది లేదన్నారు. మీకు అండగా నేనుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మాజీ కౌన్సిలర్లు,మాజీ మార్కెట్ చైర్మన్లు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలి

**సీతాఫల్మండి లొ జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ**



సికింద్రాబాద్ ఏప్రిల్07వుదయం (ప్రతినిధి): సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యంగౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల పరిస్థితి నేడు ఆగమ్యగోచరంగా మారిందని,

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమం కు ఫోటో, వీడియో,ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయం చేయాలని కోరారు. ఏప్రిల్ 13వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, టి యు జేఏసీ సెక్రెటరీ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, చర్చల చంద్రన్న ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు బ్రహ్మం, చికోటి శ్రీనివాస్, భాస్కర్, సాక్షి శ్రీనివాస్, మహేందర్, మున్నూరు చందు,కల్పన కే రాజేంద్రప్రసాద్, యశ్వంత్ (నాని) మద్దెర్ల కిరణ్, యార్వ.నరేష్, గిరి గౌడ్, మాణిక్యం, శ్యామ్, శ్రీనివాస్ గౌడ్ ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్షులు వేదిక డోలక్ యాదగిరి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# టై బెల్టు టి షర్ట్స్ షూస్ పంపిణీ.!

**- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



వరంగల్ /రాయపర్తి ఏప్రిల్ 7 (వుదయం ప్రతినిధి) : మండలం ఊకల్0 గ్రామంలో ప్రభుత్వ పాఠశాల 90 మంది విద్యార్థులకుఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీలు జినుగు అనిమి రెడ్డి, నాగపురి రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాదుల అరుణ, అనిత, ఉపాధ్యాయులు సంకూరి రాజు , నాగేశ్వరరావు సరిత సంధ్య శ్రీనివాస్ ,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,గారె నర్సయ్య, ఐత రామ్ చందర్, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, చిల్వేర్ సాయి గౌడ్, చందు రామ్, కోలా సంపత్, ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, నేతవత్ శ్రీధర్,స్థానిక నాయకులు పోలేపాక బిక్షపతి, పాము మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

**-మాజీ మేయర్ జక్క. వెంకట్ రెడ్డి.**



మేడిపల్లి ఏప్రిల్07వుదయం ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేవ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని, సేవ్ హాస్పిటల్ నందు కార్డియాలజీ, యూరాలాజీ,న్యూరాలాజీ,జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ,పీడియాట్రిక్స్ మొదలైన సేవలు తక్కువ ధరలకే సామాన్యులకు అందుబాటులో ఉన్నాయని ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని హాస్పిటల్ ఎం.డి సామ రాజి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని.. తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చున్నారు.ఇలాంటి వైద్య శిబిరాలు తరచూ ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న సేవ్ హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి,మాస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలి...

**: కాంగ్రెస్:ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి**




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7,(వుదయం ప్రతినిధి)ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి, 131 డివిజన్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు ఎండి జాకీర్ అధ్వర్యంలో కుత్బుల్లాపూర్ డివిజన్ లోని చింతల్ బస్సు స్టాప్ నుండి ద్వారకా నగర్, మార్కెట్ యార్డ్, కాకతీయ నగర్, మాణిక్య నగర్, అంబేద్కర్ నగర్, శ్రీనివాస్ నగర్, సంజీవయ్య నగర్, రామ కృష్ణ నగర్, బాపు నగర్, శ్రీ రామ్ నగర్, పద్మ నగర్ ఫేస్ -2 వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పి కొట్టాలని, జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ రచయిత అంబేద్కర్ త్యాగాలను తెలియచేస్తు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే ఈ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి,131 డివిజన్ మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, రాధ కృష్ణ, పెంటయ్య ముదిరాజ్ సిద్దయ్య, 131 డివిజన్ మహిళ అధ్యక్షురాలు సుజాత, మహిళా నాయకులు అశ్విని, సుజాత, హేమావతి, సంగీత, అంకిత, లత, శ్రీను, జ్యోతి, అగమ్య, వీరేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయూతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం.

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అద్యక్ష,కార్యదర్శులు రాజిరెడ్డి,సుధాకర్.**



పరకాల ఏప్రిల్ 7 (వుదయం ప్రతినిధి): ఐజేయూ అనుబంధ టియుడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధ్యమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పరకాలలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో గల ఉద్యోగుల విశ్రాంతి భవనంలో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమే నని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టిన ఘనత ఈ సంఘానికే ఉందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారీ, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా కృషి చేస్తామని చెప్పారు.ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని, ప్రతి జర్నలిస్టు ఐజేయూ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్,

కార్యవర్గ సభ్యులు గడ్డం బాలరాజు,అల్లె రామారావు,ముదిగిరి ఓదెలు, తాళ్ల రవి, నాయకులు బొజ్జం శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో46, దరఖాస్తులు,

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి)ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా, వాటిని ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. అమరేందర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, . జిల్లా ప్రజావాణిలో నమోదయ్యే ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి సమస్యలపై అధికారులు ఎల్లప్పుడూ స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు సరైన సమాచారం అందించాల్సిన బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ మొత్తం 46, దరఖాస్తులను సమర్పించారు. ఈ దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 37 ఫిర్యాదులు

**జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



గద్వాల ఏప్రిల్ 7 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (37) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 27న వరంగల్లో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్**



కోదాడ టౌన్ ఏప్రిల్ 7(వుదయం) ఈ నెల 27 న వరంగల్ లో జరిగే బీ ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశం లో అన్నారు. గోడ పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రభుత్వంపై వ్యతిరేక తను వరంగల్ సభ వేదికగా ఎండగడతామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వానకాలం పంటకు రైతుబంధు వేయకుండా 13 వేల కోట్లు ఎగ్గొట్టిందని అన్నారు. హైడ్రా పేరుతో పేద ప్రజల జీవితాలు నాశనం చేసి భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడని మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు అన్నారు.కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో పంట పొలాలు నీరు లేక ఎండిపోతుంటే నీటిపారుదల శాఖ మంత్రి గాలి మోటర్ లో తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత, మాజీ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి ,ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చిన స్త్రీనిధి ఉద్యోగ నాయకులు



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి)
ప్రభుత్వం వివిధ శాఖలలో తొలగించిన రిటైర్డ్ ఉద్యోగులలో ఎవరిని తిరిగి తీసుకోకుండా ప్రభుత్వానికి సూచించాలని కోరుతూ స్త్రీనిధి ఉద్యోగ సంఘ%శీ% నాయకులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే కూన%శీ%నేనీ సాంబశివరావు ను కలిసి వినతి పత్రం సమర్పించారు .స్త్రీనిధి సమాఖ్యలో టెర్మినేట్ కాబడిన మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి తిరిగి కొనసాగేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని సంస్థలో 14 సంవత్సరాలుగా ఆయన ఎండిగా కొనసాగుతున్నారని ఆయనపై పలు ఆరోపణల నేపథ్యంలో వేసిన ఎంక్వయిరీ ని అడ్డుకొని తిరిగి రెన్యువల్ తెచ్చుకున్నారని, ఇటీవల తొలగించిన రిటైర్డ్ ఉద్యోగులలో విద్యాసాగర్ రెడ్డి కూడా టర్మినేట్ చేయబడినప్పటికీ సంస్థ బాధ్యతలు పూర్తిస్థాయిలో వేరొకరికి అప్పగించకపోవడం, తిరిగి కొనసాగేందుకు ఆయన ప్రయత్నాలు కొనసాగిస్తున్న నేపథ్యం లో ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారని విద్యాసాగర్ రెడ్డి రెన్యువల్ కు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా 5000 కోట్ల స్త్రీనిధి సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్ గా ఐఏఎస్ స్థాయి అధికారికి పూర్తి స్థాయి బాధ్యతలు అప్పజెప్పేలా ప్రభుత్వానికి సూచించడంతోపాటు స్త్రీనిది ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో మద్దతుగా నిలవాలని స్త్రీనిధి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగపూర్ రాము,ఉద్యోగులు కేంద్రమంత్రి ,ఎమ్మెల్యేను కోరారు.

# దివ్యాంగులు తమ హక్కులను పొందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి

**డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏసిపి శ్రీరామ్ఆర్య**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి)రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు సోమవారం నాడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ పీజీ కాలేజ్ నందు నిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ టు పర్సన్స్ విత్ మెంటల్ ఇల్నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబులిటీస్ స్కీం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాడిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏసిపి శ్రీరామ్ఆర్య హాజరై మాట్లాడుతూ దివ్యాంగులు తమ హక్కులు పొందే విధంగా కేంద్ర రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు సామర్థ్యాన్ని పెంచుకొనుటకు పరిస్థితులు కల్పించాలని వైకల్యం కారణంగా తక్కువ చూపు చూడరాదని వ్యక్తిగత స్వేచ్ఛను హరించరాదని అనువైన వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు వైకల్యం గల వ్యక్తులను ఏ పద్ధతిలోనైనా హింసించడం క్రూరంగా ప్రవర్తించడం అనుమతి లేకుండా పరిశోధనలు చేయడం దాడి చేయడం బెదిరించడం ఆహారం ఇవ్వకపోవడం లైంగికంగా వేధించడం వంటి చర్యలు ఎవరైనా చేసినట్లయితే వారికి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని అదేవిధంగా 50 వేల నుంచి ఐదు లక్షల వరకు జరిమానా విధించబడుతుందని అన్నారు తల్లిదండ్రుల నుండి కుటుంబ సభ్యుల నుండి దివ్యాంగులను అకారణంగా విడదీయరాదని ప్రతి వికలాంగుడు ఓటు హక్కు కలిగి ఉంటాడని విద్యాసంస్థల్లో వివక్ష లేకుండా ప్రవేశాలు కల్పించడం అందరితో సమానంగా విద్య వినోదాత్మక అవకాశాలు కల్పించాలని భవనాలు ప్రాంగణం ఇతర వస్తువులన్నింటిని వైకల్యం గల పిల్లలకు అనవుగా అందుబాటులో ఉండునట్లు చూడాలని సంజ్ఞా భాష బ్రెయిలీ లిపిలో అర్హత గల వైకల్యం గల ఉపాధ్యాయులను నియమించాలని వయోజన విద్యానందించి వృత్తి శిక్షణ స్వయం ఉపాధి ఏర్పాటు చేసి వారికి తగిన పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు రుణ సదుపాయం ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని దివ్యాంగులకు కూడా క్రీడా ఉత్సవాలు నిర్వహించి వారి భాగస్వామ్యం కల్పించాలని అన్నారు ఇతర సమస్య లేవైనా ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి రక్షణ పొందాలని అన్నారు ఉచిత న్యాయ సలహాలు కొరకు 15100 కు సంప్రదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై కృష్ణయ్య ఇతర లెక్చరర్స్ లోక్ అదాలత్ నెంబర్ ఎస్ ఆర్ సత్యనారాయణ రావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# లోయర్ మానేరు డ్యాం నీటి విడుదల నిలిపివేత

కరీంనగర్, ఏప్రిల్07వుదయం ప్రతినిధి): కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ నుంచి వచ్చే నీరును నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. కాలువ ద్వారా యాసంగి సాగుకు నీటి విడుదల మార్చి 31 వరకు ఉండగా అదనంగా ఆరు రోజులు ఎక్కువ ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం లోయర్ మానేరు డ్యాంలో 5. 81 టీఎంసీ నీరు మాత్రమే ఉందని, కరీంనగర్ నగరానికి కావలసిన తాగునీటికి ఇబ్బంది కాకుండా దిగువకు నీటి సరఫరాను నిలిపివేసినట్లు తెలిపారు.

# అంతర్జాతీయ క్రీడాకారునికి పోరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం!



వరంగల్/రాయపర్తి ఏప్రిల్ 7 (వుదయం ప్రతినిధి) : మండలం మైలారం గ్రామంలో ఆసియా పారా త్రో బాల్ చాంపియన్షిప్ 8 దేశాలతో కంబోడియా లో జరిగినా త్రోబాల్ చాంపియన్షిప్ లో ఇండియా బ్రాంజ్ మెడల్ సాధించి 3వ ప్లేస్ లో నిలిచిన ఇండియన్ పారా త్రో బాల్ చాంపియన్షిప్ కి మైలారం గ్రామానికి చెందిన గాడిపల్లి ప్రశాంత్ ఇండియా బ్రాంజ్ మెడల్ సాధించడంలో దేశం గర్వించే విధంగా రాణించడం జరిగింది. విషయం తెలుసుకు తన ఇంటికి వెళ్లి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పోరపాటు శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానం చేసి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డిఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, గాడిపెల్లి రాములు, చిర్ర దర్గయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం..

జగిత్యాల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి (కరీంనగర్ జగిత్యాల పెద్దపల్లి) జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ద్వారా బ్యాంకింగ్ ఫైనాన్స్ లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు తేదీ 08ఏప్రిల్
వరకు వెబ్ సైట్ www.tgbcstudycircle.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ శిక్షణకు బిసి ఏ బి సికి చెందిన డిగ్రీ పూర్తి చేసి 26 సంవత్సరాల వయసులో ఉన్న అభ్యర్థులు అర్హులనీ అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతంలో 1 లక్ష 50 వేల రూపాయలు పట్టణ ప్రాంతంలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ను తేదీ 12 4 2025 న ఉమ్మడి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తామని తెలిపారు ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మంది అభ్యర్థులను ఎంపిక చేస్తామని సూచించారు శిక్షణ అనంతరం ప్రైవేట్ బ్యాంకుల్లో ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు మరిన్ని వివరాలకు 0878-2268686 నంబర్ ను సంప్రదించాలని సూచించారు

# స్నానానికి వెళ్ళి .. మృత్యు ఒడిలోకి

నిజాంసాగర్, ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి): స్నానం చేసేందుకు వెళ్ళిన ఓ వ్యక్తి అదే నీటిలో మునిగిపోయి మృతిచెందిన ఘటన నిజాంసాగర్ గ్రామంలో చోటు చేసుకుంది. మండలంలోని బంజపల్లి మాంజీరా నది చిన్నపూల్ బ్రిడ్జి వద్ద స్నానం చేసేందుకు వెళ్ళిన నిజాంసాగర్‌కు చెందిన గడ్డం బాగయ్య తండ్రి లచ్చ అదే నీటిలో ప్రమాదవశాత్తు మునిగిపోయి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జర్నలిస్టును పరామర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే

నిజాంసాగర్, ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వుదయం దినపత్రిక జర్నలిస్టు గుర్రపు వెంకటేశంను సోమవారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు వారి స్వగ్రామం మాగికి వెళ్ళి వారి నివాసంలో పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటేశంకు కాలు విరగడంతో ఆయనను పరామర్శించిన ఎమ్మెల్యే మనోధైర్యాన్నిచ్చారు. దీంతోపాటు వైద్యుల సలహాలు, సూచనలు పాటించి త్వరగా ఆరోగ్యవంతునిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గుర్రపు శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, రాజారాం, పండరి, సంతోష్‌రాథోడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, నాయకులు అనీస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు


జనగామ, ఏప్రిల్07వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నల్లెల్ల గ్రామ శివారులోని చెరువు కట్ట పై ఎదురెదురుగా వస్తున్న ఆటో-బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న సిరోలు మండలం సక్రం నాయక్ తండా గ్రామ పంచాయతీకి చెందిన ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించగా, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# రిటైర్డ్ జవాన్ ఆధ్వర్యంలో ఫ్రీ ఆర్మీ కోచింగ్

గజ్వేల్,ఏప్రిల్07వుదయం ప్రతినిధి):గజ్వేల్ పట్టణంలో ఉన్న ఆజాద్ డిఫెన్స్ అకాడమీలో రిటైర్డ్ జవాన్ నీల చంద్రం ఆధ్వర్యంలో ఫ్రీ ఆర్మీ నేవీ కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది. దీనికి గాను 17. 5 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల మధ్య వయసు గల యువతీ, యువకులు, టెన్త్ క్లాస్ పాస్ అయిన అభ్యర్థులు 10 ఏప్రిల్ 2025లోగా ఆన్లైన్ లో అప్లికేషన్ పెట్టుకోవాలని కోరారు. దీనికి గాను ఉద్యోగం వచ్చేంత వరకు ఫ్రీగా కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

### నాగన్ పల్లిలో ఘనంగా బోనాల పండుగ, పల్లకి సేవ కార్యక్రమము

నారాయణఖేడ్,ఏప్రిల్07వుదయం ప్రతినిధి):నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలోని నాగన్ పల్లిలో సోమవారం బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రామ మందిరంలో అఖండ హరినామ సప్తాహం ముగిసింది. ఈ సందర్భంగా గ్రామంలో డప్పు చప్పుల్లతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు బోనాలు తీశారు. శ్రీ సీతారామ చంద్రులు విగ్రహాలకు పల్లకి సేవ నిర్వహించారు. ఆలయంలో వార్కారీ సంప్రదాయం ప్రకారం హరినామ కీర్తనలు భజనలు చేశారు.

# బిజినెస్






## అమూల్ బ్రాండ్ రెవెన్యూ

### లక్ష కోట్ల రూపాయలకు చేరుకోవచ్చు

దేశంలోని ప్రముఖ డెయిరీ బ్రాండ్ అమూల్ రెవెన్యూ ఈ ఆర్థిక సంవత్సరంలో పది శాతం పైగా పెరిగి లక్ష కోట్ల రూపాయలకు చేరుకోవచ్చు. అమూల్ పాలు, అనుబంధ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ ఇందుకు కారణం. గుజరాత్ సహకారర పాల మార్కెటింగ్ సమాఖ్య (జిసి ఎంఎంఎఫ్) తన డెయిరీ ఉత్పత్తులను 'అమూల్' బ్రాండ్ కింద విక్రయిస్తుంటుంది. ఇంకా సంస్థ 16 జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సంఘాలు సొంతంగా స్థానిక జిల్లా మార్కెట్లలో విక్రయిస్తుంటాయి. అమూల్ బ్రాండ్ మొత్తం రెవెన్యూ 202526లో లక్ష కోట్ల రూపాయలకు చేరుకోవచ్చునని, ఇంతకు ముందు సంవత్సరంలో అది సుమారు రూ. 90 వేల కోట్లుగా ఉందని జిసిఎంఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ జయేన్ మెహతా 'పిటిఐ' ఇంటర్వ్యూలో చెప్పారు. 'జిసిఎంఎంఎఫ్‌లో మేము ఈ ఆర్థిక సంవత్సరంలో 14 శాతం వృద్ధితో రూ. 75 వేల కోట్లకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని మెహతా డిమాండ్ వృద్ధిని ఊహిస్తూ చెప్పారు. 18 సభ్య సంఘాల ద్వారా అమూల్ ఉత్పత్తుల సరాసరి మార్కెటింగ్ నుంచి టర్నోవర్ ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ. 25 వేల కోట్లుగా ఉంటుంది. దీనితో మొత్తం రెవెన్యూ లక్ష కోట్ల రూపాయలకు చేరుతుంది

## మాంద్యానికి ట్రంప్ ఆజ్యం

### జెపి మోర్గాన్ అంచనా



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించనున్నారని అంతర్జాతీయ సంస్థలు గగ్గోలు పెడుతోన్నాయి. వాణిజ్య యుద్ధానికి తెర లేపి ఇప్పటికే స్టాక్ మార్కెట్లను కుప్పకులేలా చేసిన ట్రంప్ విధానాలు మరిన్ని ప్రమాదాలను సృష్టించనుందని హెచ్చరిస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఏడాది చివరి నాటికి ఆర్థిక మాంద్యం చుట్టుముట్టనుందని భావిస్తున్నాయి. ట్రంప్ టారిఫ్ చర్యలు ప్రపంచాన్ని ఆర్థిక మాంద్యంలోకి నెట్టబోతున్నాయని దిగ్గజ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జెపి మోర్గాన్ విశ్లేషించింది. ట్రంప్ చర్యల వల్ల అమెరికాలో మాంద్యం వచ్చే అవకాశం 60 శాతానికి చేరుకుందని అంచనా వేసింది. దీంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఈ ఏడాది చివరి నాటికి మాంద్యంలోకి ప్రవేశించే అవకాశం ఉందని విశ్లేషించింది. సంక్షోభం రావడానికి గతంలో 40 శాతం అవకాశాలుండగా.. ఇది ఇప్పుడు 60 శాతానికి చేరిందని పేర్కొంది. యూఎస్ వాణిజ్య యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అతిపెద్ద ప్రమాదంగా మారిందని తెలిపింది. ఈ పరిణామాలు స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)పై తీవ్ర పరిణామాన్ని చూపే అవకాశం ఉందని జెపి మోర్గాన్ సీఈఓ, ఆర్థిక నిపుణులు మైఖేల్ ఫెరోలి తెలిపారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ 2025 చివరి నాటికి మాంద్యంలోకి జారుకోనుందన్నారు. ఫలితంగా ఉద్యోగ నష్టాలు తప్పవని తన నివేదికలో వెల్లడించారు. 2025 ద్వితీయార్థంలో జీడీపీ తగ్గుముఖం పడుతుందని తెలిపారు. మూడవ త్రైమాసికంలో 1 శాతం, నాలుగవ త్రైమాసికంలో 0.5 శాతం తగ్గుదల ఉంటుందని జెపి మోర్గాన్ అంచనా వేసింది. ఇది నిరుద్యోగానికి దారి తీయనుందని స్పష్టం చేసింది. జెపి మోర్గాన్ రిపోర్ట్ ప్రకారం.. అమెరికాకు దీటుగా ఇతర దేశాలు వేసే టారిఫ్‌లతో యూఎస్‌లో వస్తు ధరలు 1-1.5 శాతం వరకు పెరుగుతాయి. దీంతో ద్రవ్యోల్బణం పెరగనుంది. ఇదే విధానాలు కొనసాగితే అమెరికా ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగ సృష్టి నిలిచిపోవడంతో పాటు, ఉన్న ఉద్యోగాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించొచ్చు. మాంద్యం వల్ల అమెరికాలో ఉద్యోగాలు ఊడిపోనున్నాయి. ఆర్థిక సంక్షోభం వల్ల నిరుద్యోగ రేటు 5.3 శాతానికి పెరిగే అవకాశముంది. కొత్త ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతాయి. ఇందుకు ట్రంప్ విధిస్తున్న అధిక సుంకాలే ప్రధాన కారణం. జెపి మోర్గాన్‌తో పాటు బార్క్లేస్, బోఫా గ్లోబల్ రీసెర్చ్, డ్యూష్ బ్యాంక్, యూబీఎస్ గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్ వంటి ప్రముఖ ఆర్థిక పరిశోధనా సంస్థలు ట్రంప్ చర్యలను తప్పుబట్టాయి. అధిక టారిఫ్‌లు అమెరికా ఆర్థిక వ్యవస్థను పతన దిశగా నెట్టే ప్రమాదం ఉందని హెచ్చరించాయి. ఈక్విటీ మార్కెట్లు ఇప్పటికే ఒత్తిడిలోకి జారుకున్నాయని హెచ్ఎస్‌బిసి పేర్కొంది. యూఎస్ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించాయి. ఎస్అండ్‌పీ గ్లోబల్ కూడా అమెరికా ఆర్థిక మాంద్యంలోకి జారిపోయే అవకాశాన్ని 35 శాతానికి పెంచింది.

గోల్డ్‌మన్ సాచ్స్ వంటి కంపెనీలు అమెరికా ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లడం ఖాయమని ఇటీవలే పలు రిపోర్టుల్లో తెలిపాయి.

## అతి తక్కువ పెట్టుబడి..



ఉద్యోగం కంటే వ్యాపారంపైనే ఎక్కువ ఆసక్తి చూపే వారు చాలా మంది ఉన్నారు. మీరు కూడా ఒక వ్యాపార ఆలోచన కోసం చూస్తున్నట్లయితే, మంచి వ్యాపారం గురించి తెలుసుకుందాం. ఈ వ్యాపారం బంగాళాదుంప చిప్స్ తయారీ గురించి (పొటాటో చిప్స్ తయారీ వ్యాపారం). ప్రతి సీజన్‌లో ఈ చిప్స్‌కు డిమాండ్ ఉంటుంది. ఈ వ్యాపారాన్ని ప్రారంభించే ముందు పూర్తి సమాచారాన్ని పొందండి. అనేక రకాల కంపెనీలు చిప్‌లను తయారు చేయడం ద్వారా మార్కెట్లో వ్యాపారం చేస్తున్నాయి. దీని ద్వారా అనేక పెద్ద కంపెనీలు కూడా భారీ లాభాలను ఆర్జిస్తున్నాయి. ఇంట్లోనే సులభంగా చిప్స్ తయారు చేసుకోవడం ద్వారా మీరు చాలా డబ్బు సంపాదించవచ్చు. మీరు కేవలం రూ. 850కి ఒక యంత్రాన్ని కొనుగోలు చేయడం ద్వారా ఈ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. తరువాత మీరు దానిలో ఎక్కువ పెట్టుబడి పెట్టడం ద్వారా పెద్ద ఎత్తున చేయవచ్చు. మీ వ్యాపారం పెద్దదిగా పెరిగితే, మీ ఆదాయం మరింత పెరగవచ్చు. ఒక వ్యాపారం ప్రారంభించినప్పుడల్లా దాని యంత్రాల ధర రూ. 10,000-15,000 ఉంటుందని అంచనా. కానీ యంత్రం ధర కేవలం రూ. 850 మాత్రమే. ఇది కాకుండా, ముడిసరుకు కోసం కూడా కొంత ఖర్చు చేయాల్సి ఉంటుంది.

అయితే, ప్రారంభ దశలో ముడిసరుకు రూ. 100-200కే లభిస్తుంది. మీరు ఈ యంత్రాన్ని ఆన్‌లైన్‌లో సులభంగా పొందవచ్చు. మీరు చిప్స్‌ను ఏదైనా టేబుల్‌పై ఉంచడం ద్వారా సులభంగా కత్తిరించవచ్చు. ఇది ఎక్కువ స్థలాన్ని తీసుకోదు. పనిచేయడానికి విద్యుత్ అవసరం లేదు. మీరు దీన్ని చేతితో సులభంగా ఆపరేట్ చేయవచ్చు. మహిళలు లేదా పిల్లలు ఎవరైనా దీన్ని ఆపరేట్ చేయవచ్చు. ఈ రోజుల్లో ఇన్‌స్టంట్ ఫ్రైడ్ చిప్స్ తినే ట్రెండ్ బాగా ప్రాచుర్యం పొందింది. జనాలు చిప్స్ వేయించి వాళ్ళ ముందే తింటారు. అటువంటి పరిస్థితిలో మీరు ఒక బండి లేదా దుకాణం తెరిచి చిప్స్ వేయించి వెంటనే అందించవచ్చు. మరొక మార్గం ఏమిటంటే, మీరు వాటిని చిన్న ప్యాకెట్లలో ప్యాక్ చేసి ప్రజలకు ఇవ్వవచ్చు.

కొంచెం నైపుణ్యం జోడించిన తర్వాత చిప్స్ మొదలైనవి అమ్మే దుకాణదారులను సంప్రదించండి. క్రమంగా మీ నెట్‌వర్క్ పెరుగుతుంది. మీరు ఈ చిన్న వ్యాపారాన్ని చాలా విస్తరించవచ్చు.

## తగ్గిన బంగారం, వెండి ధరలు..



బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. కాగా.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు నాన్‌స్టాప్‌గా పరుగులు పెడుతూ రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్స్ బాదుడుతో స్టాక్ మార్కెట్లు, ఎల్లో మెటల్స్, క్రూడ్ ఆయిల్ ధరలు అతలాకుతలమవుతున్నాయి.. భారీగా పతనమవ్వడంతో రెండు రోజుల క్రితం బంగారం ధర భారీగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. కాగా.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు నాన్‌స్టాప్‌గా పరుగులు పెడుతూ రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్స్ బాదుడుతో స్టాక్ మార్కెట్లు, ఎల్లో మెటల్స్, క్రూడ్ ఆయిల్ ధరలు అతలాకుతలమవుతున్నాయి.. భారీగా పతనమవ్వడంతో రెండు రోజుల క్రితం బంగారం ధర భారీగా తగ్గింది. అయితే, అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. గోల్డ్, సిల్వర్ ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్నిసార్లు ధరలు తగ్గుతుంటాయి. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. 07 ఏప్రిల్ 2025 సోమవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 83,090, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ. 90,650 గా ఉంది. వెండి కిలో ధర రూ. 99,900 లుగా ఉంది. పది గ్రాముల బంగారంపై రూ. 10 మేర, వెండి కిలోపై రూ. 100 మేర ధర తగ్గింది.. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 83,090, 24 క్యారెట్ల ధర రూ. 90,650 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 83,090, 24 క్యారెట్ల ధర రూ. 90,650గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 83,240, 24 క్యారెట్ల ధర రూ. 90,800 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ. 83,090, 24 క్యారెట్ల ధర రూ. 90,650 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ. 83,090, 24 క్యారెట్ల రేటు రూ. 90,650 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ. 83,090, 24 క్యారెట్ల ధర రూ. 90,650 గా ఉంది.




## పడిపోతున్న మార్కెట్‌ను

### అద్భుతాలు చేసిన మ్యూచువల్ ఫండ్స్..

స్టాక్ మార్కెట్లో డబ్బు పెట్టుబడి పెట్టడం వల్ల మంచి రాబడి లభిస్తుంది. కానీ దానిలో రిస్క్ కూడా అంతే ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం మార్కెట్ కంటే తక్కువ రిస్క్‌తో కూడుకున్నదిగా పరిగణిస్తారు. గత కొన్ని నెలలుగా స్టాక్ మార్కెట్లో అమ్మకాలు కనిపిస్తున్నాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన పరస్పర సుంకం కారణంగా మార్కెట్లో భయాందోళనలు నెలకొన్నాయి. కానీ వాల్ స్ట్రీట్‌లో అమ్మకాలు మరియు గందరగోళం మధ్య, కొన్ని మ్యూచువల్ ఫండ్‌లు అద్భుతాలు చేశాయని మీకు తెలుసా. గత 3 సంవత్సరాలలో, ఇది పెట్టుబడిదారులకు బలమైన రాబడిని ఇచ్చింది. స్టాక్ మార్కెట్లో డబ్బు పెట్టుబడి పెట్టడం వల్ల మంచి రాబడి లభిస్తుంది. కానీ దానిలో రిస్క్ కూడా అంతే ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం మార్కెట్ కంటే తక్కువ రిస్క్‌తో కూడుకున్నదిగా పరిగణిస్తారు. మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల మ్యూచువల్ ఫండ్స్ తక్కువగా ప్రభావితమవుతాయి. 3 సంవత్సరాలలో గొప్ప రాబడిని ఇచ్చే మ్యూచువల్ ఫండ్ల జాబితాలో మొదటి పేరు నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్. ఈ మ్యూచువల్ ఫండ్ గత మూడు సంవత్సరాలలో పెట్టుబడిదారులకు 17.03 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. అదే సమయంలో ×జ×జ× ప్రుడెన్షియల్ బ్లూచిప్ ఫండ్ పెట్టుబడిదారులకు 15.30 శాతం రాబడిని ఇచ్చింది. బరోడా బిఎన్‌పి పారిబాస్ లార్జ్ క్యాప్ ఫండ్ కూడా పెట్టుబడిదారులను ధనవంతులను చేసింది. ఈ ఫండ్ 3 సంవత్సరాలలో పెట్టుబడిదారులకు 13.47 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. ఈ డేటా ఏప్రిల్ 1, 2025 వరకు ఉన్న రిటర్న్‌లకు సంబంధించినది.

## ఒక్క డాలర్‌కు 10 లక్షల రియాళ్లు

### ట్రంప్ దెబ్బకు ఇరాన్ కరెన్సీ కుదేలు



టెహరాన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో ఇరాన్ ఆర్థికంగా కుదేలు అవుతోంది. ఇరాన్ కరెన్సీ రియాల భారీగా పతనమైంద. డాలర్‌తో పోలిస్తే రియాల్ విలువ ఏకంగా 1043000కు పడిపోయింది. మున్ముందు ఇది మరింత క్షీణించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ట్రంప్ రెండవ సారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రియాల్‌పై ఒత్తిడి విపరీతంగా పెరుగుతోంది. అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలే ఇందుకు కారణం. ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు విధించారు. అంతే కాదు. బరాక్ ఒబామా హయాంలో కుదిరిన అణు ఒప్పందం నుంచి కూడా ట్రంప్ వైదొలిగారు. ట్రంప్ రెండవ విడత అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే విధమైన ఒత్తిడి కొనసాగిస్తున్నారు. ఆయన ఇటీవల ఇరాన్‌పై భారీగా ఆంక్షలు విధించారు. ఇరాన్ నుంచి చమురు కొనుగోలు చేస్తున్న సంస్థలను ట్రంప్ లక్ష్యంగా చేసుకున్నారు. అణు ఒప్పందంపై నేరుగా చర్చలకు రావాలని కోరుతూ ట్రంప్ ఇటీవల రాసిన లేఖపై ఇరాన్ సానుకూలంగా స్పందించలేదు. దీనితో ఇరాన్‌పై బాంబులు వేస్తామని ట్రంప్ ఒక ఇంటర్వ్యూలో హెచ్చరించారు.

# జాతీయం – అంతర్జాతీయం

## ఎరద్రండు కవాతుతో పులకించిన మదురై



'జనవా.. ఎర్రపూల వనవా' కమ్యూనిస్టు పార్టీల మీటింగులకు హాజరయ్యే జనాన్ని ఉద్దేశించి పత్రికల్లో పెట్టే శీర్షికిది. ఆ శీర్షికకు నూటికి నూరుపాళ్లు న్యాయం చేస్తూ తమిళనాడులోని మదురైలో ఆదివారం జనప్రవాహం హెూరెత్తింది. పది వేల మంది రెడ్‌షర్ట్ వలంటీర్లు నిర్వహించిన కవాతుతో ఆ నగరం పులకించింది. 'లెఫ్ట్.. రైట్.. లెఫ్ట్.. రైట్.. ఇంక్విలాబ్ జిందాబాద్, సిపిఎం జిందాబాద్, లాంగ్‌లివ్.. లాంగ్‌లివ్ మార్క్సిజం, లెనినిజం..' అంటూ నినదిస్తూ, బ్యాండ్ శబ్దాలకు అనుగుణంగా లయబద్ధంగా అడుగులేస్తూ వారు ముందుకుసాగిన తీరు కన్నుల పండువుగా సాగింది. సిపిఎం 24వ అఖిల భారత మహాసభ ముగింపు సందర్భంగా మదురైలోని మస్తాన్‌పట్టి మైదానం (కామ్రేడ్ ఎన్.శంకరయ్య స్క్వేర్)లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రజలు మధ్యాహ్నం 3 గంటల నుంచే పోటెత్తారు. ఎర్ర చొక్కాలు ధరించి యువకులు, ఎర్రచీరలు ధరించి మహిళలు సభా ప్రాంగణానికి గుంపులు గుంపులుగా చేరుకున్నారు. ఐదారేళ్ల పిల్లలు సైతం ఎర్రజెండాలు చేబూని బహిరంగ సభకొచ్చారు. వృద్ధులు సైతం పాత తరం నాయకులను, వారి త్యాగాలను స్మరిస్తూ పెద్దపెట్టున నినదించారు. రెడ్ షర్టు వలంటీర్లు నిర్వహించిన కవాతు మాత్రం ఆద్యంతం అదరగొట్టింది. సిపిఎం అగ్రనేతలు సీతారాం ఏచూరి, కొడియేరి బాలకృష్ణన్, బుద్ధదేవ్ భట్టాచార్య, శంకరయ్య తదితరులను స్మరిస్తూ, వారి చిత్రపటాలతో కూడిన జెండాలను పట్టుకుని నిర్వహించిన కవాతు.. ఆయా నేతలు దేశానికి, ప్రజలకు చేసిన సేవలను అడుగడుగునా గుర్తు చేసుకుంది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన ఈ మార్చ్‌ఫాస్ట్ రాత్రి 9 గంటల వరకూ నిరాటంకంగా కొనసాగి అబ్బురపరిచింది. మరోవైపు తమిళనాడు పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక నుంచి కమ్యూనిస్టు కార్యకర్తలు, సానుభూతిపరులు బస్సులు, కార్లు, జీపుల్లో బహిరంగ సభకు తరలొచ్చారు. వారికి మదురైతోపాటు తమిళనాడు నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, అభిమానులు తోడయ్యారు. దీంతో మదురై నాలుగు వైపులా ఇసుకేస్తే రాలనంత జనం. రోడ్లన్నీ వారితో నిండిపోయాయి. నేతల ప్రసంగాలు ఇంకాసేపట్లో ముగుస్తాయనగా భారీ వర్షం బహిరంగ సభ ప్రాంగణాన్ని ముంచెత్తింది. అంత వానలోనూ జనాలు ఏమాత్రం కదలకుండా తమ అభిమాన నాయకుల ప్రసంగాలను వినటాన్ని బట్టి మార్క్సిస్టు పార్టీ పట్ల వారికున్న అభిమానం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

## కొలీజియం వ్యవస్థను తొలగించాలి



న్యూఢిల్లీ : న్యాయమూర్తుల నియామకానికి ప్రస్తుత కొలీజియం వ్యవస్థను మార్చేందుకు ఇదే తరుణం అని కేంద్ర న్యాయ శాఖ మాజీ మంత్రి అశ్వనీ కుమార్ ఆదివారం ప్రకటించారు. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యామ్నాయ యంత్రాంగానికి అనుకూలంగా 'ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ బలంగా ముందుకు సాగుతోంది' అని ఆయన 'పిటిఐ' తో ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు. న్యాయమూర్తులపై ఆరోపణలతోసహా న్యాయవ్యవస్థను కుదిపివేస్తున్న సమస్యలను పరిహరించేందుకు ఒక పటిష్ఠ అంతర్గత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిందిగా సుప్రీం కోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు. న్యాయవ్యవస్థను అంతర్గతంగా వేధిస్తున్న సమస్యలు, న్యాయమూర్తుల నియామకాలు, జాతీయ న్యాయవ్యవస్థ నియామకాల కమిటీ (ఎన్‌జెఎసి), పార్లమెంట్‌లో ఆమోదించిన, కోర్టుల్లో అంతకంతకు సవాల్ చేస్తున్న చట్టాలు వంటిపలు వివాదాస్పద అంశాలపై అశ్వనీ కుమార్ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'ఎన్‌జెఎసికి సరైన సమయం 201415లో వచ్చింది. అప్పుడు ఎన్‌జెఎసిని ప్రతిపాదించి వోటింగ్‌కు పెట్టారు. దానికి ఇప్పుడు కచ్చితంగా తరుణం. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యామ్నాయ యంత్రాంగానికి అనుకూలంగా ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ పటిష్ఠంగా ముందుకు సాగుతోంది. అది ప్రతిపాదిత ఎన్‌జెఎసి తరహాలో కావచ్చు, ఇంకా మెరుగైనది కావచ్చు' అని అశ్వనీ కుమార్ అన్నారు. న్యాయమూర్తుల నియామకం కోసం మార్చిన రాజ్యాంగ సవరణను తీసుకువచ్చే హక్కు ప్రభుత్వానికి పూర్తిగా ఉందని, అది న్యాయవ్యవస్థ పరిశీలనకు సంతృప్తికరమైన అంశమేనని కాంగ్రెస్ మాజీ నేత అశ్వనీ కుమార్ పేర్కొన్నారు. యుపిఎ హయాంలో కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా అశ్వనీ కుమార్ ఉన్నప్పుడే ఎన్‌జెఎసి బిల్లు ముసాయిదా రూపొందించారు. అయితే, ఎన్‌డిఎ అధికారాన్ని చేపట్టిన తరువాత సవరించిన రూపంలో ఆ బిల్లును ఆమోదించారు.

## పాంబన్ వంతెన ప్రారంభం

### జాతికి ప్రధాని మోడీ అంకితం



భారత ప్రధాన భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ ఆధునిక సాంకేతికతతో నిర్మించిన పాంబన్ వంతెన ను ప్రధాని నరేంద్ర మోడీ జాతికి అంకితం చేశారు. దేశంలో మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన ఇది. సముద్రంలో 2.08 కి.మీ. పొడవు ఉండే ఈ వంతెన దిగువన ఓడల రాకపోకలకు వీలుగా కీలకమైన వర్టికల్ లిఫ్ట్ ఉంటుంది. తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో రూ.535 కోట్లతో దీన్ని నిర్మించారు. 2019 మార్చి 1న ప్రధాని మోడీ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగా, 2020లో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీఎన్ఎల్) పనులు చేపట్టి, నాలుగేండ్లలో పూర్తిచేసింది. ఈ క్రమంలోనే రామేశ్వరం – తాంబరం ప్రత్యేక రైలును ప్రధాని మోడీ ప్రారంభించారు. ఇది కొత్త వంతెన మీదుగా పరుగులు తీసింది. రైల్లో విద్యార్థులు, ఇతర ప్రయాణికులు సందడి చేశారు. అదేవిధంగా వంతెన కిందుగా ప్రయాణించిన కోస్ట్ గార్డ్ నౌకకూ పచ్చజెండా ఊపారు. రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, తమిళనాడు ఆర్థికశాఖ మంత్రి తంగం తెన్నరసు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాంబన్ వంతెన ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గైర్హాజరయ్యారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియకు సంబంధించి కేంద్రానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య వివాదం జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని కార్యక్రమానికి సీఎం హాజరుకాకపోవడం గమనార్హం. పాంబన్ వంతెనను ప్రధాని మోడీ ప్రారంభించిన సమయంలోనే.. మరోచోట ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్టాలిన్ పాల్గొని ప్రసంగిస్తూ.. పార్లమెంటులో రాజ్యాంగ సవరణతో న్యాయమైన డీలిమిటేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ విషయంలో రాష్ట్ర ప్రజలకు ఉన్న భయాలను తొలగిస్తానని ప్రధాని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటరీ సీట్లలో తమ రాష్ట్ర వాటా శాతంలో మార్పు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## 132 రోజుల తర్వాత దల్లేవాల్ దీక్ష విరమణ

132 రోజుల తర్వాత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరాహార దీక్షను విరమించారు. దేశంలో రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ తన దీక్షను ఆదివారం విరమించారు. పంటలకు కనీస మద్దతు ధర పై చట్టబద్ధ హామీతో పాటు ఇతర కీలక డిమాండ్ల సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ దీక్ష లక్ష్యంగా సాగింది. గతేడాది నవంబర్ 26న దల్లేవాల్ ఈ దీక్ష ప్రారంభించారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, రైల్వేశాఖ సహాయ మంత్రి రణ్‌వీత్‌సింగ్ బిట్టు ఆయనను దీక్ష విరమించుకోవాలని కోరిన మరుసటి రోజు, ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. పంజాబ్ రాష్ట్రంలోని ఫతేగఢ్ సాహిబ్ జిల్లా సిర్హింద్‌లో జరిగిన 'కిసాన్ మహా పంచాయత్'లో దీక్షను విరమిస్తున్నట్టు అధికారికంగా ప్రకటించారు. " ఆమరణ నిరాహార దీక్షను విరమించాలని మీరు కోరారు. ఉద్యమాన్ని నిశ్శబ్దంగా, శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లినందుకు మీ అందరికీ రుణపడి ఉంటాను. మీ భావోద్వేగాలను గౌరవిస్తూ, మీరు ఇచ్చిన ఆదేశాలకు లోబడి దీక్షను విరమిస్తున్నా " అని హృదయపూర్వకంగా స్పందించారు. దల్లేవాల్ ప్రధానంగా సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎంఎం) ఆధ్వర్యంలో ఏర్పాటైన వేదికలో కీలక నేతగా ఉన్నారు. కేంద్రం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ దీర్ఘకాలం పాటు పోరాటం చేశారు. కేంద్ర ప్రభుత్వం జనవరిలో చర్చల కోసం రైతులను ఆహ్వానించగా, దల్లేవాల్ తాను దీక్ష చేస్తున్న స్థలంలోనే వైద్య సాయం పొందేందుకు అంగీకరించారు. అయినా ఆయన తన నిరాహార దీక్షను కొనసాగిస్తూనే ఉన్నారు.

## ట్రంప్ 10 శాతం కొత్త టారిఫ్ వసూలు ప్రారంభం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా అనేక దేశాల నుంచి దిగుమతులపై విధించిన పది శాతం టారిఫ్ వసూలును యుఎస్ కస్టమ్స్ ఏజెంట్లు శనివారం ప్రారంభించారు. 57 పెద్ద వాణిజ్య భాగస్వాముల నుంచి సరకులపై అధిక సుంకాల విధింపు వచ్చే వారం మొదలు కానున్నది. యుఎస్ దిగుమతిదారులు చెల్లించిన తొలి పది శాతం 'బేస్‌లైన్' టారిఫ్ శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత అంటే 12.01 (ఇటి స్థానిక కాలమానం) గంటలకు యుఎస్ రేవులు, విమానాశ్రయాలు, కస్టమ్స్ గిడ్డంగులలో అమలులోకి వచ్చింది. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం పరస్పరం అంగీకరించిన టారిఫ్ రేట్ల వ్యవస్థను ట్రంప్ పూర్తిగా తిరస్కరించినట్లు అయింది. 'మా జీవిత కాలంలో ఇదే ఏకైక అతిపెద్ద వర్తక కార్యాచరణ' అని హొగన్ లోవెల్స్‌లో వర్తక న్యాయవాది, ట్రంప్ మొదటి విడతలో వైట్ హౌస్ మాజీ వాణిజ్య సలహాదారు కెల్లీ ఆన్ షా తెలిపారు. దేశాలు తక్కువ రేట్ల గురించి సంప్రదింపులన కోరుతున్నందున టారిఫ్‌లు క్రమంగా ఒక రూపు సంతరించుకుంటాయని తాను ఊహిస్తున్నట్లు షా గురువారం ఒక బ్రూకింగ్స్ సంస్థ కార్యక్రమంలో చెప్పారు. 'భూమిపై ప్రతి దేశంతో మేము వాణిజ్యం సాగించే తీరులో ఇది ప్రధాన మార్పు' అని ఆమె అన్నారు. కాగా, ట్రంప్ బుధవారం చేసిన టారిఫ్‌ల ప్రకటన ప్రపంచ స్టాక్ మార్కెట్లను కుదిపివేసింది. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి ఎస్ అండ్ పి సూచి సంస్థలకు 5 ట్రిలియన్ డాలర్ల మేరకు విలువను తుడిచిపెట్టింది. అది రెండు రోజుల్లో రికార్డు స్థాయిలో పతనం. మాంద్యం భయాలు రేగుతుండగా, చమురు, సరకుల ధరల పతనమయ్యాయి, మదుపరులు సురక్షితమైన ప్రభుత్వ బాండ్ల వైపు మరలారు. నిరుడు యుఎస్‌తో సరకుల వాణిజ్య లోటులు ఉన్నప్పటికీ ఆస్ట్రేలియా, బ్రిటన్, బ్రెజిల్, కొలంబియా, అర్జెంటీనా, సౌదీ అరేబియా ముందుగా పది శాతం టారిఫ్ దెబ్బ తిన్న దేశాలు. అనేక దేశాల విధానాలు న్యాయమైనవి అయినట్లయితే యుఎస్‌తో భారీ లోటు ఎదుర్కొని ఉండేవని వైట్ హౌస్ అధికారులు చెప్పారు. శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత 12.01 గంటలకు (ఇటి) యుఎస్‌కులోడ్ చేసిన లేదా రవాణాలో ఉన్న సరకుల కోసం 51 రోజుల గ్రేస్ వ్యవధిని యుఎస్ కస్టమ్స్, సరిహద్దు రక్షణ విభాగం బులెటిన్ సూచించింది.

## ఇద్దరు ఇంగ్లండ్ ఎంపిలను నిర్బంధించిన ఇజ్రాయిల్

ఇద్దరు ఇంగ్లండ్ ఎంపిలను ఇజ్రాయిల్ నిర్బంధించింది. ఈ విషయయాన్ని ఇంగ్లండ్ విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ తీవ్రంగా పరిగణించారు. ఇంగ్లండ్ మీడియా వెల్లడించిన వివరాల ప్రకరం అధికార లేబర్ పార్టీకి చెందిన యువాన్ యాంగ్, అబ్తిసామ్ మొహమ్మద్ అనే ఇద్దరు ఎంపిలు శనివారం లుటాన్ నుంచి ఇజ్రాయిల్‌కు వెళ్లారు. అక్కడ అధికారులు వీరిని అడ్డుకుని నిర్బంధించారు. అయితే కొంత సమయం తర్వాత విడిచిపెట్టారు. తమ భద్రతా దళాల కార్యకలాపాలను డాక్యుమెంట్ చేయడంతో పాటు తమపై వ్యతిరేకతను పెంచేందుకు ఈ ఎంపీలు తమ దేశం వచ్చారని ఇజ్రాయిల్ ఆరోపించింది. అందుకే వారి రాకను అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ చర్యపై లామీ స్పందిస్తూ 'ఇజ్రాయిల్ పర్యటనకు వెళ్లిన యూకే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలోని ఇద్దరు ఎంపిలను అక్కడి అధికారులు నిర్బంధించారు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారి చర్య తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మా ఎంపీలతో వారు ఈ విధంగా వ్యవహరించడం సరికాదు. ఇదే విషయాన్ని అక్కడి ప్రభుత్వంలోని నా సహచరులకు స్పష్టం చేశాను' అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



## దక్షిణ కొరియాలో జూన్ 3న అధ్యక్ష ఎన్నికలు!

దక్షిణ కొరియాలో అధ్యక్ష ఎన్నికలు జూన్ 3న నిర్వహించే అవకాశం ఉందని ఆ దేశ మంత్రి వర్గం సోమవారం ప్రకటించింది. గత వారం స్వల్పకాలిక మార్షల్ లా ప్రకటన కోసం యూన్ సుక్ యోల్‌ను తొలగించిన తర్వాత ఈ ఎన్నికలు జరగనున్నాయి. చట్టం ప్రకారం అవసరం లేకపోయినా మంగళవారం జరిగే సమావేశంలో మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుంటుందని, ఈ కార్యక్రమానికి సెలవుదినం ఆమోదించాల్సి ఉందని ఒక ప్రభుత్వ అధికారి చెప్పినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 3న మార్షల్ లా డిక్రీ జారీ చేయడం, పార్లమెంటరీ కార్యకలాపాలను నిలిపివేయడానికి దళాలను సమీకరించడం ద్వారా తన అధికారిక విధిని ఉల్లంఘించారనే కారణంతో యూన్‌ను రాజ్యాంగ న్యాయస్థానం తొలగించింది. ప్రస్తుత అధ్యక్షుడు మరణిస్తే లేదా పదవి నుండి తొలగించబడితే 60 రోజుల్లోపు కొత్త అధ్యక్ష ఎన్నిక జరగాలని చట్టం కోరుతోంది. మీడియా నివేదికలలో పేర్కొన్న తేదీ తుది కాదని, తాత్కాలిక అధ్యక్షుడు, ప్రధాన మంత్రి హాన్ డక్–సూ ప్రకటించే వరకు అది అధికారికంగా మారదని జాతీయ ఎన్నికల కమిషన్ అధికారి ఒకరు తెలిపారు.

## అమెరికాలో నిరసన జ్వాలలు

### 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో నిర్వహణ



అమెరికాలో ఆ దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్‌నకు అక్కడి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదరవుతున్నది. ట్రంప్, ఆయన యంత్రాంగంలో భాగమైన ప్రపంచ సంపన్నుడు, వివాదాస్పద డోజ్‌కు నేతృత్వం వహిస్తున్న టెస్లా అధినేత ఎలన్ మస్క్ విధానాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో ఆందోళనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. తాజాగా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ యంత్రాంగానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. నినాదాలతో హెూరెత్తించారు. ఈ చర్యలతో వారు తమ ఆగ్రహావేశాలను వెలిబుచ్చారు. తన,మన అనే తేడా లేకుండా ప్రపంచ దేశాలన్నింటిపైనా వరుసగా సుంకాలు పెంచుతూ టారిఫోన్మాదంతో రెచ్చిపోతున్న ట్రంప్ తీరును, డోజ్ పేరిట ఉద్యోగాలను, ఉపాధి అవకాశాలను కుదించివేస్తున్న మస్క్ వైఖరిని నిరసిస్తూ పెద్ద పెట్టన ఈ ఆందోళనల్లో అమెరికన్లు నినదించారు. 'హ్యాండ్స్ ఆఫ్' అనే ఈ నిరసన కార్యక్రమాన్ని మూవ్ ఆన్, ఇన్‌డివిజబుల్, ది ఉమెన్స్ మార్చ్, కార్మిక సంఘాలు, ఎల్‌జీబీటీక్యూప్లస్, న్యాయవాదులు, అనుభవజ్ఞుల సంస్థలు వంటి 150కి పైగా గ్రూపుల సంకీర్ణం నిర్వహించింది. ట్రంప్ మొదటి పదవీకాలంలో ఎదరురైన అనుభవాల నేపథ్యంలో అప్రమత్తమై ప్రస్తుతం ఈ ఆందోళనలను జరిపింది. యూఎస్‌లోని అన్ని 50 రాష్ట్రాలతో పాటు యూరప్‌లోని బెర్లిన్, లండన్ వంటి కీలక నగరాల్లోనూ ఆందోళనకారులు నిరసనలు నిర్వహించారు. 'హ్యాండ్స్ ఆఫ్'గా పిలవబడే ఈ ప్రదర్శనలు.. ట్రంప్ శ్వేత సౌధంలోకి అధ్యక్షులుగా మళ్లీ అడుగుపెట్టిన తర్వాత నిరసనకారుల నుంచి ఎదురైన అతిపెద్ద ప్రతిఘటన ఇదే కావటం గమనార్హం.

## కెనడా పార్లమెంట్‌కు తాళాలు

కెనడా పార్లమెంటు భవనాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు అధికారులు తెలిపారు. శనివారం భవనంలోకి గుర్తు తెలియని దుండగుడు ప్రవేశించడంతో ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు. పార్లమెంట్ హిల్‌లోని తూర్పు బ్లాక్‌లోకి ప్రవేశించిన ఓ వ్యక్తి రాత్రంతా లోపలే ఉన్నాడన్నారు. అయితే, అతడి వద్ద ఆయుధాలు ఉన్నాయా లేదా అనే విషయంపై స్పష్టత లేదు. శనివారం రాత్రి ఓ వ్యక్తి పార్లమెంట్ భవనంలోకి చొరబడడం గుర్తించిన అధికారులు అప్రమత్తమయ్యారు. భవనం చుట్టూ పోలీసులను మోహరించారు. తూర్పు బ్లాక్‌లో ఉన్న సిబ్బంది మొత్తం ఒకే గదిలోకి చేరుకొని తాళాలు వేసుకోవాలని సూచించారు. పార్లమెంటుకు సమీపంలోని రోడ్లని మూసివేస్తున్నామని.. ప్రజలెవరూ అటువైపు రావద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కాగా, ఆ దుండగుడిని అరెస్ట్ చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ నెల 28న జరగనున్న ముందస్తు ఎన్నికల నేపథ్యంలో కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ మార్చి 23న పార్లమెంటును రద్దు చేశారు. అక్టోబర్ 27న జరగాల్సిన ఎన్నికలను దాదాపు ఆరు నెలలకు ముందుగానే నిర్వహిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్లమెంట్ భవనంలోకి దుండగుడు ప్రవేశించడంపై అధికారులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# చక్కని ఆరోగ్యం

## చేదు కాకరకాయతో చెప్పలేని లాభాలు..!

కాకరకాయ.. ఈ పేరు చెప్పగానే చాలా మంది బాబోయ్ అంటుంటారు.. నాకు ఈ పూట అన్నం వద్దు అని తినటం కూడా మానేస్తుంటారు. ఎందుకంటే.. కాకరకాయలోని చేదు భయంతో చాలా మంది దాన్ని తినడానికి ఇష్టపడరు. కానీ, చేదు కాకరకాయ చేసే మేలేంతో తెలిస్తే మాత్రం పచ్చిగానే లాగించేస్తారని ఆయుర్వేద, ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాకరకాయలో ఉండే పోషకాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని చెబుతున్నారు. కాకరకాయలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిలో విటమిన్ ఏ, విటమిన్ బి, విటమిన్ సి, బీటా కెరోటీన్, ఐరన్, పొటాషియం, జింక్, మెగ్నీషియం సమృద్ధిగా లభిస్తాయి. కాకరకాయలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందుకే తరచూ కాకరకాయ తినడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. తిన్న ఆహారం బాగా జీర్ణం అవుతుంది. అజీర్తి కూడా దరి చేరదు. కాకరకాయలో ఉన్న చేదు కడుపులో ఉన్న నులి పురుగులు, ఇతర క్రిములను నాశనం చేస్తుంది. కాకరకాయ తరచుగా తినడం వల్ల శరీరంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ కరిగి.. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందట. కాకరకాయలో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీని పెంచుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. కాకరకాయలు తింటే ఇన్ఫెక్షన్స్ వంటివి రావు. కాకరకాయలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తింటే ఫ్రీరాడికల్స్ వల్ల నష్టం రాదు, కణాలు ఆరోగ్యంగా మారుతాయి. కాకరకాయలో ఉండే మెగ్నీషియం, పొటాషియం గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్తపోటుని కంట్రోల్ చేస్తాయి. కాకరకాయ తింటే గుండె సమస్యలు, స్ట్రోక్ వంటివి రావు. కాకరకాయలో ఉండే చేదు జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. కాకరకాయలు తినడం వల్ల బరువు కూడా అదుపులో ఉంటుంది. కాకరకాయ క్యాన్సర్ రిస్క్‌ను కూడా తగ్గిస్తుంది. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా, క్యాన్సర్ బారిన పడకుండా చూస్తాయి. కాకరకాయలను తినడం వల్ల శ్వాస సంబంధిత సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు. ఆస్తమా, జలుబు వంటి సమస్యలు కూడా రావు. హెల్తీగా ఉండవచ్చు. కాకరకాయలో ఉండే పాలీపెప్టైడ్స్ అనేవి షుగర్ లెవెల్స్‌ను అదుపులో ఉంచుతాయి. క్రమం తప్పకుండా కాకరకాయ తింటే షుగర్ కంట్రోల్ అవుతుంది. కాకర కాయ జ్యూస్‌ను ప్రతి రోజు తీసుకోవడం వల్ల మలేరియా, టైఫాయిడ్, కామెర్లు వంటి సమస్యలు రావట. కాకరకాయలో తక్కువ కేలరీలు ఉంటాయి. అందువల్ల బరువు తగ్గేందుకు ప్రయత్నిస్తున్న వారికి కాకరకాయ ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.



## ఉదయాన్నే పరగడుపున

### నెయ్యి తింటే కలిగే అద్భుత ఫలితాలు..



నెయ్యి అనేది భారతీయులు ఇష్టంగా తినే పదార్థం. ఇది ఆహారాన్ని రుచికరంగా చేస్తుంది. నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల చాలా రకాల అనారోగ్య సమస్యలు దూరమవుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, ఉదయాన్నే ఖాళీ కడుపుతో నెయ్యి తినడం వల్ల రెట్టింపు ప్రయోజనాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. సమతుల్య, పోషకమైన ఆహారంలో భాగంగా ఉపయోగించినప్పుడు, ఇది అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. నెయ్యిలో విటమిన్ ఎ, విటమిన్ డి, విటమిన్ ఇ వంటి కొవ్వులో కరిగే విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ విటమిన్లు ఆరోగ్యకరమైన చర్మం, కళ్ళు, చురుకైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడానికి ముఖ్యమైనవి. అవి ఫ్రీ రాడికల్ నష్టం, ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షించడంలో సహాయపడే యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. ఖాళీ కడుపుతో ఒక టీస్పూన్ నెయ్యి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ వేగంగా జరుగుతుంది. నెయ్యి పరగడుపున తింటే గొంతు, ఛాతీ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. నెయ్యి మెదడు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యి చర్మాన్ని బిగుతుగా, మృదువుగా, లోపలి నుంచి మెరిసేలా చేస్తుంది. నెయ్యిలో విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది దంతాలను బలంగా చేస్తుంది. నెయ్యిలో శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇవి ఆర్థరైటిస్, ఉబ్బసం, పేగు వ్యాధులు, ఇతర వైద్య పరిస్థితులతో బాధపడుతున్న వారికి ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులలో ఇతర ప్రమాదాలను గణనీయంగా తగ్గించడంలో శోథ నిరోధక లక్షణాలు కూడా ప్రభావవంతంగా పనిచేస్తాయి. నెయ్యి ఎముకలను బలపరుస్తుంది. కీళ్ల వశ్యతను కాపాడుతుంది. కీళ్లలో వాపు, నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ శరీరంలోని అదనపు కొవ్వులను తొలగిస్తుంది. జీర్ణ ఆరోగ్యానికి నెయ్యి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో అద్భుతం చేస్తుంది. నెయ్యి శరీరానికి దీర్ఘకాలిక శక్తిని అందించే మంచి కొవ్వు అధికంగా ఉండే ఆహారం. నెయ్యిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి, ఇవి మెదడు పనితీరుకు మేలు చేస్తాయి. అందువల్ల, ఇది ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతతకు ప్రయోజనకరంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ సమస్యలకి నెయ్యి చక్కటి పరిష్కారంగా పనిచేస్తుంది. ఓ టీ స్పూన్ నెయ్యిని ఒక గ్లాసు గోరు వెచ్చని నీటిలో కలిపి ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణక్రియ కూడా మెరుగ్గా మారుతుంది. దీని వల్ల ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. చాలా సమస్యల్ని నెయ్యి దూరం చేస్తుంది. ఇది షుగర్ పేషెంట్స్‌కి కూడా చాలా మంచిది. నెయ్యి శరీరంలో తేమను నిలుపుకుంటుంది. దీనివల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. పొడిబారిన చర్మానికి నెయ్యిని అప్లై చేయటం వల్ల మంచి మాయిశ్చరైజింగ్‌గా కూడా పనిచేస్తుంది.

## ఎండిన ఈ పండ్లు రోజూ గుప్పెడు తింటే చాలు..



ఎండుద్రాక్ష.. దీనినే కిస్‌మిస్ అంటారు..డ్రైఫ్రూట్స్‌లో ముఖ్యంగా కిస్‌మిస్ ఆరోగ్యానికి చాలా మంచివి. కిస్ మిస్ బాగా తినడం వల్ల ఎన్నో అనారోగ్యాలు దరిచేరకుండా ఉంటాయి. ఇవి మంచి ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా నిండి ఉంటాయి. చూడటానికి చిన్నగా ఉన్నా అందులోని ఖనిజ లవణాలు, విటమిన్లు శరీరానికి చాలా శక్తినిస్తాయి. రోజూ గుప్పెడు కిస్‌మిస్‌లను తినటం వల్ల నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుందని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతున్నారు. కిస్‌మిస్‌లో సహజ చక్కెరలు ఫ్రక్టోజ్ , గ్లూకోజ్ పుష్కలంగా ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందిస్తాయి. వ్యాయామం చేసేవారికి, క్రీడాకారులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కిస్‌మిస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది మలబద్ధకాన్ని నివారించడానికి జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కిస్‌మిస్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం. రక్తహీనతతో బాధపడేవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అంతేకాదు..కిస్‌మిస్‌లో కాల్షియం, బోరాన్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి. కిస్‌మిస్‌లో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును తగ్గించడానికి సహాయపడుతుంది. కిస్‌మిస్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. తద్వారా కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. ఎండుద్రాక్షలను రాత్రంతా నీటిలో నానబెట్టి తినడం వల్ల మీ గుండెకు చాలా మేలు చేస్తుంది.. దీన్ని తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. కిన్‌మిన్‌లో విటమిన్ ఎ, బీటా కెరోటిన్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కిస్‌మిస్‌లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి, ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. కిస్‌మిస్‌లో ఫైబర్, సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి. తద్వారా బరువు నిర్వహణకు సహాయపడతాయి. కిస్‌మిస్‌ను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయం తినడం వల్ల వాటి పోషక విలువలు పెరుగుతాయి. నానబెట్టిన కిస్‌మిస్‌ను తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. నానబెట్టిన కిస్మిస్ నీటిని త్రాగటం వల్ల శరీరానికి చాలా పోషకాలు అందుతాయి. కిస్‌మిస్‌లో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మధుమేహం ఉన్నవారు వీటిని మితంగా తీసుకోవాలి.



## నడక.. ఆరోగ్య రహస్యం తెలుసా..?

ప్రతిరోజూ 11 నిమిషాలు నడవడం వల్ల శరీరానికి, మనస్సుకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాదు, ఒత్తిడిని తగ్గిస్తుంది, జీర్ణక్రియను బలోపేతం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి, మానసికంగా ప్రశాంతంగా ఉండాలనుకునే వారికి ఇది సరైన అలవాటు. ప్రతిరోజూ 11 నిమిషాలు నడక వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇవి మీ శరీరానికి, మనస్సుకు మేలు చేస్తాయి. నడక సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తుంది. సమస్యలకు కొత్త పరిష్కారాలను కనుగొనడంలో సహాయపడుతుంది. మైండ్‌ఫుల్‌నెస్, ఓపెన్ థింకింగ్‌ను పెంచుతుంది. స్వల్పకాలిక నడకలు మీ సృజనాత్మకతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. 11 నిమిషాల నడక బరువు తగ్గించే ప్రధాన పద్ధతి కాకపోయినా అదనపు కేలరీలను ఖర్చు చేయడంలో సహాయపడుతుంది. బిజీ షెడ్యూల్‌లో కూడా ఈ చిన్న నడక ద్వారా శరీర బరువును నియంత్రించవచ్చు. నడక గుండెకు ఉత్తమమైన వ్యాయామాలలో ఒకటి. ప్రతిరోజూ 11 నిమిషాలు నడవడం ద్వారా రక్త ప్రసరణ మెరుగుపడి, గుండెకు ఆక్సిజన్, పోషకాలు సమృద్ధిగా అందుతాయి. దీనివల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. నడక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. నాడీ వ్యవస్థను శాంతపరచి, మానసిక స్థితిని మెరుగుపరచే ఎండార్ఫిన్లను విడుదల చేస్తుంది. రోజువారీ ఒత్తిళ్లను తగ్గించడానికి నడక ఒక మంచి మార్గం. నడక మనస్సును ప్రశాంతంగా ఉంచి, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. శ్వాసను నియంత్రించడం ద్వారా ఒత్తిడిని తగ్గిస్తుంది. ప్రకృతితో కనెక్ట్ అవ్వడానికి సహాయపడుతుంది. ప్రతిరోజూ 11 నిమిషాల నడక కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మోకాళ్లలోని మృదులాస్థిని కుదించి విడుదల చేయడం ద్వారా కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ వంటి సమస్యలను నిర్వహించడంలో సహాయపడుతుంది. చురుకైన నడక శరీరంలోని కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. నెమ్మదిగా నడవడం, ఎత్తుపైకి నడవడం వంటి మార్గాలను కలిపి చేయడం ద్వారా మరింత ప్రయోజనం పొందవచ్చు. ప్రతిరోజూ 11 నిమిషాలు వేగంగా నడవడం ద్వారా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. గంటకు 4 కిలోమీటర్ల వేగంతో నడవడం ద్వారా ఈ ప్రయోజనం పొందవచ్చు. నడక నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. శరీరానికి శ్రమను అందించి, రాత్రి సమయానికి విశ్రాంతిని కలిగిస్తుంది.నడక జీవక్రియను వేగవంతం చేసి శరీరంలోని కేలరీలను త్వరగా ఖర్చు చేయడంలో సహాయపడుతుంది.

## పుచ్చకాయ తినేసి గింజలు విసిరేస్తున్నారా?

పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినేసి, దాని విత్తనాలు పడేస్తుంటారు. ఇది సాధారణంగా అందరూ చేసేదే. ముఖ్యంగా నోటిలో పుచ్చకాయ గింజలు పొరబాటున కొరికితే కొంచెం చిరాకు వస్తుంది కూడా. కానీ మీకూ తెలుసా? పుచ్చ విత్తనాలు ఎన్ని రెట్లు పోషకమైనవో? ఇందులో మెగ్నీషియం, ఐరన్‌తో సహా వివిధ ప్రయోజనకరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పుచ్చకాయ, రసం, రుచి, అందులోని పోషక విలువలు అన్నీ ప్రత్యేకమైనవే. అందుకే అందరూ వీటిని ఎంతో ఇష్టంగా తింటుంటారు. ముఖ్యంగా అందరూ పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినేసి, దాని విత్తనాలు పడేస్తుంటారు. ఇది సాధారణంగా అందరూ చేసేదే. ముఖ్యంగా నోటిలో పుచ్చకాయ గింజలు పొరబాటున కొరికితే కొంచెం చిరాకు వస్తుంది కూడా. కానీ మీకూ తెలుసా పుచ్చ విత్తనాలు ఎన్ని రెట్లు పోషకమైనవో? ఇందులో మెగ్నీషియం, ఐరన్‌తో సహా వివిధ ప్రయోజనకరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మెగ్నీషియం: పుచ్చకాయ గింజలలో అనేక ఖనిజాలు ఉంటాయి. వీటిలో ఒకటి మెగ్నీషియం. 4 గ్రాముల విత్తనాలలో దాదాపు 21 మిల్లీగ్రాముల మెగ్నీషియం లభిస్తుంది. ఈ విత్తనాలు శరీర రోజువారీ మెగ్నీషియం అవసరాలలో 5 శాతం తీరుస్తాయి. అమెరికాలోని మేరీల్యాండ్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనం ప్రకారం.. రోజూ 420 మిల్లీగ్రాముల మెగ్నీషియం మనకు అవసరం అవుతుందని సిఫార్సు చేస్తోంది. మెగ్నీషియం నరాల, కండరాల పనితీరును నిర్వహించడానికి, అలాగే రోగనిరోధక శక్తి, గుండె, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా అవసరం. ఐరన్: గుప్పెడు పుచ్చకాయ గింజలలో దాదాపు 0.29 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. ఇది రోజువారీ అవసరాలలో 1.6 శాతాన్ని తీరుస్తుంది. పెద్దలకు రోజుకు 18 మిల్లీగ్రాముల ఐరన్ అవసరం. శరీరంలో ఆక్సిజన్‌ను తీసుకువెళ్ళే హిమోగ్లోబిన్‌లో ఐరన్ ఒక ముఖ్యమైన భాగం. ఇది శరీరం కేలరీలను శక్తిగా మార్చడంలో కూడా సహాయపడుతుంది. అయితే పుచ్చకాయ గింజలలో ఫైటేట్ ఉంటుంది. ఇది ఇనుము శోషణ, దాని పోషక విలువలను తగ్గించడంలో సహాయపడుతుంది. జింక్: పుచ్చకాయ గింజలు జింక్ కు మంచి మూలం. గుప్పెడు (4 గ్రాములు) పుచ్చ గింజల్లో రోజువారీ జింక్ అవసరాలలో 4 శాతం తీరుస్తాయి. జింక్ ఒక ముఖ్యమైన పోషకం. ఇది రోగనిరోధక వ్యవస్థకు చాలా అవసరం. దీనితో పాటు జింక్ శరీర జీర్ణ, నాడీ వ్యవస్థలకు, కణాల పునరుత్పత్తి, విభజనకు, రుచి, వాసన వంటి లక్షణాలు సక్రమంగా నిర్వహించడానికి అవసరమైన పోషకం. కాబట్టి పుచ్చగింజలను ఇకపై పడేయకండి..





# సినిమా







## కాబోయే భార్యతో అక్కినేని అఖిల్.. పెళ్లి కళ వచ్చేసిందా?

టాలీవుడ్‌లో అక్కినేని హీరో అఖిల్ ఏజెంట్ మూవీ తర్వాత ఎలాంటి ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేయలేదు. 2023లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఇటీవలే ఓటీటీలోకి వచ్చేసింది. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీకి మిక్స్‌డ్ టాక్ రావడంతో ఓటీటీ రిలీజ్ కూడా ఆలస్యమైంది. ఈ చిత్రంలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో కనిపించారు. అఖిల్ ప్రస్తుతం ఎలాంటి ప్రాజెక్ట్ ప్రకటించకపోవడంతో ఫ్యాన్స్ కాస్తా నిరాశకు గురవుతున్నారు. అయితే త్వరలోనే అఖిల్ బర్త్ డే సందర్భంగా కొత్త సినిమాను అనౌన్స్ చేయనున్నట్లు నిర్మాత నాగవంశీ ఇప్పటికే ట్విటర్ ద్వారా హింట్ ఇచ్చాడు. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే.. అఖిల్ త్వరలోనే వివాహాబంధంలోకి అడుగు పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తన ప్రియురాలు జైనాబ్ రావ్‌జీతో ఎంగేజ్‌మెంట్ కూడా చేసుకున్నారు. ఈ ఏడాది మార్చిలోనే పెళ్లి పీటలెక్కుతారని టాక్ వినిపించింది. కానీ అలా జరగలేదు. దీంతో మరోసారి టాలీవుడ్‌లో అఖిల్ పెళ్లి ఎప్పుడనే విషయంపై చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో త్వరలోనే పెళ్లి చేసుకోబోయే అఖిల్, జైనాబ్ జంటగా కనిపించారు. హైదరాబాద్ విమానాశ్రయంలో ఒకరి చేయి ఒకరు పట్టుకుని సందడి చేశారు. ఇది చూసిన నెటిజన్స్.. చూడ ముచ్చటగా ఉన్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే వీరి పెళ్లి పనులతో బిజీగా ఉన్నారేమో అంటూ పోస్టులు పెడుతున్నారు. వీరిద్దరు జంటగా వెళ్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మరోసారి అఖిల్ పెళ్లిపై చర్చ మొదలైంది. అయితే ఈనెల 8న అఖిల్ పుట్టినరోజు కావడంతో సెలబ్రేట్ చేసుకునేందుకు వెళ్లారా? అని మరికొందరు చర్చించుకుంటున్నారు.

## పాండ్య రూమర్ గర్ల్‌ఫ్రెండ్ జాస్మినె వలియా అదిరిపోయే ఫోటోలు



## వయసు మర్చిపోయి 30 ఏళ్ల అమ్మాయితో ప్రేమాయణమా? హీరోయిన్ రిప్లై ఇదే!



మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం హృదయపూర్వం. ఫిబ్రవరిలో ఈ సినిమా షూటింగ్ మొదలైంది. ఇందులో మాళవికా మోహనన్ కథానాయికగా నటిస్తోంది. ఇటీవల ఆమె సెట్‌లో దిగిన పలు ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. మోహన్‌లాల్‌తో కలిసి చిరునవ్వులు చిందిస్తున్న ఫోటో కూడా ఉంది. హృదయపూర్వం ఫస్ట్ షెడ్యూల్ పూర్తయింది. ఒక సినిమా కంప్లీట్ చేసుకుని మరో సినిమా చేస్తున్నప్పుడు కొత్తగా ఫ్రెండ్స్ అవుతారు. లేదంటే మంచి సహనటుల్లా ఉంటారు. కానీ కొన్నిసార్లు మాత్రమే అంతా ఒకే కుటుంబంలా అనిపిస్తుంది. ఈ సినిమా సెట్‌లో నాకు అలాగే అనిపించింది. నాకెంత సంతోషంగా ఉందో! మోహన్‌లాల్ సర్, సత్యన్ సర్ నుంచి ఎంతో నేర్చుకున్నాను. ఇలాంటి గొప్పవారితో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని రాసుకొచ్చింది. ఇది చూసిన ఓ వ్యక్తి వీరిని తప్పుపడుతూ కామెంట్ చేశాడు. 65 ఏళ్ల ముసలాయన.. 30 ఏళ్ల అమ్మాయితో ప్రేమాయణం.. ఈ ముసలి హీరోలు వారి వయసుకు సంబంధం లేని పాత్రల్ని పోషించేందుకు ఎందుకంత ఆసక్తి చూపిస్తారో అర్థం కాదు అని రాసుకొచ్చాడు. దీనికి మాళవిక స్పందిస్తూ.. సినిమాలో అతడు నన్ను ప్రేమిస్తాడని నీకెవరు చెప్పారు? నీకు నువ్వే కథలు అల్లేసుకుని ఏది పడితే అది మాట్లాడకు. నువ్వేదో ఊహించుకుని అవతలివారిని నిందించకు అని ఘాటుగా కౌంటర్ ఇచ్చింది. ఈ కామెంట్స్‌ను తర్వాత డిలీట్ చేసినట్లు తెలుస్తోంది.



## విజయ్ సేతుపతి పూరి జగన్నాథ్ ప్రాజెక్ట్‌లో టబు.!

టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఒకప్పుడు పోకిరి, దేశముదురు, అమ్మనాన్న ఓ తమిళ అమ్మాయి వంటి బ్లాక్ బస్టర్‌లతో పాటు ఇండస్ట్రీ హిట్‌లను అందించిన పూరి ప్రస్తుతం సరైన విజయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ క్రమంలోనే విజయ్‌తో చేతులు కలిపాడు. 'పూరి కనెక్ట్స్' ఈ సినిమాను నిర్మించనుండగా.. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నట్టు తెలిపింది. రెగ్యులర్ షూటింగ్ జూన్ లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇస్తామని తెలిపింది. ఈ సినిమాకు సినీ నటి చార్మి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే ఈ మూవీలో హీరోయిన్‌కి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ హీరోయిన్ టబు కీలక పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. టబుకి నెగటివ్ షేడ్స్ ఉన్న కీలక పాత్రను పూరి ఆఫర్ చేసినట్లు సమాచారం. దీనిపై టబు కూడా ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## అనీల్ రావిపూడికి అలాంటి ఫోబియా ఉందా.. చచ్చిపోతానేమోనని భయం



రాజమౌళి తర్వాత టాలీవుడ్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు అనీల్ రావిపూడి. ఇప్పటి వరకు ఆయన తీసిన సినిమాలలో ఒక్క ఫ్లాప్ లేదు. సంవత్సరాలు కాకుండా రోజులలోనే చిత్ర షూటింగ్ పూర్తి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు. అనీల్ రావిపూడి అంటే కామెడీ చిత్రాలకి కేరాఫ్ అడ్రెస్ అన్నట్టు మారింది. జనాల పల్స్‌ని పట్టిన అనీల్ నేటి సమాజంలో జరుగుతున్న పరిస్థితులు ఆధారంగా సినిమాలు తెరకెక్కించి మంచి హిట్స్ అందుకుంటున్నాడు. చివరిగా సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో పెద్ద హిట్ కొట్టాడు. ప్రస్తుతం చిరంజీవి మూవీకి సంబంధించిన పనులతో బిజీగా ఉన్నాడు. ఇటీవలే పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్ట్ మే తర్వాత సెట్స్ పైకి వెళ్లనుంది. అయితే ఇప్పుడు అనీల్ రావిపూడికి సంబంధించిన వార్త ఒకటి నెట్టింట హల్‌చల్ చేస్తుంది. అనిల్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తనకు ఫ్లైట్ ఫోబియా ఉందని , . విమానం ఎక్కినప్పుడల్లా అది కూలిపోయి చచ్చిపోతాననే భయం తీవ్రస్థాయిలో ఉండేదని చెప్పారు. విమానం గాల్లోకి ఎగిరిన తర్వాత ఆకాశంలో ఉండే గాలి వేగానికి విమానం ఎక్కడ సముద్రంలో కూలిపోతుందో లేదంటే గాల్లోనే ఎక్కడ క్రాష్ అవుతుందో అని భయపడేవాడట. ఆ కారణంగా కొన్నిసార్లు ఫ్లైట్ ఎక్కకపోయేవాడట. తొలిసారిగా 2009లో ఫ్లైట్‌లో ఆస్ట్రేలియా వెళ్లినట్టు చెప్పిన అనీల్ ఆ తర్వాత చాలా ఏళ్లు అసలు విమానం ఎక్కలేదని చెప్పారు. ఫ్లైట్ ఫోబియాతో అనేక ఇబ్బందులు పడ్డానని కాని చివరికి తనకు తానే ఆ భయాన్ని ఓవర్‌కమ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే ఆ ఫోబియాని పోగొట్టుకునేందుకు గాను ఎక్కువగా పుస్తకాలు చదవడం, అసలు విమానం కూలిపోయేందుకు ఎంత శాతం అవకాశం ఉందని గూగుల్‌లో వెతికేవాడట. అయితే కూలిపోవడంకి అవకాశం 0.9 శాతం మాత్రమే అని తెలుసుకున్నాను. టర్బులైన్స్ వల్ల విమానానికి ఏదైనా ప్రమాదం జరిగితే అది క్రాష్ కాదని తెలుసుకున్నానని, ఆ తర్వా తనకు ధైర్యం వచ్చిందని అన్నారు. భయాన్ని పోగొట్టుకునేందుకు రెగ్యులర్‌గా ఫ్లైట్‌లలో ప్రయాణించినట్లు చెప్పుకొచ్చారు. కొన్నిరోజులైతే ఉదయం ఒక విమానం, సాయంత్రం ఒక విమానంలో ట్రావెల్ చేసినట్లు తెలిపారు. అలా నెమ్మదిగా ఆ ఫోబియాని అధిగమించి ఇప్పుడు హ్యాపీగా విమానం ఎక్కుతున్నట్లు దర్శకుడు అనిల్ చెప్పారు

# యూకే డాక్టర్‌నని చెప్పి.. ఏడుగురి ప్రాణాలు తీశాడు..!

**భోపాల్:** యూకే రిటర్న్డ్ డాక్టర్ పేరుతో ఓ వ్యక్తి ఆడిన నాటకం.. ఏడుగురి ప్రాణాలు తీసింది. కార్డియాలజీ స్పెషలిస్టునని 'ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించి మధ్యప్రదేశ్ లోని దామోహ్ జిల్లాలో ఒక ఆస్పత్రిలో జాయినయ్యాడు. ఇక అంతే స్పెషలిస్టు కదా అని .. మేజర్ ఆపరేషన్లను అతనికే అప్పగించింది ఆ ఆస్పత్రి యాజమాన్యం. అంతే అతను ఆపరేషన్లు చేసిన వారిలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడంతో అసలు విషయం బయటపడింది. అతను యూకే డాక్టర్ కాదని, కార్డియాలజిస్ట్ అంతకన్నా కాదనే విషయం వెలుగుచూసింది. దీనిపై జాతీయ మానవ హక్కుల సంఘంగా తీవ్రంగా స్పందించింది. డాక్టర్ ఎన్ జాన్ కెన్ పేరుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో జాయిన్ అయ్యాడు ఓ డాక్టర్. యూకేకు చెందిన కార్డియలాజిస్ట్ నని, దానికి సంబంధించిన డాక్యుమెంట్లన్నీ చూపించడంతో అతన్ని డాక్టర్ గా అపాయింట్ చేసుకున్నారు. ఇక అంతే వరుస పెట్టి ఆపరేషన్లు చేసేస్తున్నాడు. హార్ట్ కు సంబంధించిన ప్రాబ్లమ్ అయితే ఇక ఆపరేషన్ అంటున్నాడు. ఆ ఆస్పత్రికి ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భవా స్కీమ్ కు కూడా ఉండటంతో పేషెంట్లు కూడా ఆపరేషన్ కు సరే అంటున్నారు. ఇలా 15 ఆపరేషన్లు చేయగా, 7 గురు చనిపోయారు. దాంతో దీనిపై ఆరా తీయగా అతను ఫేక్ డాకర్ట్ అనే విషయం తెలిసింది. ఈ విషయాన్ని దామోహ్ చైల్డ్ వెల్ఫే కమిటీ అధ్యక్షుడు దీపక్ తివారీ వెలుగులోకి తేవడంతో ఆ డాక్టర్ అసలు కథ




బయటపడింది. ఒక నెలలోనే అతను చూసిన ఏడుగురు మృతి చెందడంతో పెద్ద ఎత్తున కలకలం రేగింది.

ఫేక్ డాక్టర్ పై విచారణకు ఆదేశించాం

ఒక డాక్టర్ గా ఆస్పత్రిలో జాయిన్ అయి ఏడుగురు ప్రాణాలు పోవడానికి కారణమైన సదరు ఫేక్ డాక్టర్ పై విచారణ జరుగుతోందని జాతీయ మానవ హక్కుల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు తమకు ఫిర్యాదు అందిందని, ఏడుగురి ప్రాణాలు పోవడానికి కారణమైన డాక్టర్ వ్యవహారం మా దృష్టికి వచ్చింది. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవా స్కీమ్ కింద ఆపరేషన్ చేసి ఆ నిధుల్ని కూడా దుర్వినియోగం చేశాడు' అని ఎన్ హెచ్ ఆర్సీ సభ్యుడు ప్రియాంక్ కనూన్ గో పేర్కొన్నారు.

# సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ

**మదురై:** సీపీఎం నూతన ప్రధాన కార్యదర్శిగా కేరళ విద్యాశాఖ మాజీ మంత్రి ఎంఏ బేబీ ఎన్నికయ్యారు. మూడేళ్లకు ఒకసారి జరిగే సీపీఎం మహాసభలు తమిళనాడులోని మదురైలో ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఆయనను పార్టీ కొత్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఎంఏ బేబీ పేరును పార్టీ కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ ప్రతిపాదించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో సీతారాం ఏచూరి మృతి అనంతరం ఆ పదవి ఖాళీగా ఉంది. తాత్కాలికంగా కారత్ ఆ పదవిని నిర్వహిస్తూ వచ్చారు. మైనారిటీ కమ్యూనిటీ నుంచి సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తొలి నేత బేబీనే కావడం విశేషం. కొల్లాం జిల్లా ప్రక్కులాంలో జన్మించిన బీఏ బేబీ (70) కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ)తో ప్రారంభించి ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడు అయ్యారు. ఆ తర్వాత పార్టీ యూత్ వింగ్ డీవైఎఫ్ఐలో పనిచేశారు. 1986 నుంచి 1998 వరకూ సీపీఎం రాజ్యసభ సభ్యుడిగా ఆయన సేవలందించారు. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థులను, యువతను సమీకరించి జైలుశిక్ష కూడా అనుభవించారు. 2006లో కేరళలోని కుందర నుంచి తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. 2006 నుంచి 2011 వరకూ వీఎస్ అచ్యుతానంద్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా




పనిచేశారు. 2011లో తిరిగి కుందర నియోజకవర్గం నుంచే తిరిగి గెలుపొందారు. 2012 నుంచి సీపీఎం పొలిట్ బ్యూరోలో కొనసాగుతున్నారు. కాగా, 2014 లోక్‌సభ ఎన్నికల్లో కొల్లాం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

# కార్యకర్తలే మా పార్టీకి వెన్నెముక..

దేశంలోని ప్రజలందరూ బీజేపీ సుపరిపాలనను చూస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల పార్టీ సాధించిన అనేక చారిత్రాత్మక విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. బీజేపీ 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. దేశ పురోగతికి, 'వికసిత్ భారత్' స్వప్నాన్ని సాకారం చేసుకునేందుకు మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నామని ప్రధాని చెప్పారు. కార్యకర్తలే తమ పార్టీకి వెన్నెముకని, వారి శక్తి, ఉత్సాహం ప్రేరణాదాయకమని ప్రధాని మోదీ అన్నారు. కొన్ని దశాబ్దాలుగా పార్టీ బలోపేతం కోసం తమ జీవితాలను అంకితం చేసినవారి సేవలు మరువలేనివని చెప్పారు. దేశ ప్రజలు తమ పార్టీ సుపరిపాలన అజెండాను చూస్తున్నారని, ఇటీవలి సంవత్సరాల్లో మేం



సాధించిన విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నో విజయాలు సాధించామన్నారు. సమాజ సర్వతోముఖాభివృద్ధి దిశగా తమ ప్రభుత్వాలు సేవ చేస్తుంటాయని ప్రధాని ట్వీట్ చేశారు. కాగా బీజేపీని 1980లలో స్థాపించారు. 1984లో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ కేవలం రెండు లోక్‌సభ స్థానాలను మాత్రమే గెలుచుకుంది. అయితే ఆ తర్వాత అటల్ బిహారీ వాజ్‌పేయీ, ఎల్‌కే అద్వానీల నాయకత్వంలో అంచెలంచెలుగా ఎదిగింది. ఆ విధంగా 1990లలో మిత్రపక్షాలతో కలిసి అధికారంలోకి వచ్చింది. అనంతరం 2014 నుంచి ప్రధాని మోదీ నేతృత్వంలో వరుసగా మూడోసారి కేంద్రంలో కొలువుదీరింది. కాగా పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి అమిత్ షా సైతం శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మీ లక్ష్యం ఏమిటో ప్రతీరోజూ ప్రభుత్వం చెబుతుందా?'

**న్యూఢిల్లీ:** భారత్ కు చెందిన స్టార్టప్ కంపెనీలను ఉద్దేశించి కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు బోట్ సహ వ్యవస్థాపకుడు అమన్ గుప్తా మద్దతు పలికారు. పీయూష్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తును దుమారం చెలరేగగా, అమన్ గుప్తా మాత్రం ఆయన వ్యాఖ్యలను సమర్థించారు. పీయూష్ చేసిన వ్యాఖ్యల్లో తనకు తప్పు ఏమీ కనిపించలేదంటూ ట్వీట్ చేశారు అమన్ గుప్తా. పీయూష్ చెప్పిన దానికి వక్రార్థాలు సృష్టించాల్సిన అవసరం లేదన్నారు. ఆయన మాట్లాడిన మొత్తం స్పీచ్ తాను విన్నానని, అందులో తప్పులు వెతకాల్సిన పని లేదన్నారు అమన్ గుప్తా. 'స్టార్టప్ ఫౌండర్లకు మీ లక్ష్యం పెద్దదిగా ఉండాలని ప్రతీరోజూ గవర్నమెంట్ చెప్పలేదు. నేను అక్కడ ఉన్నాను. నేను ఆయన ప్రసంగం మొత్తం విన్నాను. ఆయనేమీ కంపెనీల వ్యవస్థాపలకు వ్యతిరేకం కాదు. మనపై నమ్మకం ఉంది కాబట్టే కొన్ని మంచి విషయాలు చెప్పారు. భారత్ ఇంకా మరింత వేగంగా ముందుకెళ్లాలనేది ఆయన ఉద్దేశం. మన లక్ష్యాలు ఉన్నతంగా ఉన్నప్పుడే వాటిని సాధించడానికి కృషి చేస్తామనేది ఆయన చెప్పిందాంట్లో నాకు అర్థమైంది' అంటూ అమన్ గుప్తా పేర్కొన్నారు. ఇటీవల జరిగిన స్టార్టప్ మహాకుంబ్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి గోయల్ మాట్లాడుతూ.. దేశంలోని పలు స్టార్టప్ కంపెనీలు ఫుడ్






డెలివరీ, బెట్టింగ్, ఫాంటసీ స్పోర్ట్స్ వంటి యాప్‌లపై ఎక్కువగా దృష్టి సారించాయి. కానీ చైనాలోని స్టార్టప్‌లు మాత్రం ఇందుకు భిన్నమైన రంగాలను ఎంచుకుంటున్నాయని చెప్పారు. కానీ, మనం ఐస్‌క్రీం, చిప్స్ అమ్మడం దగ్గరే ఉన్నాం. ఇక్కడే మనం ఆగిపోకూడదు. డెలివరీ బాయ్స్/గర్ల్స్‌గానే మిగిలిపోదామా? అదే భారత్ లక్ష్యమా..? అది స్టార్టప్‌ల ఉద్దేశం కాదు కదా" అని అన్నారు. అయితే.. భారత్‌లో స్టార్టప్‌లను తక్కువ చేయొద్దంటూ కేంద్ర మంత్రి వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తడంతో కాంగ్రెస్ పార్టీ ఓ పోస్ట్ చేసింది. ఈ క్రమంలోనే భారత్ లోని పలు స్టార్టప్ కంపెనీలు కూడా పీయూష్ గోయల్ వ్యాఖ్యలపై ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ తరుణంలో బోట్ సహ వ్యవస్థాపకుడు పీయూష్ కు మద్దతుగా నిలవడం విశేషం.

## కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు



**రామేశ్వరం:** కొంతమందికి కారణం లేకుండానే ఎప్పుడూ ఏడ్చే అలవాటు ఉంటుందంటూ తమిళనాడు సీఎం స్టాలిన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన బహిరంగ సభ వేదికగా ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సీఎం స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన ఖండిస్తూ.. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోందని, గతంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని తెలిపారు. త్రిభాషా విధానంపై స్టాలిన్ వ్యాఖ్యలకు మోదీ కౌంటర్ ఇస్తూ.. తమిళ నాయకులు నాకు లేఖలు రాస్తుంటారు. ఒక్కరు కూడా మ్రాతభాష తమిళంలో సంతకం చేయరు. తమిళ భాషను గౌరవించండి.. తమిళంలో సంతకం చేయండి. చాలా రాష్ట్రాల్లో మ్రాతభాషలో వైద్య విద్యా బోధన జరుగుతోంది. తమిళనాడులోనూ తమిళంలో వైద్య విద్యను అందించాలి. గత దశాబ్దంలో తమిళనాడు అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించాం. రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచాం" అని మోదీ చెప్పారు. "తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. 2014 నుంచి అధికంగా తమిళనాడుకు ఇచ్చాం. 2014కు ముందు రైల్వే ప్రాజెక్టుకు ఏటా రూ.900 కోట్లు మాత్రమే వచ్చేవని, ఈ ఏడాది తమిళనాడు రైల్వే బడ్జెట్ రూ.6,000 కోట్లకు పైగా ఉందన్నారు. అభివృద్ధి చెందిన భారత్‌లో తమిళనాడు పాత్ర చాలా గొప్పదన్న మోదీ.. ఈ రాష్ట్రం ఎంత బలంగా ఉంటే మన దేశం అంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ అన్నారు.

## 131 రోజుల తర్వాత.. నిరాహార దీక్ష విరమించిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్



**చండీగఢ్:** పంజాబ్‌కు చెందిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్వాల్ 131 రోజుల తర్వాత నిరాహార దీక్షను విరమించారు. అయితే డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని రైతు సంఘాలను కోరారు. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)పై చట్టపరమైన హామీ, ఇతర రైతు సమస్యలపై కేంద్ర ప్రభుత్వం చర్యల కోసం గత ఏడాది నవంబర్ 26న జగ్జీత్ సింగ్ దల్వాల్ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. అయితే ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో రైతు సంఘాలు ఆందోళన చెందాయి. ఈ నేపథ్యంలో ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని సిర్హింద్‌లో కిసాన్ మహాపంచాయత్ నిర్వహించారు. జగ్జీత్ సింగ్ దల్వాల్ నిరాహార దీక్ష ముగించాలని రైతుల సమావేశంలో కోరారు. ఈ నేపథ్యంలో శనివారం హాస్పిటల్ నుంచి ఇంటికి చేరుకున్న జగ్జీత్ సింగ్ దల్వాల్, రైతుల విన్నపం మేరకు ఆమరణ నిరాహార దీక్షను ఆదివారం ముగించారు. అయితే డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని రైతు సంఘాలను ఆయన కోరారు. మరోవైపు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు కూడా నిరాహార దీక్షను విరమించాలని జగ్జీత్ సింగ్ దల్వాల్‌ను శనివారం కోరారు. రైతుల డిమాండ్లపై రైతు సంఘాల ప్రతినిధులతో మే 4న కేంద్ర ప్రభుత్వం చర్చలు జరుపుతుందని బిట్టు హామీ ఇచ్చారు. 'మీ ఆరోగ్యం చాలా ముఖ్యం. పంజాబ్ ప్రజలకు మీ జీవితం విలువైనది. రైతులు, రైతు కూలీల పోరాటానికి మీ నాయకత్వం ఎల్లప్పుడూ అవసరం' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## ప్రధాని పంబన్ కార్యక్రమానికి సీఎం స్టాలిన్ గైర్హాజరు.. డీలిమిటేషన్‌పై హామీ ఇవ్వాలని డిమాండ్



**చెన్నై:** తమిళనాడులోని రామేశ్వరంలో కొత్తగా నిర్మించిన పంబన్ రైల్వే బ్రిడ్జిని ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొన్న ఈ కార్యక్రమానికి సీఎం ఎంకే స్టాలిన్ గైర్హాజరయ్యారు. అయితే న్యాయమైన డీలిమిటేషన్‌పై ప్రధాని హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం ఒక కార్యక్రమంలో సీఎం స్టాలిన్ మాట్లాడారు. ప్రతిపాదిత డీలిమిటేషన్ కసరత్తుపై తమిళనాడు ప్రజలు భయాందోళనలు చెందుతున్నారని తెలిపారు. కాగా, తమిళనాడు ప్రజల భయాలను పోగొట్టేందుకు ప్రధాని మోదీ హామీ ఇవ్వాలని ఎంకే స్టాలిన్ డిమాండ్ చేశారు. 'తమిళ గడ్డపై నిలబడి, ప్రధాని స్పష్టమైన హామీ ఇవ్వాలి. తమిళనాడుతో సహా జనాభా పెరుగుదలను విజయవంతంగా నియంత్రించిన ఇతర రాష్ట్రాలకు రాబోయే డీలిమిటేషన్ కసరత్తులో ఎలాంటి జరిమానా విధించకూడదు. పార్లమెంటు సీట్లలో రాష్ట్రాల వాటా చెక్కుచెదరకుండా చూడాలి. న్యాయమైన డీలిమిటేషన్ విధానంపై పార్లమెంట్‌లో తీర్మానం చేయాలి' అని అన్నారు. ప్రధాని మోదీ దీని గురించి బహిరంగంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.